తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి : 02 సంచిక 360 హైదరాబాద్ : సంపాదకులు : గున్నాల అనిల్‌రెడ్డి మంగళవారం 17-06-2025 పేజీలు : 12 వేల : 5

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur



రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!


అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక తెలుగు-వెలుగు

మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
97050 43131 | 8096660656

- 70 లక్షల మంది ఖాతాల్లో రైతు భరోసా సొమ్ములు
- ఏడాదిన్నరలో రైతుల కోసం లక్ష కోట్లు వెచ్చించాం
- సన్నవడ్ల సాగుతోనే పేదలకు సన్నబియ్యం
- అన్నదాతలు అంబానీ, అదానీలతో పోటీపడాలి
- రాయితీపై వ్యవసాయ పనిముట్లు అందిస్తాం
- బీఆర్ఎస్ పదేళ్లలో వందేళ్ల ఆర్థిక విధ్వంసం
- కొత్తగా వచ్చినోడికి కొంత టైం ఇద్దామని లేదు
- ఏం జరిగినా ప్రతిపక్షానికి పైశాచిక ఆనందమే
- వాళ్లు రోడ్లపై దొర్లినా పదేళ్లు మేమే ఉంటాం
- రైతువేదికల ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి
- వానాకాలం 'రైతుభరోసా'ను ప్రారంభించిన సీఎం

# 9 రోజుల్లో 9 వేల కోట్లు!

**హైదరాబాద్, జూన్ 16:** రాష్ట్రంలోని రైతులకు ఏకకాలంలో రైతు భరోసా పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. వానాకాలం సీజన్‌లో పంటలకు పెట్టుబడి ఖర్చుల కోసం అన్నదాతలు ఎవరి దగ్గరా చేయిచాచి, అప్పు అడగకుండా చూడాలన్నదే తమ ఉద్దేశమని తెలిపారు. అందుకే రైతు భరోసాను ఏకకాలంలో అమలు చేయాలని నిర్ణయించామన్నారు. సోమవారం నుంచి రాబోయే 9 రోజుల్లో రూ.9 వేల కోట్లను రైతుల ఖాతాలకు బదిలీ చేస్తామని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా 70,11,184 మంది రైతులకు ఎకరానికి రూ.6 వేల చొప్పున 1.49 కోట్ల ఎకరాలకు రైతు భరోసా చెల్లిస్తామని చెప్పారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షతన సోమవారం నిర్వహించిన రైతువేదికల ప్రారంభోత్సవ కార్యక్రమంలో రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని 566 రైతువేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యం ఉంది. మరో 1,034 రైతువేదికల్లో వీసీ సౌకర్యం కల్పించే కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 1,600 రైతువేదికల్లో ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్షప్రసారం చేశారు. ఇదే వేదిక నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వానాకాలం రైతుభరోసా నగదు బదిలీ కార్యక్రమాన్ని మీట నొక్కి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఎగ్గొట్టిన పెట్టుబడి సాయం, కనీస మద్దతు ధర, బోనస్, రైతుబీమా అన్నీ కలిపి ఇప్పటి వరకు 18 నెలల్లోనే ఈ ప్రభుత్వం రైతుల కోసం రూ.1,01,728 కోట్లు ఖర్చు పెట్టిందని చెప్పారు. గత ప్రభుత్వంలోని పెద్దలు ప్రాజెక్టుల పేరుతో లక్ష కోట్లు దోచుకుంటే.. ఈ ప్రభుత్వం ఏడాదిన్నరలోనే లక్ష కోట్లు రైతులకు పంచిపెట్టిందని తెలిపారు. పదేళ్లలో వందేళ్ల విధ్వంసం జరిగిందని, ఆర్థిక విధ్వంసాన్ని సరిచేయడానికి రోజుకు 18 గంటలు పనిచేస్తున్నామని రేవంత్‌రెడ్డి చెప్పారు. రాజకీయాల్లోకి ఎవరొచ్చినా రైతుల అండదండలు లేకుంటే ఏమీ చేయలేరన్నారు. వార్డు సభ్యుడు, సర్పంచి, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎమ్మెల్యే, ఎంపీ, చివరకు ముఖ్యమంత్రి కావాలన్నా రైతుల ఆశీర్వాదం ఉంటేనే సాధ్యపడుతుందని రేవంత్‌రెడ్డి అన్నారు. అప్పుడే పది కాలాలపాటు కుర్చీ పదిలంగా ఉంటుందని చెప్పారు. ఉమ్మడి ఏపీలో, గత పదేళ్లలో అధికారంలో ఉండి ఏమీ చేయనివారు ఇప్పుడు వీధి నాటకాలు ఆడుతూ విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. పదేళ్ల పాలనలో ప్రజల నెత్తిమీద అప్పు, రైతుల చేతిలో చిప్ప పెట్టడం తప్ప చేసిందేమీ లేదని విమర్శించారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు రుణమాఫీ, ఉద్యోగులకు పదవీ విరమణ సొమ్ము, మొదటి తారీఖున వేతనాలు ఇవ్వలేని పరిస్థితుల్లోకి రాష్ట్రాన్ని తీసుకొచ్చారని ఆరోపించారు. రెండుసార్లు అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని దోచుకున్నారని దుయ్యబట్టారు. 2018 నుంచి 2023 వరకు రూ.11,500 కోట్ల రుణమాఫీ చేస్తే.. రూ.8,500 కోట్లు వడ్డీలకే పోయిందని, కేవలం రూ.3 వేల కోట్లు మాత్రమే రుణమాఫీ అయ్యిందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేసిందని తెలిపారు. వరి వేస్తే ఉరి వేసుకున్నట్లేనని గత ప్రభుత్వం చెప్పిందని.. తమ ప్రభుత్వం మాత్రం కనీస మద్దతు ధరతోపాటు సన్నాలకు రూ.500 బోనస్ ఇచ్చి ధాన్యం కొనుగోలు చేసి, 48 గంటల్లో డబ్బులు చెల్లిస్తోందని గుర్తుచేశారు. రైతులకు వరి సాగు చేయొద్దని చెప్పి, వాళ్లు మాత్రం ఫాంహౌసలో 150 ఎకరాలు సాగు చేసి క్వింటా రూ.4,200 చొప్పున ధాన్యం అమ్ముకున్నారని తెలిపారు. రైతులు సన్నవడ్లు పండించడంతోనే పేదలకు రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయగలుగుతున్నామని రేవంత్‌రెడ్డి అన్నారు. ఏడాదిలో 2.80 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి చేయడంలో, సన్నాలు సాగు చేయడంలో దేశంలో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందని చెప్పారు. రైతుల కళ్లల్లో ఆనందం చూస్తున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రిగా తనకు ఇంతకంటే సాధించే విజయం ఏమీ లేదని అన్నారు. రైతులు ఆత్మహత్యలు చేసుకునే రోజుల నుంచి ఆత్మగౌరవంతో బతికే రోజులు తీసుకొచ్చామని తెలిపారు. రైతుల పిల్లలు ఉన్నత విద్యలు చదివి ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫఎసలుగా స్థిరపడితే దేశంలో ఎక్కడున్నా సొంత ప్రాంతానికి మేలు చేస్తారని రేవంత్‌రెడ్డి చెప్పారు. బిల్లులు రాలేదని మాజీ సర్పంచులు ఆందోళనలు చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అ?ధికారంలోకి రాకముందు చేసిన పనులకు, మంజూరు కాని బిల్లులకు ఇప్పుడు తమను నిందిస్తున్నారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కాంట్రాక్టర్ల బిల్లులు, ఉచిత విద్యుత్తు బకాయిలన్నీ కలిపి రూ.8.29 లక్షల కోట్లు అప్పు చేసి పోయారని తెలిపారు.

## బనకచర్లకు పర్యావరణ అనుమతి ఇవ్వొద్దు

**పోలవరం విస్తరణ గోదావరి ట్రైబ్యునల్ తీర్పునకు విరుద్ధం**

**కేంద్రానికి మంత్రి ఉత్తమ్ లేఖ**



**హైదరాబాద్, జూన్ 16:** పోలవరం-బనకచర్ల అనుసంధానం కోసం చేపట్టిన ప్రాజెక్టుకు ఎట్టి పరిస్థితుల్లో పర్యావరణ అనుమతి ఇవ్వరాదని తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్ని తెలంగాణ కోరింది. ఈ మేరకు నీటి పారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్‌కు సోమవారం లేఖ రాశారు. మంగళవారం గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతికి అవసరమైన విధి విధానాల(టీవోఆర్)పై చర్చించేందుకు కేంద్ర అటవీ పర్యావరణ శాఖ నిపుణుల కమిటీ సమావేశం జరగనుంది. ఈ సమావేశం అజెండాలో పోలవరం-బనకచర్ల (గోదావరి-బనకచర్ల అనుసంధానం) ప్రాజెక్టు ఉండటంతో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. 200 టీఎంసీల సామర్థ్యంతో ఏపీ చేపట్టదలిచిన పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు గోదావరి ట్రైబ్యునల్-1980 తీర్పునకు విరుద్ధమని, ఈ ప్రాజెక్టు చేపట్టే అధికారం ఏపీకి లేదని ఉత్తమ్ తన లేఖలో పేర్కొన్నారు. గోదావరి నదిపై తెలంగాణ హక్కులను కాలరాసేలా ఉన్న ఈ ప్రాజెక్టు ప్రతిపాదనలను పరిశీలించడానికి కూడా వీల్లేదని గతంలో తాము లేఖలు రాయగా.. బచావత్ ట్రైబ్యునల్ తీర్పుకు అనుగుణంగానే వ్యవహరిస్తామని కేంద్రం హామీ ఇచ్చిందని ఉత్తమ్ తెలిపారు. వరద నీటి పేరుతో గోదావరి జలాలను అక్రమంగా తరలించడానికి నిర్ణయం తీసుకున్నారని, వరద జలాలపై ఏపీకి హక్కులు లేవని పేర్కొన్నారు. గోదావరిలోనే కాకుండా కృష్ణాలోనూ ట్రైబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా ఏపీ నిర్ణయాలు ఉంటున్నాయన్నారు. 'పోలవరంతో ముడిపడిన పర్యావరణ అంశాలను ప్రభావిత రాష్ట్రాలతో సమావేశమై పరిష్కరించాలని 2022 సెప్టెంబరు 6న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. నాలుగుసార్లు సమావేశాలు జరిగినా సమస్య పరిష్కారం కాలేదు. ఈ నేపథ్యంలో కొత్తగా పోలవరం విస్తరణకు అనుమతిపై నిపుణుల మదింపు కమిటీ సమావేశం జరగడం అభ్యంతరకరమ'ని స్పష్టం చేశారు. కాగా, నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా కూడా కేంద్ర పర్యావరణ శాఖ కార్యదర్శికి మరో లేఖ రాశారు.

## రాజాసింగ్‌లా సీనియర్ నాయకుడిని కాదు!

**నేను సాధారణ కార్యకర్తనే.. సీనియర్లు మాట్లాడినప్పుడు మేం తప్పకుండా వింటాం**

**రాజాసింగ్‌పై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వ్యంగ్యాస్త్రాలు**

**హైదరాబాద్,జూన్ 16:**



తాను సాధారణ కార్యకర్తనని, ఎమ్మెల్యే రాజాసింగ్ సీనియర్ నాయకుడని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సెటైర్ వేశారు. ఇటీవల రాజాసింగ్ బీజేపీలోని కొంతమంది సీనియర్ నాయకులపై తీవ్ర విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. పార్టీ నాయకత్వంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో సోమవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో విలేకరులు అడిగిన ప్రశ్నకు కిషన్‌రెడ్డి స్పందించారు. రాజాసింగ్‌పై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "రాజకీయ అనుభవం ఉన్న సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధి మాట్లాడినప్పుడు తప్పకుండా వింటాం. వారి మాటలను గౌరవించి చర్చిస్తాం. వారంతా పార్టీ కోసం త్యాగాలు చేసిన వాళ్లు. మేమంతా సాధారణ కార్యకర్తలం" అని అన్నారు. బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించి తెలంగాణ ప్రజల హక్కులు కాపాడేందుకు సీఎం రేవంత్‌రెడ్డి చొరవ తీసుకోవాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై కేంద్ర జలవనరుల శాఖ మంత్రికి సీఎం లేఖ రాయాలని కోరారు. కేంద్ర జలశక్తి మంత్రితో కలిసి ఏపీ సీఎం చంద్రబాబుతో చర్చలు జరపాలని విజ్ఞప్తి చేశారు. వివాద పరిష్కారం కోసం రెండు రాష్ట్రాల మధ్య చర్చలు జరగాలని, ఇదే తమ వైఖరి అని తెలిపారు.

## ఖాజాగూడలో ప్రభుత్వ భూమి కబ్జాపై..

### నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేల పిల్

**చెరువు ఎఫ్‌టీఎల్ 27.18 ఎకరాల్లో 47 అంతస్తుల చొప్పున 8 టవర్లు నిర్మిస్తున్నారన్న ఎమ్మెల్యేలు**

**భూమి విలువ రూ.10 వేల కోట్లు ఉంటుంది**

**హైడ్రాకు ఫిర్యాదు చేసినా లాభం లేదని తెలిపిన అనిరుధ్ రెడ్డి, యెన్నం, మురళీనాయక్, రాజేశ్ రెడ్డి**

**అధికారులు కుమ్మక్కయ్యారని తీవ్ర ఆరోపణ**

**హైడ్రాకు ఇచ్చిన ఫిర్యాదులో సర్వే నంబర్, లొకేషన్ ఎందుకు పేర్కొనలేదన్న హైకోర్టు**

**పూర్తి వివరాలతో మళ్లీ ఫిర్యాదు చేయాలని, ఆ కాపీ సమర్పించాలని ఎమ్మెల్యేలకు సూచన**

**విచారణ రెండు వారాల పాటు వాయిదా**



**హైదరాబాద్, జూన్ 16:** కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ ప్రభుత్వం, అధికారులకు వ్యతిరేకంగా నలుగురు అధికార కాంగ్రెస్ ఎమ్మెల్యేలు హైకోర్టును ఆశ్రయించారు. ఖాజాగూడ చెరువు ఫుల్ ట్యాంక్ లెవెల్ పరిధిలోని ప్రభుత్వ భూమిలో అక్రమంగా భారీ టవర్లు నిర్మిస్తున్నారని పేర్కొంటూ ఎమ్మెల్యేలు జనంపల్లి అనిరుధ్ రెడ్డి (జడ్చర్ల), యెన్నం శ్రీనివాసరెడ్డి (మహబూబ్ నగర్), మురళీనాయక్ భూక్యా (మహబూబాబాద్), కూచుకుల్ల రాజేశ్ రెడ్డి (నాగర్‌కర్నూల్) పిల్ దాఖలు చేశారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడ గ్రామ పరిధిలోని పాత సర్వే నెంబర్లు 119, 122, కొత్త సర్వే నెంబరు 27లోని 27.18 ఎకరాల ప్రభుత్వ భూమిలో బెవర్లీ హిల్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, బండి బిందు నుంచి డెవల్‌పమెంట్ అగ్రిమెంట్ కం జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ (డీఏజీపీఏ) పొందిన బీ సుబ్బారెడ్డి 47 అంతస్తుల చొప్పున 8 భారీ టవర్లు నిర్మిస్తున్నారని పిటిషనర్లు పేర్కొన్నారు. 150 మీటర్ల దూరంలో ఓక్రిడ్జ్ స్కూల్ ఉన్న విషయాన్ని పట్టించుకోకుండా రెడ్‌మిక్స్ ప్లాంట్ ఏర్పాటు చేయడం వల్ల పర్యావరణ కాలుష్యం తీవ్రంగా ఉందన్నారు. ఈ భూమికి సంబంధించిన పాత సర్వే నెంబర్లను సవరించి కొత్తగా సర్వే నెంబర్లు కేటాయిస్తూ 1995లో జిల్లా రెవెన్యూ అధికారి ఇచ్చిన ఆదేశాలను కొట్టేయాలని కోరారు. సదరు ఉత్తర్వులకు అనుగుణంగా రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి, సీసీఎల్ఏ, జిల్లా కలెక్టర్, తహసీల్దార్ సదరు ప్రభుత్వ భూమిని ప్రతివాదులకు బదిలీ చేయడం చెల్లదని ప్రకటించాలన్నారు. కలెక్టర్ ఎన్‌వోసీ ఇవ్వడంతో జీహెచ్‌ఎంసీ భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేసిందని, రెవెన్యూ, మునిసిపల్, జీహెచ్‌ఎంసీ చట్టాలకు విరుద్ధంగా జరుగుతున్న ఈ అక్రమాలను అడ్డుకోవాలని కోరారు. ఈ పిటిషన్ సోమవారం తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్‌పాల్, జస్టిస్ రేణుక ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చింది. పిటిషనర్ల తరఫున న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదిస్తూ తన భూములను తాను రక్షించుకోవడం ప్రభుత్వ బాధ్యత అని, సుప్రీంకోర్టు కోర్టు గతంలో పలు ఇతర కేసుల్లో ఇచ్చిన తీర్పులు కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయన్నారు. ఈ భూమి విలువ రూ.10 వేల కోట్లు ఉంటుందన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రతివాదులతో కుమ్మక్కై భూకబ్జా చేశారని తీవ్ర ఆరోపణ చేశారు.

## టార్గెట్ టెహ్రాన్!

- టెహ్రాన్ లక్ష్యంగా దాడులకు సిద్ధమవుతున్న ఇజ్రాయెల్
- ప్రజలు వెళ్లిపోవాలంటూ హెచ్చరికలు
- ప్రాణరక్షణ కోసం పొరుగు దేశాలకు పారిపోతున్న ఇరాన్ ప్రజలు
- ఇజ్రాయెల్‌పై దాడులను పెంచిన ఇరాన్ - టెల్‌అవీవ్ శివార్లలో భారీ విధ్వంసం



**టెల్‌అవీవ్/టెహ్రాన్/న్యూఢిల్లీ, జూన్ 16:** ఇరాన్ రాజధాని టెహ్రాన్‌ను ఇజ్రాయెల్ టార్గెట్‌గా చేసుకుంటోంది. "మీరంతా వీలైనంత త్వరగా టెహ్రాన్‌ను వదిలి వెళ్లండి. సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లండి" అంటూ ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్(ఐడీఎఫ్) అధికారులు అరబిక్, పర్షియా భాషల్లో టెహ్రాన్ పౌరులకు సందేశాలు పంపుతున్నారు. దాంతో.. వేల మంది ఇరానీలు టెహ్రాన్ నగరాన్ని వీడుతున్నారు. సోమవారం ఉదయం నుంచే ఇరాన్‌లోని ఇతర ప్రావిన్సులతోపాటు.. పాకిస్థాన్, అజర్‌బైజాన్, తుర్కియే, తుర్కెమినిస్థాన్ దేశాలకు తరలివెళ్తున్నారు. దీంతో.. టెహ్రాన్ వీధులన్నీ కార్లతో నిండిపోయాయి. పాకిస్థాన్ సరిహద్దుల్లో ఇరానీలు గేట్లను తోసుకుంటూ లోనికి వెళ్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. "టెహ్రాన్ పౌరులు, పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు సందేశాలు పంపాం. మేము టార్గెట్‌గా చేసుకోబోతున్న ప్రాంతాల వివరాలను అందజేశాం" అని ఐడీఎఫ్ అధికార ప్రతినిధి మేజర్ కమల్ పిన్హాసీ పిలుపునిచ్చారు. ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కాట్జ్ కూడా ఇవే హెచ్చరికలు చేశారు. దీంతో.. సోమవారం అర్ధరాత్రి నుంచి టెహ్రాన్‌పై భీకర దాడులు చేసేందుకు ఐడీఎఫ్ సిద్ధమైనట్లు తెలుస్తోంది. టెహ్రాన్ వాసులకు హెచ్చరికలు జారీ చేయడానికి ముందు కాట్జ్ ఓ ప్రకటన చేశారు. "ఇరాన్‌లోని మూడోవంతు గగనతల రక్షణ వ్యవస్థలను మేం నిర్వీర్యం చేశాం. ఇప్పుడు టెహ్రాన్‌తోపాటు.. కీలక ప్రాంతాల్లో గగనతలాన్ని మేం నియంత్రించగలం" అని వ్యాఖ్యానించారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కూడా ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని నిర్ధారించారు. దీన్ని బట్టి సోమవారం అర్ధరాత్రి దాటాక టెహ్రాన్‌పై భీకర వైమానిక దాడులు జరుగుతాయని తెలుస్తోంది. కడపటి వార్తలందేసరికి ఇరాన్ సెంట్రల్ కమాండ్‌లోని పలు లక్ష్యాలపై, ఇస్ఫహాస్ అణుకేంద్రంపై ఇజ్రాయెల్ దాడులు జరిగాయి. టెహ్రాన్ వైమానిక స్థావరంపై జరిపిన దాడిలో రెండు ఎఫ్-14 ఫైటర్ జెట్లు ధ్వంసమయ్యాయి. వీటితోపాటు.. ఇరాన్ డ్రోన్ల యూనిట్‌ను ధ్వంసం చేసినట్లు ఐడీఎఫ్ ప్రకటించింది. క్షిపణులను తరలిస్తున్న ట్రక్కులను టార్గెట్లుగా చేసుకుని, దాడులు చేసినట్లు తెలిపింది. పశ్చిమ, మధ్య ఇరాన్‌లోనూ డజన్ల కొద్దీ డ్రోన్ దాడులు జరిగాయి. ఈ ప్రాంతాల్లో ఉన్న ఇరాన్ క్షిపణి, యూఏవీ కేంద్రాలను ధ్వంసం చేసినట్లు ఇజ్రాయెల్ వార్తాసంస్థ 'వైనెట్' వెల్లడించింది.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

## గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 23 ఫిర్యాదులు స్వీకరణ: జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్



**తెలుగు వెలుగు న్యూస్ 16.** సిరిసిల్ల ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్.బి.గితే ఐపీఎస్ తెలిపారు. ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 23 ఫిర్యాదులు స్వీకరించి,ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా,ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి,వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించు కుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు.గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# పార్టీ మారేందుకు "అనపర్తి మండల స్థాయి" ప్రజాప్రతినిధి సన్నాహాలు

**తెలుగు - వెలుగు, తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తిలో రసవత్తర రాజకీయం కొనసాగు తుంది. ఇదేమిటీ ఏపీలో ఎన్నికలు ఏమీలేవు కదా అనుకుం టున్నారా?అదే తూర్పుగోదావరి జిల్లా అనపర్తి రాజకీయ ప్రత్యేకత.నియోజక వర్గంలో ఇద్దరు బలమైన,సమానమైన రాజకీయ ప్రత్యర్థులు ఉండటంతో ఆరోపణలతో రాజకీయం అట్టుడుకు తుంది .గతంలో అప్పటి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పై ప్రస్తుత ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తీవ్ర ఆరోపణలు చేయగా ఇప్పుడు ఎమ్మెల్యే నల్లమిల్లి పై అవే ఆరోపణలు మాజీ ఎమ్మెల్యే సత్తి చేయడంతో అనపర్తి రాజకీయాలు రక్తి కట్టిస్తున్నాయి.ఎన్నికలు ముగిసిన పోరు మాత్రం ముగియలేదు అనేదానికి రాష్ట్ర రాజకీయాల్లో "అనపర్తి" రాజకీయం ఒక హాట్ టాపిక్ గా చెప్పవచ్చు.రాష్ట్రంలో అనేక చోట్ల వైసిపి నేతలు, కార్యకర్తలపై ప్రత్యర్థులు కేసులు పెట్టి వేధిస్తున్నట్టు ఆరోపణలు కొనసాగుతున్న సంగతి విదితమే .అయితే అనపర్తి రాజకీయాలు మరో కొత్త కోణంలో జరుగుతు న్నాయని ప్రజల గుసగుసలు.అయితే జరిగిన కొన్ని సంఘటనలు పక్కన పెడితే ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి కొద్ది రోజుల క్రితం రాజకీయ విమర్శలతో పాటు వ్యక్తిగత విమర్శలు చేసుకోవడంతో ఇద్దరు తేల్చుకునేందుకు తారా స్థాయిలో తలపడే సందర్భం నెలకొంది.అయితే కారణం ఏమైనప్పటికీ కొద్దిగా చల్లబడినప్పటికీ మళ్ళీ విమర్శలు సంధించుకొనే అవకాశం ఉందని పలువురు రాజకీయ ప్రముఖులు చెప్పడం విశేషం.దీనికి తోడు గత స్థానిక ఎన్నికల్లో వైసిపి నుండి విజయం సాధించిన ఒక మండల స్థాయి ప్రజాప్రతినిధి కూటమిలో చేరేందుకు ఉత్సాహం చూపుతున్నారని ఇప్పటికే చర్చలు జరిపినట్లు మండలంలో జోరుగా చర్చ సాగుతోంది. పార్టీ కండువా మార్చేందుకు సన్నహాలు చేసుకుంటున్నట్టు ఆ నోట ఈ నోట ప్రచారం సాగుతుంది. కూటమి ప్రభుత్వ అధికారం చేపట్టిన కొద్ది నెలల్లోనే అనపర్తి నియోజకవర్గంలోనూ, మండలంలోనూ వైసీపీ నుండి ఎన్నికైన కొంతమంది ప్రజాప్రతినిధులు వైసీపీకి గుడ్ బై చెప్పి కూటమిలో చేరడం జరిగింది. ఇప్పుడు అనపర్తి మండలానికి చెందిన మరో మండల స్థాయి ప్రజా ప్రతినిధి పార్టీ మారేందుకు సలహాలు చేసుకుంటున్నారన్న వార్త గుప్పుమనడంతో అనపర్తి రాజకీయాలు అందరిలో ఆసక్తి రేకెత్తిస్తుంది.అయితే ఆ ప్రజాప్రతిని నోరు విప్పకపోవడంతో పార్టీ మార్పు నిజమని చర్చ సాగుతుంది.



# ఇరాన్ ట్రంప్‌ను చంపాలని చూస్తోంది

## నెతన్యాహు సంచలన వ్యాఖ్యలు!

ట్రంప్‌ను హతమార్చేందుకు ఇరాన్ ప్రయత్ని స్తోందన్న నెతన్యాహుఇరాన్ అణు కార్యక్రమానికి వ్యతిరేకంగా ట్రంప్‌కు జూనియర్ పార్ట్‌నర్‌నన్న ఇజ్రాయెల్ ప్రధానిగతంలో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ హత్యకు ఇజ్రాయెల్ ప్లాన్?ఆపరేషన్ రైజింగ్ లయన్‌ను అడ్డుకున్న ట్రంప్ అని కథనాలుఇజ్రాయెల్ -ఇరాన్ దాడుల మధ్య రద్దయిన అమెరికా-ఇరాన్ అణు చర్చలుఅమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను హతమార్చేందుకు ఇరాన్ ప్రయత్నిస్తోందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సంచలన ఆరోపణలు చేశారు. ఈ వ్యాఖ్యలు ఇజ్రాయెల్, ఇరాన్, అమెరికా మధ్య ఇప్పటికే నెలకొన్న ఉద్రిక్త వాతావరణాన్ని మరింత తీవ్రతరం చేశాయి. ఇరాన్ విషయంలో నెతన్యాహు మొదటినుంచీ కఠిన వైఖరి అవలంబిస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న ఘర్షణలు, ఇరాన్ అణు కార్యక్రమంపై పెరుగుతున్న ఆందోళనల నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది .నెతన్యాహు ఇటీవల ఒక బహిరంగ కార్యక్రమంలో మాట్లాడుతూ... ఇరాన్ డొనాల్డ్ ట్రంప్‌ను చంపాలనుకుంటోంది అని అన్నారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని వ్యతిరేకించే ప్రయత్నాల్లో తాను ట్రంప్‌కు జూనియర్ పార్ట్‌నర్‌గా వ్యవహరించానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఇరాన్ అణు కేంద్రాలపై ఇజ్రాయెల్ ఇటీవల దాడులు జరిపిన నేపథ్యంలో నెతన్యాహు ఈ ఆరోపణలు చేశారు.పలు నివేదికల ప్రకారం 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరుతో ఇరాన్‌పై ఇజ్రాయెల్ చేపట్టిన చర్యల్లో భాగంగా ఆ దేశ కీలక నేత అయతొల్లా అలీ ఖమేనీని లక్ష్యంగా చేసుకోవాలని ఇజ్రాయెల్ భావించినట్లు తెలుస్తోంది. అయితే, ఈ ప్రతిపాదిత ఆపరేషన్‌ను అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అడ్డుకున్నారని సమాచారం. "ఇరాన్ ఇంకా ఏ అమెరికన్‌ను చంపలేదు కదా? అమెరికన్లపై ఇరాన్ ప్రత్యక్ష దాడికి పాల్పడితేనే అలాంటి తీవ్ర చర్యల గురించి ఆలోచించాలి" అని ట్రంప్ స్పష్టం చేసినట్లు కథనాలు వెలువడ్డాయి.అయితే, ట్రంప్‌తో జరిగిన సంభాషణల గురించి నిర్దిష్ట వివరాలను ధ్రువీకరించడానికి లేదా ఖండించడానికి నెతన్యాహు నిరాకరించారు. "జరగని సంభాషణల గురించి చాలా తప్పుడు వార్తలు వస్తుంటాయి. వాటిలోకి నేను వెళ్లాలనుకోవడం లేదు. మా దేశ రక్షణకు ఏది అవసరమో అది మేము చేస్తాం" అని ఆయన అన్నారు.ఇక, నెతన్యాహు చేసిన తాజా ఆరోపణలు మధ్యప్రాచ్యంలో నెలకొన్న అస్థిర పరిస్థితిని, ఈ వివాదం వ్యక్తిగత స్థాయికి చేరిన తీరును స్పష్టం చేస్తున్నాయి. మాజీ, ప్రస్తుత నాయకులు ఇప్పుడు మాటల యుద్ధానికే కాకుండా, బహుశా ప్రత్యక్ష దాడులకు కూడా లక్ష్యంగా మారే ప్రమాదం కనిపిస్తోంది.




# సైప్రస్‌లో ప్రధాని మోదీకి ప్రవాస భారతీయుల ఘన స్వాగతం




భారత్-సైప్రస్ ద్వైపాక్షిక సంబంధాల బలోపేతమే లక్ష్యంగా మోదీ పర్యటననిన్న సైప్రస్ అధ్యక్షుడితో ప్రధాని మోదీ భేటీనేడు పలు కీలక ఒప్పందాలపై సంతకాలు చేసే అవకాశంజీ7 సదస్సులో పాల్గొనే ముందు ప్రధాని మోదీ సైప్రస్ పర్యటనభారత ప్రధాని నరేంద్ర మోదీ సైప్రస్ పర్యటనలో భాగంగా నిన్న ఆ దేశంలో అడుగుపెట్టారు. రెండు దశాబ్దాల తర్వాత ఒక భారత ప్రధాని సైప్రస్‌లో పర్యటించడం ఇదే ప్రథమం కావడంతో ఈ పర్యటనకు విశేష ప్రాధాన్యత ఏర్పడింది. అక్కడ స్థిరపడిన ప్రవాస భారతీయులు ప్రధాని మోదీకి అత్యంత ఉత్సాహంగా, ఆత్మీయంగా స్వాగతం పలికారు. ఈ ఘన స్వాగతానికి ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు. సైప్రస్‌తో ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడానికి భారత్ కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.ఆదివారం సైప్రస్ రాజధాని నికోసియాకు చేరుకున్న ప్రధాని మోదీకి ఆ దేశ అధ్యక్షుడునికోస్ క్రిస్టోడౌలిడెస్,ఇతరఉన్నతాధికారులు సాదరంగా స్వాగతం పలికారు. ఈ ప్రత్యేక ఆదరణకు గాను ఆ దేశ అధ్యక్షుడికి ప్రధాని మోదీ సోషల్ మీడియా ద్వారా ధన్యవాదాలు తెలియజేశారు. 2026లో సైప్రస్ యూరోపియన్ యూనియన్ కౌన్సిల్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టనున్న విషయం తెలిసిందే. అలాగే భారత్ ఆ ప్రాంతంలో తన ఉనికిని పటిష్ఠం చేసుకోవాలని చూస్తున్న సమయంలో ఈ పర్యటన ప్రాధాన్యతను సంతరించు కుంది. "సైప్రస్ ఒక సన్నిహిత మిత్రదేశం. మధ్యధరా ప్రాంతం, యూరోపియన్ యూనియన్‌లలో ఒక ముఖ్యమైన భాగస్వామి" అని ప్రధాని మోదీ అభివర్ణించారు. వాణిజ్యం, పెట్టుబడులు, భద్రత, సాంకేతికత, ప్రజల మధ్య సంబంధాలు వంటి రంగాల్లో సహకారాన్ని మరింత విస్తరించుకోవడానికి అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు.నిన్న సైప్రస్ ప్రధాన ఆర్థిక కేంద్రమైన లిమాసోల్‌లో ప్రధాని మోదీ, అధ్యక్షుడు క్రిస్టోడౌలిడెస్ ఇరు దేశాల వ్యాపార ప్రముఖులతో సమావేశమయ్యారు. ఆర్థిక సహకారాన్ని పెంపొందించుకోవడంపై ఇరుపక్షాలు ఆసక్తి కనబరిచాయి. ద్వైపాక్షిక సంబంధాలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లే ఉద్దేశంతో నేడు అధికారిక చర్చలు, బహుళస్థాయి సహకార ఒప్పందాలపై సంతకాలు జరగనున్నాయి.ఈ పర్యటన కేవలం ద్వైపాక్షిక సంబంధాలకే పరిమితం కాకుండా భారత్‌కు సంబంధించిన అంతర్జాతీయ అంశాలపై సైప్రస్ అందిస్తున్న మద్దతుకు కృతజ్ఞతగా నిలుస్తోంది. అంతేకాకుండా టర్కీ, పాకిస్థాన్‌లతో కూడిన ప్రాంతీయ క్లిష్టతల నేపథ్యంలో ఇది ఒక సున్నితమైన దౌత్య సంకేతంగా కూడా భావిస్తున్నారు.కాగా, సైప్రస్ పర్యటన ముగించు కుని ప్రధాని మోదీ కెనడాలో జరిగే జీ7 సదస్సులో పాల్గొంటారు. ఆ తర్వాత ఆయన క్రొయేషియాలో పర్యటిస్తారు.

# బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో వికసిత వికసిత భారత్ సంకల్ప సభ



**తెలుగు వెలుగు న్యూస్ 16.** వేములవాడ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో వికసిత భారత్ సంకల్ప సభ తిప్పాపురం లొ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ 11 ఏళ్ల మోడీ పాలనలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూనే రైతాంగ అభివృద్ధి మరియు డిజిటల్ భారత్ వైపు ముందుకు తీసుకెళ్లడం ప్రసాద్ పథకం ద్వారా త్వరలో రాజన్న ఆలయ అభివృద్ధికి నిధులు కూడా మంజూరు చేయడం జరుగుతుంది. మొన్నటికి మొన్న దేశ రక్షణ కొరకు మహిళల్ని సైతం ఆపరేషన్ సింధూరం ద్వారా నారి శక్తిని ప్రపంచానికి తెలియజేయడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి మార్త సత్తయ్య మాట్లాడుతూ 11 సంవత్సరాల లో మోడీ పాలనలో దేశం ఎన్నో విధాల అభివృద్ధి చెందింది. ప్రజలందరికీ కూడా సంక్షేమ ఫలాలు అందాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు తిప్పాపురం వార్డ్ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కలసి రాజన్న ను దర్శించుకున్న ఎస్సి ఎస్టీ సంక్షేమ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**తెలుగు వెలుగు న్యూస్ 16.** వేములవాడ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ విప్ ఆది శ్రీనివాస్ లకు ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికినారు.స్వామి వారికి కడెమొక్కు చెల్లించుకొన్న అనంతరం స్వామి వారికి అభిషేకం నిర్వహించారు.కల్యాణ మండపం లో మంత్రి ,విప్ లకు ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వదించిన అనంతరం ఆలయ ఈఓ రాధ బాయ్ శేష్ వస్త్రం అందించి లడ్డుప్రసాదం తో పాటుగా స్వామి వారి చిత్రపటంను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు...

# టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



సోమవారం ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబును ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షుడిగా తన నియామకంలో మద్దతును ప్రకటిం చినందుకు శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలియ జేశారు ఈ సందర్భంగా రమేష్ ను ఆయన అభినం దించారు పార్టీలో మరింత ఉన్నత స్థానానికి ఎదిగేందుకు నియోజకవర్గ అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం వారికి అందుబాటులో ఉండాలని సూచించారు. రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులను ఇరువురి నేతలు చర్చించారు.

# బాంబు బెదిరింపు.. విమానం దారి మళ్లింపు




జర్మనీ నుంచి శంషాబాద్ (HYD)కు రావాల్సిన లుఫ్తాన్సా ఎయిర్లైన్స్ LH752 విమానానికి బాంబు బెదిరింపులు కలకలం రేపాయి. దీంతో ఆ ఫ్లైట్ను రొమానియా నుంచి ఫ్రాంక్ఫర్ట్ (జర్మనీ) ఎయిర్పోర్టుకు తిరిగి తీసుకెళ్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సర్కార్ బడుల్లో అత్యాధునిక సాంకేతిక బోధనే లక్ష్యం




సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో ఎన్జీవోలతో విద్యాశాఖ ఎంవోయూలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక బోధన సేవలను ఉచితంగా అందించాలన్న లక్ష్యంతో తెలంగాణ విద్యాశాఖ నిన్న ఆరు ప్రముఖ స్వచ్ఛంద సంస్థలతో ఒప్పందాలు (ఎంఓయూ) కుదు ర్చుకుంది. జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో విద్యాశాఖ ఉన్నతాధికారులు, ఎన్జీఓ ప్రతినిధులతో ఎంఓయూ పత్రాలపై సంతకాలు చేశారు.నందన్ నీలేకని నేతృత్వంలోని ఏక్ స్టెప్ ఫౌండేషన్, డాక్టర్ సునీతా కృష్ణన్ నేతృత్వంలోని ప్రజ్వల ఫౌండేషన్, అలక్ పాండే ఆధ్వర్యంలోని ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ, షోయబ్ దార్ నిర్వహిస్తున్న పైజామ్ ఫౌండేషన్, సఫీనా హుస్సేన్ ఆధ్వర్యంలోని ఎడ్యుకేట్ గర్ల్స్ వంటి సంస్థలు ఎంఓయూ కుదుర్చుకున్న ఎన్జీవోల జాబితాలో ఉన్నాయి.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు, విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా, ప్రత్యేక కార్యదర్శి హరిత, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, పాఠశాల విద్యా సంచాలకులు నర్సింహారెడ్డి, త్వరలో పాఠశాల విద్యా సంచాలకుడిగా బాధ్యతలు చేపట్టనున్న నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# 'తల్లికి వందనం'.. ఆనందంపై చంద్రబాబు ఆరా!



ఏపీలో కూటమి ప్రభుత్వం పక్షాన ఇచ్చిన 'సూపర్-6' హామీల్లో కీలకమైన తల్లికి వందనం పథకాన్ని గత గురువారం ప్రారంభించారు. శుక్రవారం, శనివారాల్లో లబ్ధిదారులైన మహిళల ఖాతాల్లో రూ.13000 చొప్పున నిధులు జమ చేశారు. ఇంట్లో ఒక తల్లికి ఎంత మంది చదువుకునే చిన్నారులు ఉన్నా.. వారందరికీ ఈ సొమ్ములు జమ చేస్తామని చెప్పినట్టుగానే..ప్రస్తుతంఅదే పనిచేస్తున్నారు. దాదాపు 85 శాతం మందికి ఈ నిధులు ఇచ్చేశారు.కుటుంబంలోముగ్గురుపిల్లలున్నా..చివరకు అయిదుగురు పిల్లలు ఉన్నా.. నిధులు ఇచ్చారు. సహజంగా నే ఇంత పెద్ద కార్యక్రమం చేపట్టినప్పుడు .. ప్రభుత్వం క్రెడిట్ కోరుకోవడంలో తప్పులేదు. ప్రస్తుతం సీఎం చంద్రబాబు అదే పనిచేశారు. ఆదివారం పార్టీ నాయకులకు ఆయన ఫోన్ చేసి.. ప్రజల సంతృప్తి ఎలా ఉందన్నది ఆరా తీశారు. మహిళల ఆనందాన్ని తెలుసుకున్నారు. తల్లికి వందనం పథకంపై ఆనందం ఎలా ఉందని ప్రశ్నించారు. మొత్తంగా క్షేత్రస్థాయిలో పరిస్తితిని ఆయన అడిగి విచారించారు.ఈ సందర్భంగా ఎక్కువ మంది ఆనందం వ్యక్తం చేయడం గమనార్హం.అయితే..గ్రామీణభారతంలో ర్పంచులు , వార్డు మెంబర్ల పిల్లలకు ఈ పథకం చేరక పోవడాన్ని తమ్ముళ్లు చంద్రబాబు దృష్టికి తీసుకు వచ్చారు. వైసీపీ హయాంలో వారికి కూడా అందిందని.. ఇప్పుడు వారిని తప్పించారని చెప్పారు. దీనిపై చంద్రబాబు సరిచూస్తామని వారికి హామీ ఇచ్చారు. ఇక, పట్టణాలు, నగరాల్లో కూడా.. లబ్ధిదారుల సంఖ్యను కుదించడంపై తమ్ముళ్లు వివరాలు సమర్పించారు. 300 యూనిట్ల విద్యుత్ వినియోగం చేసిన వారిని ఈ పథకం నుంచి తప్పించారు. అలాగే.. నాలుగు చక్రాల వాహనాలు ఉన్నవారిని కూడా తీసేశారు. ఈ విషయంపై ప్రజల్లో అసంతృప్తి ఉందని.. వీరికి వేరే రూపం లో అయినా.. ప్రభుత్వం సాయం అందించాలని సూచించారు. పైగా.. తెల్లరేషన్ కార్డును కొలమానంగా తీసుకున్నా.. వారిలో కూడా చాలా మందికి ఈ పథకం చేరలేదని చెప్పు కొచ్చారు. ఒకవైపు సంతృప్తి ఉందని చెబుతూనే.. మరోవైపు.. లోపాలను కూడా ఎత్తి చూపారు. ఈ పరిణామాలపై చంద్రబాబు చర్చిస్తానని హామీ ఇవ్వడం గమనార్హం.

# జాగృతి లీడర్లను తయారు చేసుకుంటున్న కవిత

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తన పొలిటికల్ లాంచింగ్ భిన్నంగా ఉండేలా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ముందుగా జాగృతిని బలోపేతం చేసుకుంటున్నారు. ప్రతి రోజూ ..తెలంగాణ జాగృతి ఆఫీసులో చేరికలు జరుగుతున్నాయి. మరో వైపు కొత్తగా జాగృతిలో ఉండే వారికి ట్రైనింగ్ ప్రోగ్రాం ప్రారంభించారు. లీడర్ అనిపించుకోవాలంటే.. ఎలాంటి లక్షణాలు ఉండాలి, ఎలా ప్రజాపోరాటాలు చేయాలి.. అనే దానిపై ప్రత్యేకమైన శిక్షణా తరగతులను జాగృతి క్యాడర్ కు అందించాలని నిర్ణయించారు.పార్టీలోకి యువతను ఆకర్షించడానికి కవిత వ్యూహాత్మకంగా ముందడుగు వేస్తున్నారని అనుకోవచ్చు. బీఆర్ఎస్ తోసంబంధం లేకుండా కవిత జాగృతిని బలోపేతం చేసుకుని జాగృతి పేరుతోనే కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు. కానీ మా పార్టీ బీఆర్ఎస్ అంటున్నారు. కేటీఆర్ ను కూడా మా వర్కింగ్ ప్రెసిడెంట్ అంటున్నారు.బీఆర్ఎస్ లో ప్రాధాన్యం లేకపోవడం వల్ల .. పార్టీ కార్యక్రమాలకు పిలవక పోవడం వల్ల కవిత సొంత రాజకీయాలు చేస్తున్నారు. ఈ అంశంపై కేసీఆర్ కు అసంతృప్తి ఉన్నా కవిత తగ్గడం లేదు. ఫామ్ హౌస్ కు వెళ్లినా కేసీఆర్ మాట్లాలడలేదు. దీంతో ఆమెకు కేసీఆర్ మద్దతు లేదని చెబుతున్నారు. కానీ కవితపై చర్యలు తీసుకునే అవకాశం కనిపించడం లేదు. కవిత



ఏదైనా సొంత రాజకీయ ప్రకటన చేస్తే అప్పుడు నిర్ణయం తీసుకుంటారని అంచనా వేస్తున్నారు.

# వ్యూహమేంటో తేడా వస్తే తప్పించుకుంటూరా

## కమల నాథుల వ్యూహమేంటో

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయింది. ఈ ఏడాది కాలంలో జరిగిన పాలనపై రాష్ట్ర ప్రభుత్వం సంబరాలకు సిద్ధమైంది. ప్రధానంగా ప్రజలను కలుసుకోవడం ప్రజల సంతృప్తిని లెక్క వేసుకోవడం వారికి అనుకూలంగా మళ్లీ కార్యక్రమాలు నిర్వహించడం అనేది రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం. అయితే కూటమి పార్టీలుగా విజయం దక్కించుకున్న వాటిలో బీజేపీ కీలకమైంది. కేంద్రంలో ఈరోజు మోడీ ప్రభుత్వం ఏర్పడడానికి రాష్ట్రంలో ఏర్పడిన చంద్రబాబు ప్రభుత్వం అత్యంత ముఖ్యమైనది. ఇది అందరికీ తెలిసిందే.ఇలాంటి సమయంలో కేంద్రంలో కూటమి ప్రభుత్వాన్ని బలపరుస్తున్న చంద్రబాబుకు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాన్ని బలపరచాలన్నటువంటి ఆలోచన బిజెపికి రాకపోవడం చాలా శోచనీయం. ఎందుకంటే రాష్ట్రంలో ప్రభుత్వం ఏడాదిపాలనపై కార్యక్రమాలను నిర్వహిస్తున్నా.. బిజెపి నాయకులు ఎక్కడా కనిపించడం లేదు. ముఖ్యంగా తల్లికి వందనం వంటి పథకాన్ని అమలు చేసినప్పుడు కూడా దీనిపై ఒక్కరంటే ఒక్కరు కూడా స్పందించలేదు. దీనివల్ల అనేకమంది మహిళలకు లబ్ధి జరుగుతోందని ఒక ప్రెస్ మీట్ గాని ఒక ప్రకటన గాని విడుదల చేయలేదు.అలాగే పింఛన్ల పెంపు, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం వంటి వాటిపై కూటమీ పాలకులు ఒకవైపు ప్రకటనలు చేస్తున్న బిజెపి పక్షాన ఎవరు నోరు ఎత్తటం లేదు. మరి దీన్ని ఎలా చూడాలి? ఏ విధంగా అర్థం చేసుకోవాలి అంటే రేపు ఏదైనా ప్రజల్లో అసంతృప్తి రగిలి అసంతృప్తి కారణంగా విమర్శలు చేస్తే మా తప్పులేదు అని తప్పించుకునే దారి బిజెపిలో కనిపిస్తోందా? లేకపోతే రేపు రాష్ట్ర ప్రభుత్వం అప్పులు చేస్తే దానికి మాకు సంబంధం లేదు మేము నిమిత్త మాత్రులం అని తప్పించుకునే దారి కనిపిస్తోందా అంటే అవునని అంటున్నారు పరిశీలకులు.కూటమి ప్రభుత్వంలో ఏం చేసినా అది మూడు పార్టీలకు వర్తిస్తుంది. రేపు ఓట్లు అడిగే విధానాన్ని పరిశీలిస్తే మూడు పార్టీల పరంగానే ప్రజల్లోకి వెళ్లాలి. మూడు పార్టీల పరంగానే ప్రజలను ఓట్లు అభ్యర్థించాలి. ఈ విషయంలో బిజెపి నాయకులు అనుసరిస్తున్న ధోరణి ప్రధానంగా చర్చగా మారింది. ఇది సరికాదని ప్రజల్లోకి రావాలనేది కూటమి పార్టీలకు చెందిన సీనియర్ నాయకులు సూచిస్తున్నారు. నిజానికి గత ఎన్నికల్లో విజయం ఎలా ఉన్నా వచ్చే ఎన్నికల నాటికి ఈ ఐదేళ్ల పాలనను చూసి మాత్రమే ప్రజలు ఓటేస్తారు తప్ప జగన్ పై విమర్శలు చేయడం ద్వారా ఓట్లు ఎంతవరకు పడతాయి అనేది చూడాలి.కాబట్టి మళ్ళీ ఎన్నికల్లో విజయం దక్కించుకోవాలన్నా.. మళ్లీ ఎన్నికల్లో మెజారిటీ ఓట్లు సాధించాలన్నా కూడా అందరూ కలిసికట్టుగా సంయుక్తంగా ప్రజల మధ్య ఉండడం ప్రజల సమస్యలు పట్టించుకోవడం ముఖ్యం. సంతృప్తిని కూడా అంచనా వేసుకోవడం వంటివి బిజెపి నాయకులు కూడా చేయాల్సిన అవసరం ఉందనేది పరిశీలకులు చెబుతున్న మాట. మరి కమల నాథులు ఏమంటారో చూడాలి.

# జగన్.. 2 ఈనో ప్యాకెట్లు పంపిస్తా నారా లోకేష్



వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్‌పై టీడీపీ నాయకుడు, మంత్రి నారా లోకేష్ సెటైర్లు వేశారు. "జగన్ గా రూ.. మీరు కడుపు మంటతో అల్లాడుతు న్నారు. నాకు తెలుస్తోంది. రెండు ఈనో ప్యాకెట్లు పంపిస్తా. నీళ్లలో కలుపుకొని తాగండి. కడుపు మంట తగ్గుతుంది." అని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కీలకమైన సూపర్ 6 హామీల్లో ఒకటైన తల్లికి వందనంపథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఈ పథకంలో లోపాలు ఉన్నాయంటూ.. జగన్‌కు చెందిన మీడియాలో ప్రచారం జరుగుతోంది.ఈ ప్రసారాలపై మంత్రి నారా లోకేష్ తనదైన రీతిలో స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న తల్లికి వందనం పథకం అమలు తీరు జగన్ కడుపు మంటను మూడింతలు పెరిగేలా చేసిందన్నారు. అందుకే తన విష పత్రికలో నకిలీప్రచారం చేస్తున్నారని వ్యాఖ్యానిం చారు. రాష్ట్ర వ్యాప్తంగా తల్లులందరికీ నిధులు అందాయని.. ఈవిషయం తెలిసి కూడా ప్రచారం చేస్తున్నారని ఆగ్రహించారు. దొంగలెక్కలు సృష్టించడం. . పేదల పేరుతో సొమ్ము కొట్టేయడం జగన్ బ్రాండ్ అని వ్యాఖ్యానించారు."ఇది ప్రజా ప్రభుత్వం. జగన్ ఈ విషయం మరిచి పోయినట్టుగా ఉన్నాడు. తన ప్రభుత్వం మాదిరిగానే ఇప్పుడు కూడా ఉంటుందని ఆయన అనుకుని ఉంటాడు. ప్రజా ప్రభుత్వంలో తప్పులు చేయం, ఎవరినీ చేయనివ్వం. తల్లికి వందనం సక్సెస్ కావడంతో జగన్‌కుకడుపు మంట పెరిగిందని అందుకే.. ఇలా తన మీడియా ద్వారా ప్రచారం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ఈ కడుపు మంట తగ్గించుకునేందుకు నేనే స్వయం 2 ఈనో ప్యాకెట్లను పంపిస్తా.. నీళ్లలో కలుపుకొని తాగండి.. కడుపు మంట కొంతైనా తగ్గుతుంది" అని నారా లోకేష్ కీలక వ్యాఖ్యలు చేశారు.

## బలవంతంగా అప్పు వసూలు చేస్తే ఐదేళ్ల జైలు శిక్ష



శాసనభలో బిల్లు ప్రవేశపెట్టిన తమిళనాడు ప్రభుత్వం, ఆమోదించిన గవర్నర్ ప్రజల వద్ద కొన్ని రుణసంస్థలు బలవంతంగా రుణాలు వసూలు చేస్తున్నాయని, రుణేతర ఆస్తులను స్వాధీనం చేసుకుంటున్నాయని ఇలాంటి సంఘటనలు ఆపడానికే ఈ బిల్లు ప్రవేశపెట్టామని తెలిపిన తమిళనాడు ప్రభుత్వం ఇకపై ప్రజల వద్ద బలవంతంగా రుణాలు వసూలు చేసినా, రుణేతర ఆస్తులను స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేసినా ఐదేళ్ల జైలు శిక్ష తప్పదని హెచ్చరించిన తమిళనాడు ప్రభుత్వం రుణసంస్థల ఒత్తిడితో ఎవరైనా బలవన్మరణానికి పాల్పడితే, ఆ సంస్థ నిర్వాహకులకు బెయిల్ రాకుండా జైలు శిక్ష అమలు చేసే విధంగా ఈ బిల్లును రూపొందించామని పేర్కొన్న స్టాలిన్ ప్రభుత్వం

## శ్రీవారి సేవలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్



కేంద్రమంత్రి పీయూష్ గోయల్ తన పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. వీఐపీ విరామ సమయంలో స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దేశం అభివృద్ధి చెంది, విశ్వగురువుగా అవతరించాలని శ్రీవారిని కోరుకున్నానని దర్శనానంతరం మీడియాకు తెలిపారు.

## విచారణకు ముందు కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు



ఏసీబీ విచారణకు హాజరవుతున్న కేటీఆర్ ఈరోజు నన్ను అరెస్ట్ చేస్తారేమో అంటూ వ్యాఖ్యలు చేశారు.హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచడానికి వందసార్లు అయినా విచారణకు వెళ్తామని చెప్పారు.రేవంత్ ఇదంతా కక్ష సాధింపు చర్యలలో భాగంగా చేస్తున్నాడు .ఇలాంటి చర్యలకు భయపడం. ప్రభుత్వ వైఫల్యాలపై నిలదీస్తూనే ఉంటామనిKTR అన్నారు..

## ఊజీ ఈగ దెబ్బ.. టమోటాను పడేస్తున్న రైతులు!



ఊజీ ఈగ టమాటా రైతులకు తీవ్ర నష్టాన్ని తెచ్చింది. ఇప్పటికే ధరలు గిట్టుబాటు కాక బాధపడుతున్న రైతులు, ఈగల దాడితో కాయ నాణ్యత కోల్పోయారు. కొనేవాళ్లు లేక తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. చిత్తూరు జిల్లాలో మంచి దిగుబడి వచ్చినా, నాణ్యతలేక గ్రేడింగ్ చేసి కొంత విక్రయిస్తున్నారు.మిగతావి రోడ్డుపక్కన వేయాల్సి వస్తోంది.

## త్వరలో అందుబాటులోకి రానున్న రాజమండ్రి to ఖమ్మం గ్రీన్ ఫీల్డ్ హైవే..!!



తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నిర్మిస్తున్న కొత్త రహదారి. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా మీదుగా ఖమ్మం వరకు, అక్కడి నుండి హైదరాబాద్ వెళ్లుతుంది.ఈ రహదారి నిర్మాణం పూర్తయితే, హైదరాబాద్ నుండి విశాఖపట్నం మధ్య 125 కి.మీ దూరం తగ్గుతుంది..

## కొనసాగుతున్న DNA పరీక్షలు

### 47 మృతదేహాలు గుర్తింపు



అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారిని గుర్తించేందుకు డీఎన్ఏ పరీక్షలు కొనసాగుతున్నాయి. బాధిత కుటుంబ సభ్యుల డీఎన్ఏ నమూనాతో పోల్చి చూసే ప్రక్రియ మూడు రోజులుగా కొనసాగుతోంది. ఇప్పటివరకు 47 మందిని గుర్తించగా.. 24 మృతదేహాలను వారి కుటుంబీకులకు అప్పగించినట్లు అధికారులు వెల్లడించారు. వీరిలో గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాలకు చెందినవారే ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు.

## కెనడాలో మోదీని అడ్డుకుంటాం: ఖలిస్థానీలు



జీ7 సదస్సు కోసం ప్రధాని మోదీ ఇవాళ కెనడాకు వెళ్లనున్న నేపథ్యంలో అక్కడి ఖలిస్థానీలు ఆందోళనలు చేస్తున్నారు. ఆయనను కెనడా శత్రువు, హిందూ ఉగ్రవాదిగా అభివర్ణిస్తున్నారు. మోదీ చేసే రాజకీయాలను అంతం చేయడానికి సిద్ధంగా ఉన్నామంటూ ర్యాలీలు నిర్వహిస్తున్నారు. ఆయనను అడ్డుకోవడానికి కదిలిరావాలంటూ తోటి ఖలిస్థానీలకు పిలుపునిచ్చారు. ఖలిస్థానీ తీవ్రవాది నిజ్జర్ హత్యకు భారతే కారణమని వారు ఆరోపిస్తోన్న విషయం తెలిసిందే.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో టీపీసీసీ చీఫ్ సాక్ష్యం

**రేపు ఏసీపీ ఎదుట మహేశ్ గౌడ్ వాంగ్మూలం - 2023 ఎన్నికల సమయంలో ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు**

**పోలీసుల అభ్యర్థన మేరకు హాజరుకానున్న మహేశ్ గౌడ్**




రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో మరో కీలక ముందడుగు పడింది. ఈ కేసులో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ సాక్షిగా వాంగ్మూలం నమోదు చేయనున్నారు. ఈ పరిణామం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. అధికారుల అభ్యర్థన మేరకు మహేశ్ కుమార్ గౌడ్ రేపు ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయానికి వెళ్లనున్నారు. అక్కడ ఆయన ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి అధికారుల ముందు వాంగ్మూలం ఇవ్వనున్నారు. 2023 నవంబర్ లో జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికల సమయంలో మహేశ్ కుమార్ గౌడ్ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ప్రచారం ఉధృతంగా సాగుతున్న తరుణంలో, ఆయన ఫోన్‌ను అప్పటి ప్రభుత్వం ట్యాప్ చేసిందన్నది ప్రధాన ఆరోపణ. ఈ ఆరోపణల నేపథ్యంలోనే, ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో భాగంగా మహేశ్ కుమార్ గౌడ్ వాంగ్మూలాన్ని అత్యంత కీలకమైనదిగా దర్యాప్తు సంస్థలు పరిగణిస్తున్నాయి .ప్రస్తుతం పీసీసీ అధ్యక్షుడిగా కొనసాగుతున్న మహేశ్ కుమార్ గౌడ్ ఇచ్చే వివరాలు ఈ కేసులో దర్యాప్తును మరింత లోతుగా కొనసాగించడానికి దోహదపడతాయని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. పోలీసుల విజ్ఞప్తి మేరకు ఆయన ఈ విచారణకు పూర్తిస్థాయిలో సహకరించేందుకు అంగీకరించినట్లు సమాచారం. ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై ఇప్పటికే పలువురు అనుమానితులను, ఇతర బాధితులను పోలీసులు విచారించి, వారి నుంచి కూడా వివరాలు సేకరించిన విషయం విదితమే.

# ఏసీబీ విచారణకు కేటీఆర్ హాజరవుతున్న తీరుపై పొంగులేటి విమర్శలు

కాళేశ్వరం విచారణలో కేసీఆర్ లాగే కేటీఆర్ వ్యవహరిస్తున్నారంటూ పొంగులేటి విమర్శలు ఫార్ములా ఈ కార్ రేస్ కేసు దర్యాప్తులో ప్రభుత్వ ప్రమేయం ఉండదని వెల్లడిపంచాయతీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నామని స్పష్టీకరణబీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫార్ములా ఈ కార్ రేస్ కేసుకు సంబంధించి ఏసీబీ విచారణకు హాజరవుతున్న తీరుపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విమర్శలు గుప్పించారు. గతంలో కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా ఇలాగే హంగామా చేశారని, ఇప్పుడు కేటీఆర్ కూడా అదే పంథాను అనుసరిస్తున్నారని ఆయన అన్నారు. ఈ ప్రభుత్వానికి కక్ష సాధింపు చర్యలు చేపట్టే ఉద్దేశం లేదని ఆయన స్పష్టం చేశారు."ఏసీబీ విచారణకు వెళ్తూ కేటీఆర్ ఇంత హడావుడి చేయడం అవసరమా?" అని ఆయన ప్రశ్నించారు. ఫార్ములా ఈ కార్ రేస్ కేసు విచారణలో ప్రభుత్వ ప్రమేయం ఏమాత్రం ఉండదని ఆయన తేల్చిచెప్పారు. విచారణ అనంతరం ఏసీబీ సమర్పించే నివేదిక ఆధారంగానే తదుపరి చర్యలు ఉంటాయని మంత్రి వివరించారు. తమ ప్రభుత్వానికి ఎవరిపైనా కక్ష సాధించాలన్న ఆలోచన లేదని పునరుద్ఘాటించారు .రాబోయే పంచాయతీ ఎన్నికల గురించి మాట్లాడుతూ... బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో ఉందని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. "త్వరలోనే పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. బీసీ రిజర్వేషన్లకు మేం కట్టుబడి ఉన్నాం. పెంచిన రిజర్వేషన్లను కచ్చితంగా అమలు చేసి తీరుతాం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయమని ఆయన జోస్యం చెప్పారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. "మొదటి విడతలో ఇందిరమ్మ ఇళ్లు




రాలేదని ఎవరూ నిరాశ చెందవద్దు. దశలవారీగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు ఇప్పించే బాధ్యత నాది" అని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే ఉన్నప్పటికీ, తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే అనేక హామీలను నెరవేర్చామని గుర్తుచేశారు. మిగిలిన హామీలను కూడా త్వరలోనే అమలు చేస్తామని తెలిపారు.

# నేనేమైనా ఉగ్రవాదినా నక్సలైటునా



షాద్ నగర్ బిజెపి నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

సంచలన వ్యాఖ్యలు బీజేపీ నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం షాద్ నగర్ రాజకీయ చరిత్రలో ఫోన్ ట్యాపింగ్ సంచలనం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో బీజేపీ నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి విచారణ గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కీలకంగా సేకరించిన సమాచారం పోలీసుల చేతుల్లో నవంబర్ 15 నుండి 30 వరకు ఫోన్ ట్యాపింగ్ వివరాలు నా గోప్యతను దెబ్బతీసి ఉద్దేశపూర్వకంగా అక్రమంగా 8 కేసులు పెట్టారు.. నేనేమైనా ఉగ్రవాదినా .. నక్సలైటునా దేశద్రోహులలా పరిగణించి నా ఫోన్ నెంబర్ను అక్రమ పద్ధతుల్లో తన డాటాను సేకరించి పెద్ద తప్పు చేశారని, ఈ అంశంలో ఎవరిని వదలబోనని ప్రభుత్వం నిష్పక్షపాతంగా ఫోన్ టాపింగ్ వ్యవహారాన్ని వెలికి తీసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫోన్ టాపింగ్ కుంభకోణం ఎఫెక్ట్ షాద్ నగర్ అసెంబ్లీకి కూడా తాకింది. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డికి సంబంధించిన ఫోన్ ట్యాపింగ్ అయినట్లు పోలీసులు ధృవీకరించడంతో రాజకీయాల్లో కొత్త మలుపు తిరుగుతోంది. సోమవారం ఆయన రాజధాని లోని జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో పోలీసుల విచారణకు హాజరయ్యారు. మొత్తం ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి కీలకంగా మారే అవకాశాలు లేకపోలేదు. అసలు విషయానికి వస్తే జూబ్లీహిల్స్ పోలీసే స్టేషన్ నుండి బీజేపీ సీనియర్ నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డికి ఈనెల 14న విచారణ కోసం పిలుపు రావడంతో ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం వెలుగుచూసింది. 2023లో జరిగిన గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డికి సంబంధించిన ఫోన్ నెంబర్ ట్యాపింగ్ జరిగినట్లు పోలీసుల విచారణలో తేలింది. దీంతో ఈ కేసులో ప్రాథమికంగా విష్ణువర్ధన్ రెడ్డిని విచారణ జరిపేందుకు సోమవారం జూబ్లీహిల్స్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. నోటీసు అందుకున్న విష్ణువర్ధన్ రెడ్డి పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో 2023 నవంబర్ 15 నుండి 30వ తేదీ వరకు సంబంధించిన డేటా పోలీసుల చేతికి చిక్కినట్లు సమాచారం.

**అసలు ఈ గొడవ ఏంటి..?**

పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగింది. అయితే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆయన ఫోన్ కొందరు ట్యాపింగ్ చేయించారు. ఉగ్రవాదులు, నక్సలైట్లు, తదితర అసాంఘీక కార్యకలాపాలు చేస్తున్నారన్న సమాచారంపై అప్పటి పోలీసులు విష్ణువర్ధన్ రెడ్డి ఫోన్ నెంబర్ ను చాకచక్యంగా ట్యాపింగ్ చేసేందుకు అనుమతి కోరారు... భద్రత విషయం కాబట్టి ఈ నెంబర్ ను సేకరించి వీటికి సంబంధించిన వివరాలను అప్పటి ప్రభుత్వ పెద్దలు షాద్ నగర్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి గుట్టును లాగారు. అప్పటి ఇంటలీజెన్స్ నివేదిక ప్రకారం అసెంబ్లీ ఎన్నికల్లో పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి కీలక వ్యక్తిగా సింహం గుర్తుపై పోటీ చేశారు. అధికార, ప్రతిపక్ష పార్టీలకు గుబులు పుట్టే విధంగా ఆయన ప్రచారం సాగింది. అయితే విష్ణువర్ధన్ రెడ్డి ప్రధాన పోటీదారుడు అవుతాడని భావించి ఆయన ఫోన్ ను అప్పటి పెద్దలు కొందరు ట్యాపింగ్ చేయించారు. అయితే అసాంఘీక కార్యకలాపాలు సాగించే ఏ ఉగ్రవాదులో, నక్సలైట్లో అన్న కోణంలో విష్ణువర్ధన్ రెడ్డి ఫోన్ నెంబర్ ను సేకరించారు. విషయమే మిటంటే గత ప్రభుత్వ పెద్దలు. ఎన్నికల సందర్భంగా ట్యాపింగ్ చేయించారు కానీ ఆ ఎన్నికల్లో వాళ్లు ఓడిపోవడం. కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో ఈ భాగోతం వెలుగుచూసింది. అప్పటికే దీనికి సంబంధించిన హార్ట్ డిస్కులను గత ప్రభుత్వ పెద్దల కనుసైగలతో చాలామటుకు ధ్వంసమయ్యాయి. అయితే అప్పటికే విష్ణువర్ధన్ రెడ్డి ఫోన్ నెంబర్ ట్యాపింగ్లో ఉండడం, కొత్త ప్రభుత్వం వచ్చాక అతని నెంబర్ తాలూకు వివరాలు యథావిధిగా పోలీసులకు చేరడంతో ఈ బండారం బయట పడింది. గత ఎన్నికల్లో పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డిపై 8 ఎలక్షన్ కేసులు పెట్టడం జరిగింది. ఇందులో ప్రధానంగా మహిళలకు పట్టగొలుసులు పంచుతున్నారని. హెల్మెట్లు. తదితర వస్తువుల పంపిణీ జరుగుతుందని, అదేవిధంగా నగదు, మద్యం పంపిణీ చేశారన్న అభియోగాలపై దాదాపు 8 కేసులు కుట్రపూరితంగా నమోదయ్యాయి.

**విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ..**

బీజేపీ నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి షాద్ నగర్ మీడియాతో ఫోన్లో మాట్లాడగా ఈ అంశంపై వివరణ ఇచ్చారు. ఈనెల 14వ తేదీన తనకు జూబ్లీహిల్స్ పోలీసుల నుండి నోటీసు అందిందని, పోలీసు విచారణ జాబితాలో తన ఫోన్ నెంబర్ ఉందని, దీనిపై విచారించాలని పిలుపురాగా ఆ నోటీసు అందుకొని విచారణకు హాజరైనట్లు తెలిపారు. నవంబర్ 15 నుండి 30వ తేదీ వరకు సంబంధించిన మీ ఫోన్ డేటా వివరాలు తమ వద్ద ఉన్నాయని, అంతకు ముందు ఉన్న డేటా లేదని పోలీసులు విచారణలో చెప్పినట్లు తెలిపారు. తన నెంబర్ 9618567566 నెంబర్ ట్యాపింగ్ జరిగిందని పోలీసులు ధ్రువకరించినట్లు విష్ణువర్ధన్ రెడ్డి మీడియాకు తెలిపారు. ఆ మధ్య కాలంలోనే తనపై 8 ఎన్నికల కేసులు ఉద్దేశపూర్వకంగా జరిగినట్లు కూడా విష్ణువర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ అంశంలో తన ఫోన్ ను చట్ట విరుద్ధంగా ట్యాపింగ్ చేసిన వారు ఎవరైనా సరే, ఎంత పెద్దలైనా సరే, ఏ పార్టీ వారు అయినా సరే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తన గోప్యతను భంగపరిచే హక్కు ఎవరికీ లేదన్నారు. ముఖ్యంగా తన ఫోన్ ట్యాపింగ్ జరిగాక తాను ఎవరెవరితో ఏం మాట్లాడానో, ఎన్నికల్లో జర్నలిస్టులు, ముఖ్య నేతలు, అధికారులు, తన బంధువులు, పార్టీ కార్యకర్తలు, తన భార్యాపిల్లలు ఎవరెవరితో సంభాషించానో వీటన్నింటినీ దొంగ చాటుగా విని తన ప్రాథమిక హక్కును హరించారని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులను ఇంకా దీనికి సంబంధించిన నాయకులు ఎవరైనా సరే చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. తాను నక్సలైటు, టెర్రరిస్టును కాదని, తనను ఆ రకంగా చిత్రీకరించి తన నెంబర్ ను తప్పుడు పద్ధతులతో ట్యాపింగ్ చేయించిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల హక్కును కాలరాయడం భావ్యం కాదని, ప్రభుత్వం అత్యంత కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు..

# 36 దేశాలపై ట్రావెల్ బ్యాన్




ఇప్పటికే పన్నెండు ముస్లిం దేశాల పర్యాటకులను అమెరికాకు రాకుండా నిషేధం విధించిన ట్రంప్ ప్రభుత్వం.. దీన్ని మరిన్ని దేశాలకు విస్తరించే యోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. దేశ భద్రత దృష్ట్యా పర్యాటకులపై నిషేధాన్ని మరిన్ని దేశాలకు విస్తరించాలని ట్రంప్ భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో 36 దేశాలపై పాక్షిక లేదా పూర్తిస్థాయి ట్రావెల్ బ్యాన్ విధించాలని విదేశాంగ శాఖ సూచించింది.

# వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి పనులు చేపట్టండి జగదీశ్వర్ గౌడ్



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి .ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల అర్జీలను పరిష్కరించడంలో విజయవంతంగా ప్రజావాణి కార్యక్రమం సాగుతుందని,నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు.సోమవారం శేరిలింగంపల్లి మున్సిపల్ జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ ఐఏఎస్ హేమంత్ భోర?డే తో నియోజకవర్గ పరిధిలోని అనేక డివిజన్లలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారుముఖ్యంగా వచ్చేది వర్షాకాలం కనుక డ్రైనేజీ,రోడ్లు,సానిటైజేషన్ సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏమైనా పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించాలని కోరారు ,అధికారులు అందరూ డివిజన్లలో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు.

# రైతు నేస్తం, రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమంలో సెట్విన్ చైర్మన్



**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి జూన్ 16.** రైతు నేస్తం కార్యక్రమం 1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానము ప్రారంభోత్సవం మరియు రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమాన్ని సోమవారం రాజేంద్రనగర్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పట్టణ సమీపంలోని రంజోల్ గ్రామ రైతు వేదికలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానము ప్రారంభోత్సవం మరియు రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏడిఏ బిక్షపతి, జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నరసింహారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాములు, సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, ప్రతాపరెడ్డి ,సుభాష్ రెడ్డి ,రంగా అరుణ్ కుమార్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, భీమశంకర్, అక్బర్ ,ఇమామ్ పటేల్ ,సంజీవరెడ్డి ,మరియు వ్యవసాయ శాఖ అధికారులు రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన యూనియన్ లిమిటెడ్ చైర్మన్



**తెలుగు వెలుగు (ఏరుగట్ల మండలం)** నిజామాబాద్ జిల్లాఈరోజు ఏర్గట్ల మండల పలు కుటుంబాలను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర కోపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మనాల మోహన్ రెడ్డి గారుతడపాకల్ తాళ్ల రాంపూర్ ex ఎంపీటీసీ అడెం సవిత ఆరోగ్యం బాగోలేదు నందున వారిని పరామర్శించడం జరిగింది ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ఎర్గట్ల మాజీ సర్పంచ్ పిట్ల మీనా గారి కుటుంబాన్ని పరామర్శించారు మునిమాణిక్యం సునీల్ గారు బొంబాయిలో అకస్మాత్తు డాబా మీద నుండి పడి మరణించారు వారి కుటుంబాన్ని పరామర్శించారుఎస్.కె నవాబ్ రోడ్డు ప్రమాదంలో మరణించి నందున వారి కుటుంబాన్ని పరామర్శించారు ఈ కార్యక్రమంలో ఎర్రగడ్డ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సోమదేవరెడ్డి ఏర్గట్ల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రేండ్ల రమేష్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగా ప్రసాద్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేండ్ల రాజారెడ్డి రొక్కెడ సంజీవ్ మునీర్ గుల్లె రాజేశ్వర్ దొబ్బల మహేష్ రెండ్ల రాకేష్ దండవెన నందు కూరాకుల బోర్రన్న రొక్కెడ చిన్న సాయన్న జంగల సర్పంచ్ పాల్గొన్నారు

# టిపిఆర్ స్కూల్ విద్యార్థి వైష్ణవి రెడ్డికి షైనింగ్ స్టార్స్ అవార్డు

**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందించిన షైనింగ్ స్టార్స్ అవార్డు- 2025 అనపర్తి కి చెందిన కొవ్వూరి శ్రీ వైష్ణవి రెడ్డి అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. అనపర్తి టి ఏ ఆర్ స్కూల్లో చదివిన వైష్ణవి పదో




తరగతిలో 592 మార్కులు సాధించింది. ఈ సందర్భంగా వైష్ణవి రెడ్డి తల్లిదండ్రులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి వినోద దంపతులు తమ కుమార్తెకు ప్రతిష్టాత్మకమైన షైనింగ్ స్టార్స్ అవార్డు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన శ్రీ వైష్ణవి రెడ్డిని ప్రిన్సిపల్ తేతలి అప్పారెడ్డి, ప్రధానోపాధ్యాయులు టీ కార్తిక మాట్లాడుతూ టెన్త్, ఇంటర్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను ప్రోత్సహించడానికి షైనింగ్ స్టార్స్ అవార్డు-2025 పేరిట సత్కరించాలని ప్రభుత్వం నిర్ణయించడం మా స్కూల్ విద్యార్థి వైష్ణవి రెడ్డికి ఆ అవార్డు రావడంతో మా స్కూల్ పేరు ప్రతిష్టలు మరింత పెరిగాయని విద్యార్థిని అభినందించారు.

# పురాతన దేవాలయాలను అభివృద్ధి చేసుకుందాం

## టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్ పల్లి నియోజకవర్గం ఐడియల్ రంగాధముని చెరువు రోడ్ లో ఉన్న శ్రీ పాప నాశేశ్వరా దేవాలయంలో జరిగిన శ్రీ రుద్ర చండి హెూమం కార్యక్రమానికి ఆలయ కమిటి ఆహ్వానం మేరకు టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిధిగా పాల్గొని పాప నాశ్వశ్వర స్వామి కి రుద్రాభిషేకం చేసి, పార్వతి దేవి అమ్మవారి గుడిలో ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ శ్రీ పాప నాశేశ్వరా దేవాలయం అతి పురాతనమైన ఆలయం, పురాతన ఆలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని అన్నారు. ఆలయాలు ప్రతి ఒక్కరిలో భక్తి భావాన్నిపెంపొందిస్తాయి అన్నారు. ఈ కార్యక్రమం లో ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగి రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, మొయినుద్దీన్, మహిళా డివిజన్ అధ్యక్షురాళ్లు జోజమ్మ, భారతమ్మ, సుంకన్న, సప్పిడి భాస్కర్, ఆలయ కమిటి సభ్యులు సప్పిడి దర్శన్, విశ్వనాథ్, వినోద్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్‌కి అభినందనలు తెలిపిన కూనసత్యం గౌడ్



**తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి**
టీపీసీసీ ఉపాధ్యక్షుడిగా నియమితులైన కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ ని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కలసి శుభాకాంక్షలు తెలియజశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కూన సత్యం గౌడ్ సోమవారం మూసాపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బండి రమేష్ ని కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు శిరీష సత్తూర్ శ్రీనివాస్ గౌడ్, గాయత్రి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దత్తాత్రేయ కాలనీ సాయిబాబా ఆలయం 14వ వార్షికోత్సవ వేడుకలు

**తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి**



ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని దత్తత్రయ కాలనీ లోని శ్రీశ్రీశ్రీ సాయిబాబా దేవస్థానం 14వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై హారతి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమాన్ని కార్పొరేటర్ ప్రారంభించి భక్తులకు అన్న ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, పి.ఎల్ ప్రసాద్, పోశెట్టిగౌడ్, నాగేష్ గౌడ్, జగదీష్, మధుసూదన్ రెడ్డి, నిరంజన్ గౌడ్, శంకర్ గౌడ్, అశోక్, సత్యనారాయణ, పేరిశెట్టి, వెంకటేష్ గౌడ్, మంజుల, నాగమణి, ప్రసన్న, లక్ష్మీ, రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్విన్ కాలనీ డివిజన్లో అభివృద్ధిపై పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ పాదయాత్ర



**తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి**
ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఇంద్రా నగర్, సాయి చరణ్ కాలనీల లో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధిపనుల పై కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్,ఇంజనీరింగ్ విభాగం, జలమండలి అధికారులతో కలిసి పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సోమవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంద్రా నగర్ ,సాయి చరణ్ కాలనీల వాసులు మాట్లాడుతూ కాలనీలో మౌలిక వసతులు కలిపించినదుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం అని అదేవిధంగా కాలనీ లో అసంపూర్తిగా మిగిలి పోయిన సీసీ రోడ్లు వేయాలని, డ్రైనేజి వ్యవస్థను, మంచి నీటి వ్యవస్థ ను మెరుగుపర్చలని, గాంధీ దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఇంద్రా నగర్ , సాయి చరణ్ కాలనీల వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీ లో పాదయాత్ర చేశామని, ఇంద్రా నగర్ సాయి చరణ్ కాలనీల లో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని. త్వరలనే సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తామని, త్వరలోనే సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసుకుందాం అని అన్నారు. కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కలిపించామని, అసంపూర్తిగా మిగిలి పోయిన రోడ్లను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందు బాటులో కి తీసుకు వస్తామని, కాలనీలో మంచి వాతావరణం కల్పిస్తా మని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని అన్ని రోడ్ల ను దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువ స్తామని, డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరుస్తామని, పొంగుతున్న మ్యాన్ హెూల్ ల వద్ద పునరుద్ధరణ చేస్తామని, సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని చైర్మన్ గాంధీ తెలియచేసారు. మంచి నీటి వ్యవస్థను మెరుగుపరు స్తామని , కాలనీల వాసులకు చక్కటి ఆహ్లాదక రమైన వాతావరణం కల్పిస్తామని తెలియచేసారు. అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లు, డ్రైనేజీ పనులు వెంటనే చేపట్టి ప్రజలకు ఉపశమనం కలిగేలా చూడలని, సమస్యను త్వరలోనే పరిష్కరించాలని అధికారులకు తెలియ చేసారు. అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి గాని, కార్పొరేటర్ దృష్టికి గాని తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలియచేసారు. ఈ కార్యక్ర మంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఏ ఈ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, జలమండలి వర్క్ ఇన్స్పెక్టర్ నాగరాజు, ఎస్ఆర్పి సత్యనారాయణ, నాయక్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీల వాసులు తదితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి ప్రధాన కార్యదర్శి వి జగదీష్ గౌడ్ ను కలిసిన గొట్టిముక్కల




**తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి**
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ జగదీశ్వర్ గౌడ్ కి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు పండ్ల బొకే ఇచ్చి, శాలువాతో సత్కరించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్ పావని గౌడ్‌ను కలిసిన ప్రభాకర్ గౌడ్

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
తెలంగాణ భవన్ లో తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్, డైనమిక్ లేడీ, అనునిత్యం ప్రజలతో మమేకమై ఎప్పటికప్పుడు ప్రభుత్వాన్ని ఎండగట్టే నాయకురాలు పావని గౌడ్ ను బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్ గౌడ్ కలిసి అభినందనలు తెలియజేశారు.



# బాధ్యతలు స్వీకరించిన మంత్రి వాకిటి శ్రీహరి



బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సన్మానించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలంగాణ ప్రభుత్వంలో పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రిగా నియమితులైన వాకిటి శ్రీహరి బాధ్యతలు స్వీకరించారు. సోమవారం ఉదయం డా.బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం చేరుకున్న మంత్రి వాకిటి శ్రీహరిని వేదమంత్రోచ్చారణలతో పండితులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన తనకు కేటాయించిన చాంబర్ లో ప్రత్యేక పూజలు చేసి బాధ్యలు స్వీకరించారు. ఈ సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ మర్యాద పూర్వకంగా కలిసి శ్రీహరిని సన్మానించారు.

# రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

## కార్యక్రమంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ముఖ్యంత్రి రేవంత్ రెడ్డి రైతునేస్తం కార్యక్రమం ప్రారంభించారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియం నుంచి మరో 1034 రైతువేదికల్లో రైతునేస్తాన్ని సీఎం రేవంత్ రెడ్డి మొదలుపెట్టారు. రైతునేస్తం ద్వారా రైతులకు ఎన్నో విషయాలు తెలుస్తున్నాయని, వారికి ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సభకు వివిధ ప్రాంతాలకు చెందిన 1500మంది రైతులు హాజరయ్యారు

# రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

## కార్యక్రమంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




ముఖ్యంత్రి రేవంత్ రెడ్డి రైతునేస్తం కార్యక్రమం ప్రారంభించారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియం నుంచి మరో 1034 రైతువేదికల్లో రైతునేస్తాన్ని సీఎం రేవంత్ రెడ్డి మొదలుపెట్టారు. రైతునేస్తం ద్వారా రైతులకు ఎన్నో విషయాలు తెలుస్తున్నాయని, వారికి ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సభకు వివిధ ప్రాంతాలకు చెందిన 1500మంది రైతులు హాజరయ్యారు

# శ్రీ పాప నాశిశ్వర స్వామి దేవాలయంలో పూజలు చేసిన బండి రమేష్

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



కూకట్పల్లిలోని ఐ డి యల్ రంగాధముని చెరువు రోడ్ లో ఉన్న శ్రీ పాప నాశేశ్వరా దేవాలయంలో జరిగిన శ్రీ రుద్ర చండి హెూమం కార్యక్రమానికి ఆలయ కమిటి ఆహ్వానం మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి వైస్ ప్రెసిడెంట్, కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిధిగా పాల్గొని పాప నాశ్వశ్వర స్వామి కి రుద్రాభిషేకం చేసి పార్వతి దేవి అమ్మవారి గుడిలో ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఏఎంసి చైర్మన్ పుష్పా రెడ్డి,తూము సంతోష్, ఎండీ మొయిజ్, సతీష్ గౌడ్, సప్పిడి భాస్కర్, ఎండీ చున్ను పాషా, సుంకన్న, మొయినుద్దీన్,తూము కొండల్, తూము సచిన్, జోజమ్మ, భారతమ్మ, ఆలయ కమిటి సభ్యులు సప్పిడి దర్శన్, విశ్వనాథ్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంజినీరింగ్ ప్రవేశాల్లో అక్రమాలు, అనుమతులు లేని

# కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

### గుండ్ల కార్తీక్



**తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి**

శేరిలింగంపల్లి నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే గుండ్ల కార్తీక్ తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ ని హైదరాబాద్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని అనేక ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీల్లో జరుగుతున్న అక్రమాలు, మరియు అనుమతులు లేకుండా నడుస్తున్న కాలేజీల అంశాలను చర్చించారు. ప్రత్యేకంగా బి కేటగిరీ సీట్ల మేనేజ్‌మెంట్ ద్వారా అక్రమంగా అమ్మకాలు, మెరిట్‌కు వ్యతిరేకంగా డొనేషన్ ఆధారంగా ప్రవేశాలు కల్పించడం వంటి అంశాలను వివరంగా తెలియజేశారు. విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న సమస్యలపై కర్తవ్యతతో స్పందించిన ఛైర్మన్ గారు, త్వరలోనే విధివిధానాలు రూపొందించి బి కేటగిరీ ప్రవేశాల్లో పారదర్శకత తీసుకురావడం జరిగేలా చూస్తామన్నారు.అలాగే అనుమతులు లేకుండా నడుస్తున్న నెక్స్ట్ వేవ్ వంటి సంస్థలపై కూడా కార్తీక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయగా ఛైర్మన్ దీనిపై తక్షణమే విచారణ చేసి అవసరమైతే సంస్థను మూసివేస్తామంటూ స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగాకార్తీక్ మాట్లాడుతూ, విద్య అనేది ఒక హక్కు డబ్బు ఉన్నవారికే దేజిల్ ప్రతిభ ఉన్న ప్రతి విద్యార్థికి న్యాయం జరిగేలా చూడాలి అన్నారు. ప్రభుత్వ వ్యవస్థలు దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

# మహేష్ గౌడ్ కు కౌంటర్ ఇచ్చిన సీతక్క

### స్థానిక ఎన్నికల పై త్వరలోనే ప్రభుత్వం నుండి స్పష్టం వస్తుంది మంత్రి సీతక్క

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్**

స్థానిక ఎన్నికలపై నాలుగైదు రోజుల్లో స్పష్టత వస్తుందని మాత్రమే తాను చెప్పాను.. ఎన్నికల నోటిఫికేషన్ గురించి ఎక్కడ మాట్లాడలేదని మంత్రి సీతక్క క్లారిటీ ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలపై కేబినెట్ నిర్ణయం లేకుండానే మంత్రులు ప్రకటన చేస్తున్నారంటూ టీపీసీసీ చీఫ్ ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో మంత్రి సీతక్క స్పందించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి తన మాటలను వక్రీకరించారని అన్నారు. లోకల్ బాడీ ఎన్నికలకు వారంలో నోటిఫికేషన్ వస్తుందని నేను ఎక్కడా చెప్పలేదని స్థానిక ఎన్నికలు ఎప్పుడుంటాయో వారంలో స్పష్టత వస్తుందని మాత్రమే చెప్పానన్నారు. సోమవారం హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడిన సీతక్క.. నాకు జ్ఞానం ఉందని కేబినెట్ లో నిర్ణయం జరగకుండా నేనెలా చెబుతానని అన్నారు. ఎట్లాగు అడవి బిడ్డలం కాబట్టి మా విషయంలో మీడియాలో ఏది పడితే అది రాయడం తనను ఆవేదనకు గురి చేస్తోందని అన్నారు. తన వ్యాఖ్యలు తప్పుగా వెళ్తున్నాయని గ్రహించే అదే రోజు నేను వివరణ కూడా ఇచ్చాననని చెప్పారు.నేను మాట మార్చలేదని మాట మార్చింది నిజమే అయితే ఆ వీడియోనుమీ కామెంట్ ను తెలుపండిబయటపెట్టాలన్నారు. నేను తప్పు మాట్లాడలేదని ఇప్పుడు తప్పించుకోవడం లేదన్నారు. వందలాది మంది కార్యకర్తలు ఉన్న కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు ఉంటాయో వారంలో స్పష్టత వస్తుందని మాత్రమే తాను చెప్పానని నోటిఫికేషన్ పై ఎక్కడా మాట్లాడలేదన్నారు.సీతక్కపై తప్పుడు వార్తలు రాసే వారు ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. స్థానిక



సంస్థల ఎన్నికలపై ఇవాళ జరగబోయే కేబినెట్ సమావేశంలో స్పష్టత వస్తుందని భావిస్తున్నట్లు చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు మా ప్రభుత్వం, పార్టీ కట్టుబడి ఉందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేన్లపై ఎలా ముందకు వెళ్లాలో ఇవాళ స్పష్టత వస్తుందని భావిస్తున్నానన్నారు.


# ఎంపీటీసీ జెడ్పీటీసీ వచ్చే నెలలో ఎన్నికలు



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్**

రాష్ట్రంలోని పలు గ్రామాల్లో స్థానిక సంస్థల కోలాహలం కనిపిస్తోంది. వచ్చేనెలలో ఎన్నికలను నిర్వహించవె నున్నట్లు మంత్రులు వరుసగా ప్రకటనలు చేస్తూ అధికార పార్టీ కేడర్ను సన్నద్ధం చేసే పనిలో నిమగ్నమైనట్టు తెలుస్తోంది. దీంతో స్థానిక సంస్థల ఎన్నికలు రానున్నాయని ఇప్పటికే స్పష్టమైంది. ఈ నేపథ్యంలో ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే వారు మళ్లీ తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు.రాష్ట్రంలో ముందుగా ఎంపీటీసీ సభ్యులు, జెడ్పీటీసీ సభ్యుల ఎన్నికలను నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించింది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు అనేవి పార్టీ గుర్తుల ఆధారంగా జరుగుతాయి. అధికార పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు కొంతవరకు సానుకూలంగా ఉంటాయి. గత ఎన్నికల ఫలితాలను విశ్లేషిస్తే ఇదే నిరూపితమైంది. దీంతో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ఫలితాలు రాష్ట్రంలో అనుకూల ట్రెండ్ సృష్టిస్తాయి. ఆ తరువాత పార్టీ గుర్తు లేకుండా జరిగే సర్పంచ్ ఎన్నికలు అత్యధిక స్థానాలు సులువుగా గెలుచుకోగులుగుతామని అధికార పార్టీ వర్గాల అంచనా. దీనిలో భాగంగానే ముందుగా ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. తమ కేడర్కు సైతం అధికార పార్టీ నేతలు, మంత్రులు ఇవే సంకేతాలను ఇస్తున్నారు. ఈ ఎన్నికల తరువాత సర్పంచ్ ఎన్నికలు వాటి తర్వాత మున్సిపల్ఎలక్షన్స్ నిర్వహి స్తారు .గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలను బ్యాలెట్ విధానంలో నిర్వహించనున్నారు. సర్పంచ్ ఎన్నిక ిలకు సంబంధించి ఇప్పటికే బ్యాలెట్పత్రాల ముద్రణ పూర్తి అయింది. పోలింగ్ కేంద్రాల గుర్తింపు, ఓటర్ల జాబితా, బ్యాలెట్ బాక్సులు, సిబ్బంది గుర్తింపు ఇవన్నీ కూడా పూర్తి అయ్యాయి. ఈనెలాఖరు కల్లా రిజర్వేషన్లు ఖరారు చేసి ఎన్నికల సంఘానికి అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉన్నట్లుగా సమాచారం. ఆ లోగా ఈసీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేయనుంది. రిజర్వేషన్లు అందగానే ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయనుంది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహించనున్నారు.కాగా నేడు స్థానిక సంస్థల ఎన్నికలపై సీఎం రేవంత్రెడ్డి సోమవారం మంత్రులతో సమావేశం నిర్వహించనున్నారు. మధ్యాహ్నంఇంటి గ్రేటెడ్కమాండ్కంట్రోల్ సెంటర్(ఐసీసీసీ)లో ఈ భేటీ జరగనుంది. ఇందులో ప్రధానంగా స్థానికసంస్థల ఎన్నికలపైనే స్పష్టత ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇక రిజర్వేషన్ల అంశం? ఆ తరువాత ఎన్నికల షెడ్యూల్, పార్టీ పరంగా సన్నద్ధత, ముందుగా ఏ ఎన్నికలు నిర్వహించేది తదితర వాటన్నంటిపై సీఎం మంత్రులకు అధికారికంగా చెబురారని సమా చారం. రాజకీయంగా ఈ ఎన్నికలు చాలా కీలకమైనవని. దీంతో మంత్రులందరూ ఆయా జిల్లాల్లోని ఎమ్మెల్యేలను సమన్వయం చేసుకొని అత్యధిక స్థానాల్లో గెలుపొందే విధంగా పనిచేయాలని సీఎం దిశానిర్దేశం చేయనున్నారని తెలుస్తున్నది.


# హరీష్ రావుకు అస్వస్థత



మాజీ మంత్రి హరీష్ రావు అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయన్ని కుటుంబ సభ్యులు బేగంపేటలోని కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మరికాసేపట్లో మాజీ మంత్రి కేటీఆర్ కిమ్స్ ఆసుపత్రికి చేరుకోనున్నారు. కాగా హరీష్ రావు ఆరోగ్య పరిస్థితిపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# ఏపీలో ఒక భూతం ఉంది

### చంద్రబాబు



AP: రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా ఒక భూతం ఉందని, అది మళ్లీ లేస్తే ఎలా అని ప్రజలు భపడుడతున్నారంటూ సీఎం చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. 'ఆ భూతానికి భయపడాల్సిన పనిలేదు. ఇక్కడ ఉంది చంద్రబాబు. ప్రతిపక్షంలో ఉండి పులివెందుల మార్క్ రౌడీరాజకీయం చేస్తామంటే ఊరుకోం. తోక కట్ చేస్తాం' అని వైసీపీ నేతలను చంద్రబాబు హెచ్చరించారు.

## టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీష్ గౌడ్ ను కలిసిన కాంగ్రెస్ నేతలు



**తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి**

టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు వి జగదీశ్వర్ గౌడ్ ని సోమవారం ఆయన నివాసంలో పలువురు కాంగ్రెస్ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేర్లింగంపల్లి నియోజకవర్గం వైస్ ప్రెసిడెంట్ కూన సత్యం గౌడ్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శిరీష సత్తూర్ తదితరులు కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీనివాస్ గౌడ్, పద్మ, గాయత్రి, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును కలిసిన బండి రమేష్

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ సోమవారం ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షుడిగా తన నియామకంలో మద్దతును ప్రకటించినందుకు శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రమేష్ ను ఆయన అభినందించారు. పార్టీలో మరింత ఉన్నత స్థానానికి ఎదిగేందుకు నియోజకవర్గ అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం వారికి అందుబాటులో ఉండాలని సూచించారు. రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులను ఇరువురి నేతలు చర్చించారు.

# నెరవేరిన పేదింటికల



రాజన్న సిరిసిల్ల జిల్లా పద్మనగర్ 25వ వార్డు లో ఇందిరమ్మ ఇల్లు కార్యక్రమంలో బండారి చంద్రకళ భర్త నారాయణకు కాంగ్రెస్ హయాంలో పేదవాళ్లయిన మాకు ఇల్లు రావడం చాలా సంతోషకరంగా ఉంది. ఇన్ని రోజుల నుండి ఇల్లు లేక ఎన్నో కష్టాలు పడ్డాం ఆకల ఈరోజు తో నెరవేరింది.మాకు ఇంద్రమ్మ ఇల్లు రావడానికి సహకరించిన కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు నాలాగే ఎంతోమంది సొంత ఇల్లు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు.వారు కూడా ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఆదుకోవాలని చెప్పి కోరుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ శ్వేతా మేడం మరియు 25 వ వార్డు కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాటికొండ శ్రీనివాస్,మిట్టపల్లి రవి,వంగరి దత్తు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి, పొన్నం ప్రభాకర్ అన్నకు,ఆది శీనన్న కు,కేకే మహేందర్ రెడ్డికి చొప్పదండి ప్రకాష్ అన్నకి, సంగీతం శీనన్నకు, లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు...

## రిమ్మలపూడికి ఎన్టీఆర్ కీర్తి పురస్కారం

**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):**



రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి చేతుల మీదుగా రంగంపేట మండలం మర్రిపూడికి చెందిన సీనియర్ టిడిపి నేత రిమ్మలపూడి సత్యనారాయణమూర్తి డాక్టర్ ఎన్టీఆర్ కీర్తి పురస్కారం స్వీకరించారు. రాజమహేంద్రవరంలో డాక్టర్ ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా పాన్ ఇండియా ఫిలంత్రోపిక్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఎన్టీఆర్ సేవా కార్యక్రమాల్లో వారి సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును అందజేశారు. ఎన్టీఆర్ కీర్తి పురస్కారం కి ఎంపికైన రిమ్మలపూడి సత్యనారాయణ మూర్తికి ఎంపీ పురందేశ్వరి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాన్ ఇండియా వ్యవస్థాపకులు అద్దంకి రాజా తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ సేవా పురస్కారాన్ని అందుకున్న రిమ్మలపూడి సత్యనారాయణ ను పలువురు అభినందించారు.

## రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

### కార్యక్రమంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




ముఖ్యంత్రి రేవంత్ రెడ్డి గారు రైతునేస్తం కార్యక్రమంను ప్రారంభించారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియం నుంచి మరో 1034 రైతువేదికల్లో రైతునేస్తాన్ని సీఎం రేవంత్ రెడ్డి మొదలుపెట్టారు. రైతునేస్తం ద్వారా రైతులకు ఎన్నో విషయాలు తెలుస్తున్నాయని, వారికి ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సభకు వివిధ ప్రాంతాలకు చెందిన 1500మంది రైతులు హాజరయ్యారు

# రైతులతో ముఖాముఖి రైతు నేస్తం

**- రైతుకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం - రేపటి నుంచి రైతు భరోసా నిధులు జమ**






**చిగురుమామిడి, జూన్ 16**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం రోజున సుందరగిరి, ఇందుర్తి రైతు వేదికలలో కొత్తగా ఏర్పాటైన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు.అనంతరం రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. రైతులకు మా ప్రభుత్వం ఎప్పుడు అండగా రైతుల పక్షానే ఉంటుందని. నూతన ఆధునిక విజ్ఞానాన్ని రైతులు వాడుకోవాలని సాంకేతికంగా అభివృద్ధి చెందాలని సోలార్ పవర్ ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పంటల్లో మార్పిడి, రైతులు సన్న బియ్యాన్ని ఎక్కువగా పండించాలని అందులో ఎక్కువ దిగుబడిని ఇచ్చే వంగడాలను వాడాలని శాస్త్రవేత్తల నిపుణుల సహాయం రైతులు తీసుకోవాలని వారి సూచనలను పాటించి పంటలను పండించి అధిక దిగుబడిని ఇచ్చి ఆర్థికంగా రైతు ఎదగాలని కోరారు. రాష్ట్రంలో అన్నదాతలకు ప్రభుత్వం వర్షాకాల పంటలకు పెట్టుబడి కోసం రేపటి నుంచి రైతుల ఖాతాల్లో భరోసా నిధులు జమ చేయాలని నిర్ణయించింది. ఎకరాలతో సంబంధం లేకుండా అందరికీ డబ్బులు వేయనున్నట్లు తెలిపింది. కాగా ఈ పథకం కింద ఎకరానికి రూ. 6 వేల చొప్పున ఏటా రెండుసార్లు ప్రభుత్వం పెట్టుబడి సహాయం అందిస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతులతో వీడియో కాన్ఫరెన్స్ లో ముఖాముఖి సంభాషణ చేశారు. రైతులు వేసిన పంట విధానాన్ని వారు అవలంబించిన పద్ధతిని రైతుల నుంచి రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్, ఎంపీడీఓ మధుసూదన్,ఎంపీవో రాజశేఖర్ రెడ్డి,మినిస్టర్ ఒ ఎస్ డి శ్రీనివాస రెడ్డి , సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, మానకొండూరు ఏడిఏ ఎన్ శ్రీధర్, మండల వ్యవసాయ అధికారి రాజుల నాయుడు, ఏ ఈ ఓ లు అంజలి,సాయి కుమార్, ప్రణయ్, సతీష్, సుందరగిరి దేవాలయ చైర్మన్ చోల్లేటి శంకరయ్య,హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఓరుగంటి భారతిదేవి, సింగిల్ విండో డైరెక్టర్ తాళ్లపల్లి తిరుపతి, సుందరగిరి మాజీ సర్పంచ్ శ్రీ మూర్తి రమేష్, కార్యదర్శి సంపత్, మాజీ ఎంపిటిసి మెడబోయిన తిరుపతి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయిని వేణు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎలగందుల లక్ష్మణ్, ఇనుగాల శ్రీనివాసరెడ్డి, నాయకులు సుద్దాల ప్రవీణ్, జీల సంపత్, వంగర మల్లేశం, ఎనగందుల శివ, పత్తేం వీరస్వామి, రమేష్, రెడ్డి మల్లేశం, పెసరి శ్రీనివాస్, కక్కర్ల వెంకటేశం, నరసింహారెడ్డి, రాజు,రమేష్, శ్రీనివాసు, మహేష్, వివిధ గ్రామలా రైతులు తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్‌లో బేడ బుడగ జంగాల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి పట్టాల పంపిణీ

**బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు**

**హుజూరాబాద్,జూన్ 16**

హుజూరాబాద్ పట్టణంలోని బేడబుడగ జంగాల కాలనీలో నేడు సుమారు 15 మంది బుడగ జంగాల లబ్ధిదారులకు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ ఆదేశాల మేరకు బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం, మెరుగైన జీవన పరిస్థితుల కోసం ఆ వర్గం ఎప్పటి నుంచో చేస్తున్న డిమాండ్‌ను నెరవేర్చింది. గత 30 సంవత్సరాలుగా హుజూరాబాద్ పట్టణంలో నివసిస్తున్న బేడ బుడగ జంగాల కాలనీ అభివృద్ధి విషయంలో వరుస ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎమ్మెల్సీలు నిర్లక్ష్యం చేశారని బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు అన్నారు.అయితే, ఈ సమస్యను ప్రణవ్ బాబు దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే వేగంగా చర్యలు చేపట్టారు. కేవలం మూడు నెలల క్రితం, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి సుమారు 30 టిప్పర్ల మొరం ఈ ప్రాంతంలో పోశారు. ఆ తర్వాత, అనేక కుటుంబాలు ఇంకా పూరి గుడిసెలలో నివసిస్తున్నారని తెలుసుకున్న ప్రణవ్ బాబు, వెంటనే 15 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయించారు. తమ సమస్యలపై తక్షణమే, సమర్థవంతంగా స్పందించిన ప్రణవ్ బాబుకు బేడ బుడగ జంగం జన సంఘం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హుజూరాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేకల తిరుపతి, హుజూరాబాద్ పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు వేముల పుష్పలత, మరియు 23వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్ర నాగరాజు ,.బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తూర్పాటి లింగయ్య, మరియు రాష్ట్ర నాయకులు వాన రాశి జాన్, రేవెల్లి వెంకటేష్, చింతల అంజి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో వాన రాశి సమ్మయ్య, భూతం అంజి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వాన రాశి సమ్మక్క, నాగలక్ష్మి, రజిత, రాజేశ్వరి, కోమల, లక్ష్మి తదితరులు ఉన్నారు.



# ఇందిరమ్మ ఇళ్లను పర్యవేక్షించిన ప్రణవ్

**- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రణవ్**

**- ధర్మరాజ్ పల్లి గ్రామంలో లబ్ధిదారుల సంతోషం,భావోద్వేగం.**

**- ప్రతీ గడపకు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు**

**హుజురాబాద్, జూన్ 16**



పదేళ్ల తర్వాత గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదింటి సొంతింటి కలను నెరవేరుస్తున్నామని,అది కేవలం ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యం అవుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సోమవారం నాడు హుజురాబాద్ మండల పరిధిలోని పెద్దపాపయ్యపల్లి గ్రామంలో 27 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా 20 మంది లబ్ధిదారులకు పట్టాల పంపిణీ చేశారు.తదుపరి పైలెట్ ప్రాజెక్టుగా ధర్మరాజ్ పల్లిలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను ఆయన పరిశీలించారు.ఇళ్లను పరిశీలిస్తున్న క్రమంలో లబ్ధిదారులు ఒకింత భావోద్వేగానికి గురయ్యారు.పదేళ్లుగా గుడిసేలో నివసిస్తూ వర్షాకాలంలో అనేక ఇబ్బందులు పడ్డామని ఇప్పుడు ప్రభుత్వం ఇళ్ళు ఇచ్చి ఆదుకుందని అన్నారు.గతంలో పెద్దపాపయ్యపల్లి గ్రామంలో గుండేటి సరిత అనే మహిళ ఇళ్లు అకాల వర్షానికి కూలగా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తానని మాటఇవ్వగా ఇచ్చిన మాట ప్రకారం పట్టాను అందజేశారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని గ్రామానికి 98 ఇళ్లు మంజూరు చేసి రెండవ విడత డబ్బులు కూడా లబ్ధిదారుల ఖాతాలో జమ చేశామని ఇది కాంగ్రెస్ ప్రభుత్వం పేదవారి పట్ల ఉన్న చిత్తశుద్ధి అని అన్నారు.పదేళ్లుగా ఒక్క ఇళ్ళు కూడా ఇవ్వని వారు ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని అన్నారు.భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం నుండి ప్రవేశపెట్టే ఏ పథకం అయినా ప్రజలకు చేరువలో తీసుకొస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మండల నాయకులు,గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ ను కలిసిన టిఆర్ఆర్ఎస్ నేతలు



**ఎల్కతుర్తి, జూన్ 16**

హన్మకొండ జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన స్నేహ శబరిష్ ను కలెక్టరేట్ లో సోమవారం తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు, ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన రైతు రక్షణ సమితి హన్మకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు చౌల రామారావు, ఎల్కతుర్తి మండల ప్రధాన కార్యదర్శి కోదాటి రామారావు, మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ కు పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల అధికారిగా హనుమకొండ జిల్లా ప్రజానీకానికి కలెక్టర్ స్నేహ చక్కటి సేవలు అందించాలని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## మనస్థాపంతో ఊరి వేసుకొని యువకుడి ఆత్మహత్య

**ఎల్కతుర్తి, జూన్ 16**



ఎల్కతుర్తి మండల కేంద్రంలోని జై బాలాజీ స్టోన్స్ ఫ్యాక్టరీ నందు సోమవారం ఉదయం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన రాజేంద్ర కుమార్ జాగర్ (21), వివరాల్లోకి వెళితే వరుసకు బావ అయినటువంటి భగవాన్ రామ్ తెలిపిన వివరాల ప్రకారం రాజస్థాన్ రాష్ట్రం సికర్ జిల్లా గోగావాస్ నివాసి అయిన రాజేంద్ర కుమార్ జాగర్ గత రెండు నెలల నుండి ఎల్కతుర్తి జై బాలాజీ స్టోన్స్ నందు హెల్పర్ గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో రాజస్థాన్లో తన భార్య ఏడు నెలల గర్భవతిగా ఉండడంతో నా భార్య దగ్గర ఉండి అన్ని విధాల చూసుకోలేకపోతున్నానని బాధపడుతూ ఉండేవాడని రెండు నెలల తర్వాత పనిచేయగా వచ్చిన జీతం డబ్బులతో రాజస్థాన్ వెళ్లి బాగా చూసుకుం టానని చెప్పాడని వివరించారు, అయితే తేదీ 16,6,2025 సోమవారం రోజున ఉదయం 8 గంటలకు జై బాలాజీ స్టోన్స్ నందు పనికి వచ్చి కొద్దిసేపటికి రూమ్ కి వెళ్లి తిరిగి పనికి రాకపోయేసరికి వచ్చి చూడగా తాను ఉంటున్న రేకుల షెడ్ రూమ్ లో ఇనుప పైపుకు కరెంటు సర్వీస్ వైర్ తో ఉరివేసుకొని వేలాడుతుండగా పక్కనే గల కన్నారం, సురేంద్ర కుమార్ల, సహాయంతో బ్రతికి ఉన్నాడేమో అని అనుకొని క్రిందకి దించి



చూడగా అప్పటికే చనిపోయి ఉన్నాడని మృతుడు రాజేంద్ర కుమార్ తన భార్య మీద బెంగపెట్టుకొని అట్టి బాధ భరించలేక మనస్తాపం చెంది జీవితంపై విరక్తితో చనిపోవాలని ఉద్దేశంతో రూములో ఎవరు లేని సమయం చూసి ఉరివేసుకొని చనిపోయాడని మృతుని బావ అయిన భగవాన్ రామ్ ఇచ్చిన సమాచారంతో పోలీసులు పంచనామా చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం : ప్రణవ్



**కమలాపుర్, జూన్ 16**

దేశంలో రైతుల కోసం ఏ ప్రభుత్వం చేయనటువంటి సంక్షేమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సోమవారం కమలాపుర్ మండల పరిధిలోని వంగపల్లి,గూడూరు గ్రామాల్లోనీ రైతు వేదికలో ముఖ్యమంత్రి,మంత్రుల వీడియో కాన్ఫరెన్స్ లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న తొమ్మిది రోజుల్లో రైతుభరోసా నిధులను పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేపడుతుందని ఇవి రైతుల పెట్టుబడి సహాయానికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.వ్యవసాయ రంగంలో దేశంలోనే తెలంగాణ ఆదర్శవంతంగా తయారైందని కాంగ్రెస్ ప్రభుత్వం అంటే రైతు ప్రభుత్వమని అన్నారు.రైతు భరోసా,సన్న వడ్లకు బోనస్ ఇస్తూ రైతులకు అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ తౌటం ఝాన్సీ,డైరెక్టర్లు,మండల స్థాయి నాయకులు,సీనియర్ నాయకులు,రైతులు పాల్గొన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
మంగళవారం 17-6-2025



# రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పాలన దేశంలోనే బెస్ట్

**బిబి ఇందిరమ్మ ఇల్లు నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యం**

**బిరేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేస్తుంది**

**మాజీ పార్లమెంట్ సభ్యులు టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్**



**కురవి జూన్ 16**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రభుత్వాన్ని పార్టీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్లు మాజీ పార్లమెంటు సభ్యులు టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కొలువై ఉన్న శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వార్లను ట్రైబల్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ తో కలిసి స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన ఆయనకు పార్టీ నాయకులు కార్యకర్తలు వెంటరాగా అర్చకులు వేదమంత్రోత్సారనాల తో స్వాగతం పలికి స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం సుభిక్షంగా ఉండాలని ఈ సంవత్సరం పంటలు సమృద్ధిగా పండి రైతులు ఆందోత్సవంతో ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. నేటి నుంచి రైతు భరోసా రైతులకు పెట్టుబడి సాయం వస్తాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం లోటు బడ్జెట్ ల ఉన్నా కూడా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం. ఆలయ చైర్మన్ కోర్ని రవీందర్ రెడ్డి. పిఏసిఎస్ చైర్మన్ గార్లపాటి వెంకటరెడ్డి. బాదావత్ రాము నాయక్. ఆవిర మోహన్ రావు. బాలగాని శ్రీనివాస్. నారాయణ రాజేందర్. మండల యూత్ అధ్యక్షులు డాక్టర్ శరత్. దొంగల జనార్దన్ రెడ్డి. దళితరత్న దైదభద్రయ్య. డాక్టర్ వీరన్న నాయక్. లింగ్యా నాయక్. శ్యామల శ్రీనివాస్. చిన్నం గణేష్. దయ్యాల శ్రీధర్. లాలా నాయక్. కోర్నీ అనిల్. తదితరులు పాల్గొన్నారు

# మావోయిస్టు పార్టీతో వెంటనే శాంతి చర్చలు జరపాలి

**ఏజెన్సీలో ఉన్న పోలీసు బలగాలను వెంటనే వెనక్కి రప్పించాలి**

**బయ్యారం,జూన్ 16**

ఆదివాసీలపై జరుపుతున్న యుద్ధాన్ని ఆపాలని డిమాండ్ చేస్తూ జూన్ 17న హైదరాబాదులో జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు. ఆదివాసి ప్రాంతాల్లో ఉన్న అనేక రకాల ఖనీజసంపదను కార్పొరేట్ సంస్థలకు బౌలజాతి కంపెనీలకు అప్పజెప్పటం కోసమే ఆపరేషన్ కగార్ అని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు. వివిధ గ్రామాల్లో గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న సందర్భంగా మాట్లాడుతూ అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులు ఫిఫ్త్ షెడ్యూల్ సిక్స్త్ షెడ్యూల్ లో ఉన్న భూభాగాలు అడవుల పై ఆదివాసులకే హక్కులు ఉన్నాయని రాజ్యాంగం చట్టాలు చెబుతున్నప్పటికీ భారత రాజ్యాంగంలో ఉన్న హక్కులను కాపాడతామని ప్రమాణం చేసిన మోడీ సర్కార్ వాటి అమలును తుంగలో తొక్కి దేశ సంపదను ముఖ్యంగా ఆదివాసి ప్రాంతాల్లో ఉన్న ఖనిజ సంపదను బడా పెట్టుబడిదారులకు సామ్రాజ్యవాదు లకు తెగ నమ్మటానికి చట్ట సవరణ లు చేస్తూ ఆదివాసీల హక్కులను హరించి వేస్తూన్నారు.ప్రశ్నిస్తున్న వారిని అడ్డుపడుతున్న ఆదివాసులను అమానుషంగా హత్యలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కనీస పౌర.ప్రజాస్వామ్య హక్కులను హరించి వేస్తూ 2026 మార్చి చివరి నాటికి నక్సలైట్లను అంతమొందిస్తామని హెచ్చరికలు జారీ చేస్తూ ప్రకటనలు ఇవ్వడం సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని అన్నారు. ఈ దేశంలో ఉన్న దోపిడీ.పీడన అణిచివేత పేదరికం అసమానతలు లేని నవ సమాజ స్థాపన కోసం పోరాడుతున్న



దేశభక్తులైన నక్సలైట్ల ను వారికి సహకరిస్తున్న ఆదివాసులను అమానుషంగా అంతం చేసే అనాగరిక చర్యలను ప్రజలు ప్రజాస్వామిక వాదులు పౌర ప్రజాస్వామ్య హక్కులను కాపాడే వారందరూ గమనిస్తున్నారని అన్నారు.నక్సలిజాన్ని అంతం చేయడం హిట్లర్ కే సాధ్యం కాలేదని గుర్తు చేసుకోవాలని మోడీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఇప్పటికైనా ఆర్.ఎస్.ఎస్ బిజెపి హిందుత్వ మతోన్మాద మోడీ సర్కార్ ఆపరేషన్ కాగర్ వెంటనే నిలుపుదలచేసి మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని ఆదివాసులపై చేస్తున్న అధర్మ యుద్ధాన్ని ఆపు చేయాలని డిమాండ్ చేస్తూ జూన్ 17న హైదరాబాదులో ఇందిరా పార్క్ వద్ద జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కమిటీ పార్టీ శ్రేణులకు. ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# అభివృద్ధి,సంక్షేమమే బిజెపి ప్రభుత్వ ధ్యేయం

**- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో బిజెపి అభ్యర్థులను గెలిపించాలి**

**- బిజెపి మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్.**

**బయ్యారం, జూన్ 16**

దేశంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం పని చేస్తున్నదని బిజెపి మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ వెల్లడించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.బిజెపి ప్రభుత్వం 11 ఏళ్ళ పరిపాలనలో చేసిన వివిద అభివృద్ధి, సంక్షేమ పథకాలతో దేశం అభివృద్ధిలో ముందుకెళ్తుందని తెలిపారు. ఈ సందర్భంగా తుమ్మల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలనలో అన్ని వర్గాల ప్రజలకు పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను అందించారని ఆయన చెప్పారు. బిజెపి ప్రభుత్వ పాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఆయన చెప్పారు.తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయలేని హామీలను చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కేంద్ర



బిజెపి ప్రభుత్వం ఇస్తున్న నిధులతోనే పాలన చేస్తుందని ఆయన అన్నారు.అన్ని వర్గాల ప్రజలను బిజెపి పార్టీ సమదృష్టితో చూస్తూ అభివృద్ధి, పథకాలను అందచేస్తున్నదని ఆయన చెప్పారు. బిజెపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఊకె రామ్మూర్తి తెలిపారు.

# రామన్నపేట మండల ప్రజారోగ్యంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి

**- అద్వాన స్థితిలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని మెరుగుపరచాలి - సిపిఎం ఆధ్వర్యంలో రామన్నపేట ప్రభుత్వాసుపత్రి పరిశీలన**

**రామన్నపేట, జూన్ 16**

రామన్నపేట మండలం పరిసర ప్రాంతాల్లో వేలాది మందికి 50 ఏండ్ల నుండి వైద్య సౌకర్యం అందించే ప్రభుత్వ ఆసుపత్రి పట్ల ప్రభుత్వ యంత్రాంగం, వైద్యాధికారుల నిర్లక్ష్య వైఖరి సరికాదని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలోస్థానిక మండల నాయకత్వంతో కలిసి సోమవారం ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలన చేసి సర్వే నిర్వహించి, రోగులను సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది . ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 50 సంవత్సరాల క్రితం కట్టిన భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరి పెచ్చులూడిపోతూ ప్రమాదకరంగా మారి పెచ్చులు రోగుల మీద పడుతున్నాయి. ఆసుపత్రి పరిసరాల చుట్టూ కాలుష్యం, మురికి నీరు పేరుకుపోయి రోగులు మరింత రోగాల బారిన పడుతున్న పరిస్థితి నెలకొన్నది. 22 మంది డాక్టర్లు ఉండాల్సిన హాస్పిటల్లో కేవలం నలుగురు రెగ్యులర్ డాక్టర్లు మాత్రమే ఉండడంతో రోజుకు 400 మంది పేదలు వైద్యం అందక అనేక అవస్థలు పడుతూ దూరప్రాంతాలకు వెళ్లి ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుంది. కనీసం మంచినీటి సౌకర్యం లేక మెరుగైన శాస్త్ర సాంకేతిక వైద్య పరికరాల సౌకర్యం లేక చిన్న రోగం వచ్చిన ప్రైవేటు



ఆసుపత్రికి పోయే పరిస్థితి నెలకొన్నది. గత కాలంలో రోజుకు 10 ప్రసవాలు అయ్యే పరిస్థితి నుండి నేడు నెలకు 10 ప్రసవాలు మాత్రమే అయ్యే పరిస్థితి దాపురించిందని దీనికి ప్రభుత్వం యంత్రాంగం, వైద్యాధికారులే బాధ్యత వహించాలని వెంటనే జిల్లా కలెక్టర్ సందర్శించి వంద పడకల హాస్పిటల్ నూతన భవనానికి నిధులు మంజూరు కోసం కృషి చేయాలని వెంటనే ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ప్రజలను సమీకరించి భారీ ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బలుగూరి అంజయ్య, కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్,బావండ్లపల్లి బాలరాజు, గొరిగే సోములు పట్టణ శాఖ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, శాఖా కార్యదర్శులు పులిబిక్షం,కూనూరు మల్లేశం, శానగొండ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ జల్లెల లక్ష్మమ్మ, పండుగ రాజమల్లు, పొట్లచెరువు నాగయ్య, తుర్కపల్లి నరేష్, గట్టు జ్యోతిబసు, గుణగంటి మల్లేశం, గట్టు గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు యూనిఫామ్స్ పంపిణీ

**వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి**



**కేసముద్రం,జూన్ 16:**

మండలంలోని కల్వల మోడల్ స్కూల్ విద్యార్థులకు స్థానిక వ్యవసాయం కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి ప్రిన్సిపాల్ పరిమి నవీన్,ఉపాధ్యాయ, ఉపాధ్యాయిని లతో కలిసి గురువారం పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. పాఠశాలలు ప్రారంభానికి ముందే ప్రభుత్వం పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ పాఠశాలలకు సరఫరా చేయడం సంతోషదాయకమన్నారు.సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో టీచర్స్, పేద ప్రకాష్ సోమయ్య నాగరాజు పార్థసారధి సురేందర్ నరసయ్య దుర్గాప్రసాద్ విజయ కుమారి శ్వేత శ్రీదేవి విద్యార్థులు పాల్గొన్నారు. ఉపాధ్యాయునితో కలిసి స్టూడెంట్స్ కు బుక్స్ పంపిణీ చేశారు.

## జర్నలిస్టుల పిల్లలకు ప్రయివేట్ పాఠశాలాల్లో ఉచిత విద్యను అందించాలి

**టీఎస్‌జేయూ ఎన్యుజే ఇండియా**



**కేసముద్రం, జూన్ 16 :** మహబూబాబాద్ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రయివేట్ పాఠశాలల్లో 100 శాతం ఫీజు రాయితీ కల్పించి ఉచిత విద్యను అందించాలని,మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కు తెలంగాణా స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ జిల్లా నేతలతో కలసి వినతి పత్రంఅందజేశారు.అనంతరం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చిర్రగోని ఉదయ్ ధీర్ మాట్లాడుతూ రాత్రానకా పగలనక నిరంతరం వార్తల కోసం తిరుగుతూ,ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ ఎటువంటి లాభాపేక్ష లేకుండా అందరి శ్రేయస్సు కోసం పాటుపడే జర్నలిస్టులకు ప్రభుత్వం కనీస సౌకర్యాలు తప్పకుండా కల్పించాలని,మహబూబాబాద్ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు అన్ని ప్రయివేటు పాఠశాలల్లో ఉచిత విద్యా భోధన అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కు,జిల్లా విద్యా శాఖా అధికారి రవీందర్ రెడ్డి కి వినతి పత్రం అందించామన్నారు.ఇటీవల తమ టీఎస్ జేయు ఎన్యుజే ఇండియా పోరాటంతో ములుగు జిల్లా కమిటీ అక్కడి జర్నలిస్టుల పిల్లలకు వందశాతం ఫీజు రాయితీ కల్పించిన సంగతి గుర్తు చేస్తూ కాపీ వినతిపత్రానికి జత చేసినట్లు కలెక్టర్ ,విద్యా శాఖాధికారి సత్వరం ఈ వినతి పై సానుకూల స్పందన ప్రకటించాలని కోరినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీపీఆర్వో రాజేంద్ర ప్రసాద్,జిల్లా టీయస్ జేయూ నేతలు పోతుగంటి సతీష్,గాండ్ల కిరణ్,జెల్లీ శ్రవణ్, మల్లారపు నగేష్ శెట్టి వెంకన్న,మిట్టగడుపుల మహేందర్,తాడూరి ఉమేష్ శర్మ,కేసముద్రం మండల అధ్యక్షులు మంద విక్రం,కందుకూరి రాజేందర్, సతీష్,జన్ను శ్రీనివాస్,గంధసిరి యాకాంబ్రం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ ఎంఎంఎస్ స్కాలర్ షిప్‌కు ఎంపికైన విద్యార్థినికి ప్రోత్సాహక నగదు



**నెల్లికుదురు జూన్ 16**

ఎన్ ఎం ఎస్ స్కాలర్షిప్ కు ఎంపికైన మండలంలోని ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బి అశ్విని కి అదే పాఠశాల ఉపాధ్యాయిని అనిత రూ 1000 ప్రోత్సాహక నగదును అందజేసినట్లు మండల విద్యాశాఖ అధికారి ఏ రాందాస్ తెలిపారు .స్కాలర్షిప్ కు ఎంపికైన విద్యార్థిని ని సోమవారం పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ కు ఎంపికైన ప్రతి విద్యార్థికి ఇంటర్మీడియట్ పూర్తయ్యేంతవరకు నెలకు రూ 1000చొప్పున ప్రభుత్వం స్కాలర్షిప్ అందిస్తారని చెప్పారు అశ్విని ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి ఎన్.ఎం.ఎస్ స్కాలర్షిప్ కు అర్హత సాధించేలా శ్రమించాలని సూచించారు. పాఠశాలలో ఏ విద్యార్థి ఈ స్కాలర్షిప్ కు ఎంపికైన వారందరికీ నగదు ప్రోత్సాహకం అందజేస్తామని పాఠశాల ఉపాధ్యాయులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ గ్యారెంటీ అంటే జైలుకు పంపడమేనా!



మోడీ గ్యారెంటీ అంటే...విపక్ష నేతలను జైళ్లకు పంపించడమేనని బెంగాల్ సిఎం మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలు సత్యదూరం కాదు. జార్ఖండ్ సిఎం హేమంత్ సోరెన్, కేజ్రీవాల్ అరెస్ట్ తరవాత విపక్షాల్లో కొంత భయం వచ్చింది. అయితే తప్పులు చేయనిదే ఇడి, సిబిఐ ఏమీ చేయలేవని తెలుసుకోవాలి. అలాగే చట్టాలకు తాము అతీతం అన్న భ్రమలను పాలకులు వీడాలి. ఢిల్లీ హైకోర్టు కేజ్రీవాల్ విషయంలో ఇదే వ్యాఖ్య చేసింది. సిఎం అయినంత మాత్రాన అవినీతి కేసుల్లో తప్పించుకోలేరని, అందిరిలాగే సిఎంకు కూడా చట్టం వర్తిస్తుందని తెలిపింది. అవినీతి చర్యలకు పాల్పడే వారు ఎంతటి ఉన్నతస్థానంలో ఉన్నా శిక్షకు గురి కావాల్సిందే. జగన్, కెసిఆర్ విషయంలోనూ అవినీతి కేసులను తవ్వి తీయాల్సిందే. అలాగే విపక్షాలు కూడా విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నాయి. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నాయి. అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అప్పులు చేసి, ఆస్తులు కూడబెట్టామని ప్రగల్భాలు పలుకుతున్నాయి. వేలకోట్ల అక్రమంగా సంపాదించి వ్యక్తిగత ఖజానాను నింపుకుంటు న్నాయి. తమ ముందున్న అన్ని మార్గాలను ఇందుకు వేదికగా చేసుకుని అక్రమాలకు పాల్పడుతున్నాయి. ఇందకు ప్రత్యక్ష ఉదాహరణ తెలుగు రాష్ట్రాలని చెప్పవచ్చు. తెలంగాణను లూటీచేసి, అప్పుల పాలు చేసిన కెసిఆర్ అధికారం కోల్పోవచ్చు గాక..చేసిన నష్టం పూడ్చడ మెలా అన్నది కూడా ముఖ్యమే. ఎపిలో ఇంతకంటే దారునమైన పరిస్థితితులు ఉన్నాయి. ఈ క్రమంలో ప్రాంతీలయ పార్టీల నేతలు చేస్తున్న అక్రమాలను నిలదీసేదెవరన్నదే ముఖ్యం. నిలదీయడమే కాదు.. అప్పులను ఎలా కడతారు.. ఎవరు కడతారన్నది కూడా ముఖ్యమే. అధికారం అనుభవించి, అప్పులు చేసిన వారు జవాబుదారీ తనం లేకుండా పోతే ఎలా? ఇకపోతే ప్రతిపక్షాలను వెంటాడే ముందు అధికార పక్షంలో అవినీతి జలగలను కూడా వదిలించాలి. అప్పుడే మోడీ చర్యల నిజాయితీ తెలుస్తుంది. ప్రతిపక్షం లేని ప్రజాస్వామ్య వ్యవస్థను సృష్టించడం సాధ్యం కాదు. తెలంగాణలో కెసిఆర్ కూడా ఇలాగే చేసి దెబ్బ తిన్నారు. విపక్ష కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలను అణగదొక్కితే తమకు తిరుగులేదని భావించారు. కాంగ్రెస్ ముక్త భారత్ కోసం మోడీ సారథ్యంలోని బీజేపీ ప్రభుత్వం వేయని ఎత్తులు లేవు. ఆర్థికంగా ప్రతిపక్షం పీకనొక్కడం ద్వారా కాంగ్రెస్ ముక్త్ భారత్' అన్న మోడీ 'కల' నెరవేర్చు కునేందుకు పన్నాగం పన్నుతూనే ఉన్నారు. దీంతో ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు రూపాయి పుట్టకుండా చేశారు. ఖాతాలను స్తంభింప చేశారు. దేశంలో అధికార పక్ష నేతల నుంచి కార్పొరేట్ సంస్థల అధి నేతల వరకు ఎంతో మంది పన్నుఎగవేత దారులున్నారు. అంతెందుకు నిన్నగాక మొన్న నీరవ్ మోడీ ఆస్తులు వేలానికి లండన్ కోర్టు అనుమతి ఇచ్చింది. ఇలా పన్నులు ఎగవేస్తున్న నేతల చిట్టా తీయాలి. మన దేశానికి చెల్లించాల్సిన పన్ను బకాయి లెంతగా ఎగవేశారన్నది కూడ ఆపారిపోయిన వారి విషయంలో లెక్కలు వేయాలి. దేశం వదిలి పారిపోయిన విజయ్ మాల్యా లాంటి వారిని ఎందుకు ఇంక ఉపేక్షిస్తున్నామో తెలుసుకోవాలి. కార్పోరేట్ కంపెనీటలకు పన్నులు మాఫీ చేయడం వంటి చర్యలు సహించరానదిగా భావించాలి. అలాంటి వారిని వదిలేసి దేశంలో అనేకులపైన దాడులు చేస్తున్నారు. రాజకీయ పార్టీలకు జరిమానాలు విధిస్తూ, నోటీసులు మీద నోటీసులు జారీ చేయడం దేనికి సంకేతం? అంటే..మమతా బెనర్జీ చెప్పినట్లుగా విపక్షాలను బొక్కలో తోయమడే తమ లక్ష్యమని నిరూపించుకుంటున్నాని అనుకోవాలి. 370 సీట్లు గ్యారంటీ అంటూ మోడీ లెక్కలు వేయడం వెనకా ఈ కుట్ర దాగివుందని విపక్షాలు ఆరోపిస్తున్నా యి. మొత్తంమీద కాంగ్రెస్‌కు సంబంధించిన 11 బ్యాంకు ఖాతాలను స్తంభింప చేసింది. ఎన్నికలు జరగనున్న సమయ ంలో ఇలా ప్రధాన ప్రతిపక్ష పార్టీ బ్యాంకు ఖాతాలు జప్తు చేయ డం అంటే ఆ పార్టీని ఆర్థికంగా నిస్తేజం చేయడమే. అంటే ఎన్నికల సమయంలో కాంగ్రెస్ తమ నాయకుల పర్యటన కోసం కనీసం రైలు టికెట్లు కొనే స్థితిలో కూడా లేకుండా చేయాలని మోడీ ప్రభుత్వం కుట్రగా ఉందిన రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు గమనార్హం. లెక్కలు చూపడంలో కాం గ్రెస్ అలస్యం చేసిన మాట వాస్తవం. అయితే పద్దతి ప్రకారం, చట్టం ప్రకారం కాగ్రెస్‌పై చర్యలు తీసుకుని ఉంటే విమర్శలు రావు. 2017-18 నాటి లెక్కలు చూపనందుకు కూడా కాంగ్రెస్ బ్యాంకు ఖాతాలను జప్తు చేశారని రాహుల్ తెలిపారు. నిజానికి రాజకీయ పార్టీలు ఆదాయం పన్ను లెక్కలు కరెక్ట్‌గా చూపాలి. లెక్కలు ఆదాయపు పన్ను శాఖకు అందజేయాలి. ఈ విషయంలో కాంగ్రెస్ పొరపాటు చేసిందనే అనుకున్నా బ్యాంకు ఖాతాలు జప్తు చేయించడానికి ఎన్నుకున్న సమయం ప్రభుత్వ ఉద్దేశం ఏమిటో స్పష్టంగానే తెలుస్తోంది. ఇంత తీవ్రమైన చర్య తీసుకోవడం వెనక విపక్షాలను ఎన్నికల సమయంలో ఆర్థికంగా దెబ్బచేయాలన్న కుట్ర దాగి ఉందను కోవడానికన్నా మించిన కారణం ఏమీ కనిపించడం లేదు. ప్రజాస్వామ్యం గొంతునొక్కడానికే తమ బ్యాంకు ఖాతాలు జప్తు చేశారని కాంగ్రెస్ ఆక్రోశించింది. కాంగ్రెస్ విషయంలోనో, వామపక్షాలపైనో ఈ దుర్నీతికి పాల్పడిందని సరిపెట్టుకోవడానికి వీల్లేదు. తప్పు చేసిన వారిని శిక్షించడంలో వెనకాడవద్దు. ప్రజాస్వామ్యంలో విశ్వాసం ఉన్న వారందరూ తీవ్రంగా పట్టించు కోవలసిన అంశమిది. ఎన్నికల బాండ్లలో బీజేపీ బండారం బయట పడిన వెనువెంటనే కేంద్రం కాంగ్రెస్‌పై ఆదాయ పన్నుశాఖ ను ఉసిగొల్పిందన్న విమర్శలూ ఉన్నాయి. ఎన్నికల ముంగిట లెక్కా పత్రం,హద్దూ పద్దూ లేని జరి మానాలు విధించి ప్రతిపక్షాలను ఎన్నికల ప్రచారం కూడా చేసుకో నీయకుండా ముందే ముందరి కాళ్లకు బంధాలు వేస్తోంది. మరో వైపు జార్ఖండ్ సీఎం సోరెన్, ఢిల్లీ సీఎం కేజీవ్రాల్‌లను అరెస్టు చేయడం,ఇతరులను దర్యాప్తుల పేరుతో వేధించడం, ఇదంతా గమనిస్తే ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా కమలదళం వేస్తున్న ఎత్తుగడలుగా భావించాలి. చట్టం అందరికీ ఒకేలా ఉండాలి. అందరినీ ఒకేలా చూడాలి. అధికార, విపక్షం అన్న విభేదాలు అస్సులు రాకూడదు. అవినీతి విషయంలో కూడా అందరినీ ఒకే గాటన కట్టాలి. అప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం మనగులుగుంది.

# గాంధీ కుటుంబ కనుసన్నల్లోనే పార్టీ

**- షాడో అధ్యక్షుడిగా నేతలను శాసిస్తున్న రాహుల్ - రాహుల్ సూచనలతోనే రానున్న ఎన్నికలపై వ్యూహం**





**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ పార్టీలో నాయకత్వం మారినా..పెత్తనం అంతా ఇప్పటికీ ఆ ముగ్గురి చేతుల్లోనే ఉంది. వారి కనుసన్నల్లోనే పార్టీ నడుస్తోంది. సోనియా,రాహుల్, ప్రియాంకలే నిర్దేశం చేస్తున్నారు. ఎందరు నేతలు ఉన్నా గాంధీ కుటుంబ సభ్యులకు మించిన నాయకులు కనపడడం లేదు. రాహుల్ స్థానంలో రాగలిగిన నాయకుడెవరూ కాంగ్రెస్‌లో కనపడడం లేదు. రానున్న రోజులన్నీ కాంగ్రెస్‌కు పరీక్షను నిలిపేవే. రాహుల్ పార్లమెంట్ ఎన్నికల పోరులో విజయం సాధించేందుకు ఎలా కష్టపడతారన్నదే ముఖ్యం. ఎందుకంటే ఇప్పటి వరకు అన్నాచెల్లెళ్లు పెద్దగా సాధించేందేమీ లేదు. అలాగే వారు సాధిస్తారన్న ఆశలు కూడా లేవు. ఇకపోతే వీరిని కాదని సోనియా ఎలాంటి నిర్ణయం తీసుకునేలా లేరు. మరీ ముఖ్యంగా అధికారం దక్కితే రాహుల్‌కే పగ్గాలు కట్టబెట్టాలన్నది సోనియా వ్యూహంగా ఉంది. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ తన సత్తానిరూపించుకోవాల్సి ఉన్నది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎక్కడా పెద్దగా ప్రభావం చూపలేదు. అయితే కర్నాటక, ఆ తరవాత తెలంగాణలో అధికారం దక్కడంతో కొంత ఊరట లభించింది. ప్రియాంకకు పగ్గాలు అప్పగిస్తే ఏమైనా అదృష్టం మారుతుందా అని కూడా కొందరు ఆలోచన చేస్తున్నారు. కాంగ్రెస్‌ను తుడిచిపెడితే బిజెపికి దేశంలో ఇక తిరుగుండదు. ఆ తర్వాత భారత రాజకీయాలు పూర్తిగా బిజెపి చేతుల్లోకి మారుతాయి. ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ కూడా పూర్తిగా కనుమరుగు కానుంది. కాంగ్రెస్ కనుమరుగు అయితే ప్రాంతీయ పార్టీలను బలిచక్రవర్తిలా తొక్కేయాలని మోడీ చూస్తారు. వివిధ పద్ధతులతో మోదీ ప్రస్తుతం అనుసరిస్తున్న వ్యూహం కారణంగా కాంగ్రెస్ గింగిరాలు కొట్టుకుంటోంది. ఐటి శాఖ నోటీసులు, అకౌంట్లు సీజ్ చేయడం, జరిమానాలు విధించడం అంతా ఓ పద్ధతి ప్రకారం సాగుతున్నాయి. కాంగ్రెస్ విముక్త భారత్ అన్న నినాదం పూర్తిగా సాకారం అయ్యే దిశగా భారత రాజకీయాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ పూర్తిగా అంతమయితే ప్రాంతీయ పార్టీలను తుడిచిపెట్టడం బిజెపికి పెద్ద విషయం కాకపోవచ్చు. ఎందుకంటే ప్రాంతీయ పార్టీలన్నీ అవినీతి ఊబిలో కూరుకుని పోయాయి. ఈ అవినీతే అస్త్రంగా మోడీ వాటిని దునుమడే అవకాశం ఉంది. బలమైన ప్రతిపక్షం లేకుంటే నిరంకుశ విధానాలు అవలంబించేలా ప్రభుత్వ విధానాలు ఉంటాయి. అది దేశానికి క్షేమకరం కాదు. కాంగ్రెస్ పునరుద్ధరణ కాంగ్రెస్‌కు మాత్రమే ముఖ్యం కాదు, మొత్తం ప్రజాస్వామ్యానికి, మన సమాజానికి కూడా ఎంతో ముఖ్యం అని గుర్తించాలి. కాంగ్రెస్ జీవన్మరణ సమస్య నెదుర్కొంటున్నదని స్పష్టంగా తెలుసు. ప్రత్యర్థి చేతుల్లో ఓడిపోడం కంటే శాయశక్తులా పోరాడి కనీసం జీవించేందుకు ప్రయత్నించక తప్పనిసరి పరిస్థితిలో కాంగ్రెస్ ఉన్నది. ఇక ప్రస్తుతం ఓ ఎంపిగా మాత్రమే ఉన్న రాహుల్ షాడో అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. రాహుల్ నాయకత్వాన్ని ప్రశ్నించగల ధైర్యం కాంగ్రెస్ పార్టీలో ఎవరికీ లేదు. అయినా ఆయన భారత్ జోడో యాత్ర తరవాత పరిస్థితి మారుతోంది. క్రమంగా కాంగ్రెస్ పట్ల ప్రజల్లో కూడా ఆదరణ పెరుగుతోంది. కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ రాహిత్యాన్ని ఉల్లఘించినా పెద్దగా పట్టింపు ఉండదు. రెండు రకాలుగా నేతలను కాంగ్రెస్ అధిష్టానం పోషించడం అనాదిగా వస్తోంది. అందుకే అది అరాచక పార్టీగా పేరొందింది. అసమ్మతి లేకుండా గట్టిగా హెచ్చరికలు చేసిన దాఖలాలు లేదు. తెలంగాణలో ఇప్పుడు పిసిసి చీఫ్‌గా ఉన్న రేవంత్‌కు కూడా ఆ బాధ తప్పడం లేదు. కాంగ్రెస్‌లో అసమ్మతి నడిపడం ద్వారా నేతగా బలపడాలన్నదే కొందరి లక్ష్యంగా ఉంటుంది. తాజా పరిణామాలతో పార్టీలో నాయకులు అందరినీ కలుపుకుని విజయం వైపు నడిపించాలన్న ఆలోచనలో రాహుల్ ఉన్నట్లుగా ఉంది.దాని గురించి ఆ పార్టీ నాయకులు ఆలోచించాల్సి ఉన్నది. ఇందుకు అవసరమైన విశ్వసనీయమైన సమిష్టి నాయకత్వ బృందం ఏర్పర్చుకోవాల్సిన అవసరం ఉన్నది. రాష్ట్రాల్లో అసమ్మతి నేతలు చెలరేగకుండా చూసుకోవాలి. ముందు పార్టీలో చిల్లర రాజకీయాలను తగ్గించుకోవాలి. కలసికట్టుగా పోరాడాలన్న కార్యాచరణ సిద్దం చేసుకోవాలి. అప్పుడే కాంగ్రెస్ కొంతయినా ప్రభావం చూపగలదు.

# బలమైన విపక్షం కూడా అవసరమే!

ప్రజాస్వామ్యం బలంగా సాగాలంటే బలమైన ప్రతిపక్షం అవసరం. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలపడాలను కుంటున్నా.. బలమైన నిర్ణయాలు తీసుకోవడం లేదు. బలంగా పోరాడడం లేదు. కనీసం ఇతర పక్షాలను కలుపుకుని పోవడంలోనూ వైఫల్యం కానవస్తోంది. ఇండియా కూటమిని బలంగా నిర్మించడం లోనూ విఫలమయ్యింది. దేశం ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్నా...ప్రతిపక్షాలు ఉమ్మడిగా మోడీ ప్రభుత్వాన్ని నిలదీయలేక పోతున్నాయి. ప్రభుత్వ విధానాలను నిగ్గదీయలేకపోతున్నాయి. ఈ ఎన్నికల్లో కూడా పోటీని ఇచ్చేలా కనపడడం లేదు. ఎందుకంటే నితీశ్ మళ్లీ ఎన్డీఏ గూటికి చేరగా, మమతా బెనర్జీ సైలెంట్‌గా ఉన్నారు. కేజ్రీవాల్ జైలుకు వెళ్లారు. లా చెప్పుకుంటూ పోతే పెద్దగా బలమైన కూటమిగా కాంగ్రెస్ కానరావడం లేదు. ఈ క్రమంలో కాంగ్రెస్ ఆకర్శణీయమైన మేనిఫెస్టోను ప్రకటించింది. దీనిపై ప్రజలు ఎలా స్పందిస్తారన్నది చూడాలి. అయితే ప్రధాన సమస్యలను చర్చించడంలో కాంగ్రెస్ మేనిఫెస్టో కూడా విఫలం అయ్యింది. ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న నిరుద్యోగం, జిఎస్టీ తదితర అంశాలపై స్పష్టత కానరావడం లేదు. మరోవైపు కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఉన్నా, తన పాత్రను బలంగా నిర్వహించలేక పోతున్నది. మిగతా పార్టీలను కలుపుకుని అధికారపార్టీ ఆగడాలను అడ్డుకోలేకపోతున్నది. ప్రజలను అనేకానేక సమస్యలు వెన్నాడుతున్నాయి. ప్రజలు ప్రభుత్వ విధానాలతో నానాయాతన పడుతున్నారు. ప్రధానంగా పెట్రో ధరలు, గ్యాస్ ధరలు, నిత్యావసర ధరలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నిజానికి సమస్యలపై చర్చించే విషయంలో ఉమ్మడిగా పోరాడలేక పోతున్నాయి. నిజానికి దేశంలో కాంగ్రెస్ పార్టీ దుస్థితి గురించి ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిది. బలపడాలన్న కాంక్ష కనిపించడం లేదు. ప్రజల పక్షాన పోరాడాలన్న తపన కానరావడం లేదు. ఒకరకంగా ప్రతిపక్ష పార్టీ బలంగా లేకపోవడం వల్ల మోడీ ఆడింది ఆటగా సాగుతోంది. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తర్వాత తాము మరింత బలపడ్డామని, 400 సీట్లు సునాయాసంగా గెలుస్తామన్న ధీమా మోడీకి ఏర్పడింది. దీంతో మోడీ ప్రభుత్వం ప్రతిపక్షాలను ఖాతరు చేయడం లేదు. వారు ఇచ్చే ఎలాంటి సూచనలను కూడా పరిగణించడం లేదు. ధాన్యం సేకరణపై జాతీయ విధానం కావాలని రైతులు పట్టుబట్టి పోరాడుతున్నా ఖాతరు చేయడం లేదు. దీనిని బట్టి రైతులపట్ల మోడీ ప్రభుత్వానికి ఏ మాత్రం ప్రేమ ఉందో గమనించవచ్చు. బిజెపి అగ్రనేతలకు, దానిని సమర్థిస్తున్న ఆర్‌ఎస్‌ఎస్ నేతలకు కూడా ఇదే ధీమా ఏర్పడింది. పెట్రోలియం ధరలు ఎడాపెడా పెంచడం ఇందుకు సంకేతం. అయితే మోదీ నుంచి ఇంకా ఎటువంటి కీలక నిర్ణయాలు వెలువడ నున్నాయా అని భయపడవలసి వస్తోంది. ప్రభుత్వరంగ సంస్థలు, బ్యాంకులు, బీమా సంస్థల ప్రైవేటీ కరణ,లేబర్ కోడ్‌ల అమలు, ప్రభుత్వ ఆస్తుల నగదీకరణతో పాటు మరిన్ని ఆర్థిక సంస్కరణల విషయంలో మరింత వేగంగా చర్యలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. సాగు చట్టాలను వెనక్కు తీసుకున్నా రైతుల గురించి ఆలోచించే దాఖలాలు కనిపించడం లేదు. కనీస మద్దతుధరకు విలువ లేకుండా పోతుంది. మద్దతు ధరల కోసం రైతులు ఆందోళన చేస్తున్నా పట్టించుకోలేదు. ఒంటరిగా పోరాడి నందున కాంగ్రెస్‌కు ఫలితం దక్కడం లేదు. ప్రధాన సమస్యలపై కలసికట్టుగా పోరాడేందుకు వ్యూహం పన్నడంలో రాహుల్, సోనియాలు పూర్తిగా విఫలం అవుతున్నారు. మోడీకి కూడా విపక్షాలు అంటే అలుసుగా మారింది. దేశం గురించి గొప్పలు చెప్పుకుంటున్న బిజెపి నేతలు కూడా ప్రజల సమస్యలపై చర్చించాలన్న ఇంగితాన్ని ప్రదర్శించడం లేదు. నేతలు ఎవరు కూడా మోడీకి భయపడి ఏమీ మాట్లాడడం లేదు. ఈ క్రమంలో దేశంలో రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. నిజానికి దేశంలో నేటికీ పంటల కొనుగోళ్లకు సంబంధించి ,మద్దతు ధరలకు సంబంధించి స్పష్టమైన విధానాలు లేవు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను ఎలాగైనా కొనుగోలు చేసి...వాటిని ప్రజలకు చేర్చాలన్న విధానాలూ లేవు. పంటల కొనుగోళ్లకు సంబంధించి జాతీయవిధానం, ఆహారపంటల ఎగుమతుల విధానాలను అమలు చేయడం లేదని వ్యవసాయ నిపుణులు ఎప్పటినుంచో మొత్తుకుంటున్నారు. సమస్యలను ఎత్తి చూపడంలో విపక్షాలు విఫలం అవుతున్నాయి. దేశంలో విభిన్న వాతావరణ పరిస్థితులు..విభిన్న ఆహారపు అలవాట్లు ఉన్నందున.. ఏ ధాన్యం ఎక్కడ ఎంత అవసరమో ..దానికి అనుగుణంగా ఏ పంటలు అవసరమో కేంద్రం వద్ద ప్రణాళిక లేదు. సమస్యలపై సమగ్రంగా చర్చించాలన్న స్పృహ విపక్షాలకు లేదు. అధికారపక్షానికి అంతకకన్నా శ్రద్ద లేదు. దేశంలో అనుత్పాదక రంగాలను పెంచి పోషిస్తూ.. దుబారా ఖర్చులు చేస్తున్నారు. వీటి గురించి ఎవరు కూడా నిలదీయడం లేదు. బ్యాంకులను ముంచినోళ్లను.. కంపెనీలు పెట్టి రుణాలు ఎగ్గొట్టినోళ్లను వెనకేసుకుని వస్తున్న మోడీ ప్రభుత్వం రైతులకు సంబంధించి ఆమోదయోగ్య విధానాలను మాత్రం రూపొందించడం లేదు. పంటల కొనుగోళ్లను రాష్ట్రాలకు వదిలేయడం వల్ల ధాన్య సేకరణ అన్నది ఇప్పటికీ ఓ మిధ్యగా మారింది. ఈ సమస్యలపై మోడీ దాటవేత ధోరణితో దేశం తీవ్ర సమస్యను ఎదుర్కోనుంది. అలాగే నిలదీ యకపోవడం వల్ల విపక్షాలు బలహీనంగా మారనున్నాయి. కాంగ్రెస్ ఈ అవకాశాలన్నీ వినియోగించు కోవడంలో పూర్తిగా విఫలం అయ్యిందనే చెప్పాలి. ఈ సమస్యలన్నీ ఎన్నికల ముందు చర్చించాల్సి ఉంది. అనేకానేక సమస్యలను ప్రస్తావించాల్సి ఉంది. విపక్షాలు కనీసం తమ ఎన్నికల ఎజెండాలో వీటిని పెట్టాలి. ప్రజలైనా ఆలోచన చేస్తారు. అప్పుడైన కొంత మేర అధికార బిజెపిలో కదలిక వస్తుందేమో చూడాలి.

## అంబేడ్కర్‌ను ప్రధానిగా అంగీకరించని గాంధీ

**నెహ్రూ ప్రభావంతో దూరం పెట్టిన మహాత్ముడు**

**ముంబై:** దేశంలో అంబేడ్కర్ ఎదుర్కొన్న వర్ణవివక్ష అంతాఇంతా కాదు. ఆయన జీవితమే అనుభవ పాఠంగా మారింది. స్వాతంత్ర్యానంతరం అంబేడ్కర్‌ను ప్రధానిని చేసివుంటే దేశ పరిస్థితి మరోటా ఉండేది. గాంధీ సైతం ఈ విషయంలో అంబేడ్కర్‌ను పక్కన పెట్టారనే చెప్పాలి. నెహ్రూ ప్రభావంతో ఆయన సుభాస్ చంద్రబోస్‌ను, స్వాతంత్ర్యానంతరం అంబేడ్కర్‌ను పక్కన పెట్టారు. 1927లో అంబేడ్కర్ 'బహిష్కృత భారతి' అనే మరాఠి పక్ష పత్రిక ప్రారంభించాడు. ఆ పత్రికలో ఒక వ్యాసం వ్రాస్తూ అంబేడ్కర్ ఇలా అన్నాడు. బాలగంగాధర్ తిలక్ గనుక అంటరానివాడుగ పుట్టివుంటే 'స్వరాజ్యం నా జన్మ హక్కు'అని ఉండేవాడు కాదంటాడు. అస్పృశ్యతా నివారణెళి నా ధ్యేయం, నా జన్మ హక్కు' అని ప్రకటించి ఉండేవాడని వ్రాశాడు. అంటే ఆనాడు అంబేడ్కర్ కులతత్వవాదుల బాధను ఎంతగా అనుభవించాడో దీన్ని బట్టి తెలుసుకోవచ్చు. అయితే అంటరాని వారుగా చూడబడుతున్న కులాల వారు తమ ఆత్మగౌరవాన్ని త్యాగం చేస్తూ సమాజ బాగు కోసం తాము చేసే వృత్తులను చేస్తున్నారని అటువంటి వారిని ఇతర వర్ణాల వారందరూ గౌరవించాలని పేర్కొన్నారు. ఇలా కుల, అంటరానితన సమస్యకు గాంధీ సామాజిక,సాంస్కృతిక పరిష్కారం చూపగా అంబేద్కర్ ఈ విషయంలో గాంధీతో విభేదించాడు. ఎందుకంటే దాని పర్యవసానాలు ఎలా ఉన్నాయో ఈనాడు చూస్తున్నాం. దీనిని ఆనాడే అంబేడ్కర్ మహాశయుడు ఊహించి ఉంటాడు. అందుకే ఆనాడే గాందీతో అంబేడ్కర్ విభేదించాడు. నిజానికి ఆనాడే గాంధీ చిత్తశుద్దితో ప్రయత్నం చేసివుంటే ఇవాళ సమాజం ఇంకెంతో ముందుకు..అంటే అంబేడ్కర్ ఆశించిన విధంగా పోయి వుండేది. గాంధీజీతో అనేక విషయాలలో విభేదించినా తాను మతం మారదలచు కున్నప్పుడు మాత్రం దేశానికి చాలా తక్కువ ప్రమాదకరం అయిన దానినే ఎన్నుకుంటానని ప్రకటించాడు.

## కుటుంబపెద్ద బాధ్యత ఇలాగే ఉంటుందా ?

భారతదేశ రాజకీయాలను పూర్తిగా నియంత్రించేందుకు రానున్న రోజుల్లో మోదీ ఇంకా ఎన్ని ఆయుధాలను ప్రయోగిస్తారో ఊహించలేం. ఆయన ఎక్కడి రోటిపాట అక్కడ పాడుతున్నారు. ఇప్పుడు కొత్త నినాదం ఎత్తుకున్నారు. ప్రజలంతా నా కుటుంబం అంటున్నారు. మంచిదే..మరి ప్రజల బాధలు వినాల్సిన పాలకుడిగా మోడీ ఆ పనిచేయడం లేదు. కేవలం తాను చేసిన గొప్పలను గోరంతలు కొండంతలుగా ప్రచారం చేస్తున్నారు. తెలంగాణలో రెండ్రోజుల పర్యటనలో ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపారు. కాళేశ్వరంపై కేంద్రం చర్యలు తీసుకోదు. తీసుకుంటున్న రేవంత్ ప్రభుత్వాన్ని విమర్శించి బిఆర్‌ఎస్‌కు ప్రాణం పోసే ప్రయత్నం చేశారు. గతంలో కాళేశ్వరం బిఆర్‌ఎస్‌కు ఎటిఎం అన్న మోడీ ఏనాడూ అవినీతిపై చర్యలు తీసుకోలేదు. కేవలం 370 ఆర్టికల్, అయోధ్యను చూపి సమస్యలు పరిష్కరించానని, ఇది మోడీ గ్యారెంటీ అంటూ ఊదరగొట్టారు. ఈ రెండు కూడా ప్రజలకు కూడు పెట్టేవి కావు. మోడీ చేస్తున్న రాజకీయ విన్యాసాలు ఎక్కువ కాలం పనిచేయవని గుర్తించాలి. ప్రజలు ప్రధానంగా ధరలతో సతమతం అవుతు న్నారు. నిరుద్యోగం తాండవిస్తోంది. ఉపాధి రంగాలు దెబ్బతిన్నాయి. జిఎస్టీతో సామాన్యుల నడ్డి విరుగు తోంది. ప్రధానిగా ప్రజల్లో ఈ సమస్యలను ఏనాడు చర్చించడం లేదు. కుటుంబం అంటున్న మోడీ ఇవన్నీ చర్చించాలి. నిత్యం భజన చేస్తున్న వందిమాగధులు ఈ సమస్యలను అధినేత దృష్టికి తీసుకుని వెళ్లడం లేదు. అప్రజాస్వామిక చర్యలపై కోర్టులు మొట్టికాయలు వేస్తున్నా పట్టించుకోవడం లేదు. చండీగఢ్‌లో జరిగిన మేయర్ ఎన్నిక తీరును సుప్రీం తప్పుపట్టింది. దీనికి సమాధానం లేదు. లోక్‌సభ ఎన్నికల సమయంలో బిహార్, జార్ఖండ్‌లో ఈడీ స్వైరవిహారం చేస్తున్నాయి. జెఎంఎం కనుక ఎన్డీఏలో ఉండి ఉంటే ఇప్పుడు ఈడీ దాడులనుంచి సోరేన్‌కు బాధలు ఉండేవి కావు. అందుకే ఇవన్నీ పక్కన పెట్టి తను ఓ అవతార పురుషుడినని చెప్పుకోవడం.. చెప్పించుకోవడం ద్వారా మరోమారు ఎన్నిక కావాలని మోడీ చూస్తున్నారు. అందుకు తగ్గట్లుగానే విపక్షాల్లో అనైక్యత లేదు. వారిలో నిబద్దత లేదు. స్వార్థ రాజకీయాల్లో అవి కొట్టు మిట్టాడుతున్నాయి. ప్రజల సమస్యలను బలంగా వినిపించే గళం లేకుండా పోయింది. అందుకే లోక్‌సభ ఎన్నికల్లో గెలిచేందుకు విపక్షాలు సర్వశక్తులు ఒడ్డుతున్నా లాభం లేదని తెలుస్తోంది. మోదీ మళ్లీ అధికారంలోకి వస్తే తమ మనుగడ ఏమవుతుందో అని కొన్ని రాజకీయ పార్టీలు భయపడడం, మరి కొన్ని రాజకీయ పార్టీలు ఈ భయంతోనే మోదీ అండదండలకు ప్రయత్నించడం జరుగుతోంది. ఎపిలో జగన్, టిడిపి కూటమి ఇదే కోరుకుంటోంది. మోడీ ప్రాపకం ఉంటే చాలని మోకరిల్లే పరిస్థితికి వచ్చాయి. నిజంగానే మోదీ మళ్లీ అధికారంలోకి వస్తే అసలు ప్రతిపక్షమే ఉండకపోవచ్చు. కాని ఈ భయం ప్రజల్లో ఏర్పడడం లేదు. కాంగ్రెస్ తదితర పక్షాల తీరు కారణంగానే మోడీ బలోపేతం అవుతున్నారు. దక్షిణాదిన తెలంగాణ, కర్ణాటకలో సాధించిన ఫలితాలు కాంగ్రెస్ ఇతర రాష్ట్రాల్లో ఎందుకు సాధించలేకపోతోందని వివేచన చేయడం లేదు. జాతీయ స్థాయిలో ఒక బలమైన ప్రత్యామ్నాయాన్ని ఏర్పర్చుకోవడం మాత్రమే కాదు, ఈ ప్రత్యామ్నాయాన్ని నీరుకార్చేందుకు చేసే ప్రయత్నాలను వమ్ము చేసే నాయకత్వం కూడా దేశానికి అవసరం. ఈ లోటు స్పష్టంగా కనపడుతోంది. కేవలం రాహుల్‌ను ముందు పెట్టడం ద్వారా ప్రజల ఆకాంక్షలను ప్రతిఫలించలేవు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎజెండాగా చేసుకుని ముందుకు సాగడంలో కాంగ్రెస్ తదితర పక్షాలు పూర్తిగా విఫలం అవుతున్నాయి. వారికి ఏది సమస్యనేది తెలియడం లేదు. ఈ క్రమంలోనే రెండ్రోజుల తెలంగాణ పర్యటనలో మోడీ కేవలం తన వాక్చాతుర్యంతో స్థానిక బిజెపి నేతలు ఇచ్చిన సమాచారంతో మాట్లాడారని గుర్తించాలి. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ కొత్త ఏటీఎంలా మారిందని ప్రధాని మోదీ చేసిన ఆరోపణలో రాజకీయం తప్ప నిజాలు లేవనే చెప్పాలి. రాష్ట్రంలో డబ్బు దోచుకొనే పనిలో ఆ పార్టీ బిజీ అయ్యిందని విమర్శించడం ద్వారా తనస్థాయిని ప్రధాని మోదీ తక్కువ చేసుకున్నారు. ఎందుకంటే రాష్ట్రాన్ని దోచుకున్న బిఆర్‌ఎస్‌ను ఏమీ చేయలేని అసమర్థ ప్రధానిగా మోడీ పేరు సంపాదించుకున్నారు. ఇది తెలంగాణ పల్లెల్లో ఎక్కడికి వెళ్లినా ప్రజలే చెబుతారు. బిఆర్‌ఎస్‌తో మోడీ కుమ్మక్కయ్యారని చెబుతారు. అవినీతికి పాల్పడుతున్న కాంగ్రెస్‌తో పాటు ఇతర పార్టీలపై మోదీ పాలనలో సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్‌స్ట్రైక్స్ ఉంటాయని హెచ్చరించడం ద్వారా బెదిరింపు రాజకీయాలకు పాల్పడ్డారనే చెప్పాలి. తెలంగాణతో పాటు దేశంలోని ప్రజలంతా మూడోసారి బీజేపీకి పట్టం కట్టాలని, 400 ఎంపీ సీట్లు గెలిపించాలని కోరారు. అలా చేయాలంటే ప్రజలు ఏం కోరుకుంటున్నారో మోడీ గుర్తించాలి. కాంగ్రెస్, ఇండియా కూటమి పార్టీలపై మోదీ ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ అవినీతిని బట్టబయలు చేస్తుండటం తో ఆ పార్టీ తనపై విమర్శలు చేస్తున్నదని వెల్లడించారు. అవినీతి విషయంలో ఎన్ని చర్యలు తసీఉకున్నా ఎవరికీ అభ్యంతరం లేదు. అంత ఖచ్చితంగా ఉండివుంటే కెసిఆర్, జగన్‌ల అవినీతిపై ఎందుకు ఉపేక్షిస్తు న్నారో బహిరంగ ప్రకటన చేయాలి. తనకు కుటుంబం లేదంటూనే ఇండియా కూటమి తనపై అనైతిక యుద్ధానికి దిగుతున్నదని చెప్పారు. దేశంలోని ప్రతి వ్యక్తి మోదీ కుటుంబ సభ్యుడేనని, తనను ప్రజలంతా తమ కుటుంబసభ్యునిగా భావిస్తున్నారని అన్నారు. ప్రజలపై అంతగా ప్రేమ ఉంటే వారి సమస్యలు వినాలి. వారు ఎదుర్కొంటున్న సమస్యలపై క్షేత్రస్థాయి నివేదికలు తెప్పించుకోవాలి. పరిష్కారం చూపాలి. వారసత్వ రాజకీయ పార్టీలకు మోదీ భయం పట్టుకున్నదని పదేపదే చెప్పి ప్రజలను నమ్మించ లేరు. దేశాన్ని మూడో అతి పెద్ద ఆర్థికశక్తిగా తీర్చిదిద్దుతానని, ఇది తన గ్యారెంటీ అని వెల్లడించారు. మోదీ గ్యారెంటీ అంటే తప్పకుండా అవుతుందని అన్నారు. నిజంగా ఇంతగా అభివృద్ధి చెందితే ప్రజలు ఎందుకు అథఃపాతాళంలోకి తొక్కబడుతున్నారో మోడీ చెప్పాలి. ఎందుకు బతికి బట్టలేక పోతున్నారో చెప్పాలి. ఎందుకు తిండికి కూడా కష్టపడుతున్నారో చెప్పాలి. పెరుగుతున్న ధరలను ఎలా కంట్రోల్ చేస్తారో చెప్పాలి. పెరుగుతున్న ఔషధ ధరలను ఎవరు నియంత్రిస్తారో చెప్పాలి. ఇవన్నీ చెప్పి, ప్రధానిగా చర్యలు తీసుకుని ఉంటే మోడీ తప్పకుండా ప్రతి ఒక్కరి కుటుంబ సభ్యుడు అవుతారు.

## దళితులకు ప్రత్యేక నియోజకవర్గాలు

**- బ్రిటిష్ సామ్రాజ్యంలోనే అంబేద్కర్ పట్టు - విభేదించిన గాంధీ మహాశయుడు**

**న్యూఢిల్లీ:** భారతదేశంలో1919 మాంటేగ్ చేమ్స్ ఫర్డ్ సంస్కరణలు ఎలా పనిచేస్తు న్నాయో అధ్యయనం చేయడానికి, నూతన రాజ్యంగ సంస్కరణల కోసం సూచించేందుకు ఏర్పాటు చేసిన సైమన్ కమిషన్ భారతదేశాన్ని 1928లో పర్యటించింది. ఆ పర్యటన అనంతరం ఆ కమిటీ బ్రిటిష్ ప్రభుత్వానికి అందించిన నివేదికను చర్చించడానికి బ్రిటిష్ ప్రభుత్వం మూడు రౌండ్ టేబుల్ సమావేశాలను ఏర్పరచింది. ఈ సమావేశాలు 1930, 1931, 1932 లలో జరిగాయి. ఈ మూడు సమావేశాలకు అంబేద్కర్ హాజరు కాగా రెండవ సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్ తరపున గాంధీ హాజరు అయ్యారు. ఈ సమావేశాంలోనే గాంధీకి అంబేద్కర్‌కు మధ్య భేదాభిప్రాయాలు ఏర్పడ్డాయి. అంబేద్కర్ దళితులకు ప్రత్యేక నియోజక వర్గాలు ఇవ్వాలని పట్టుబట్టగా, అలా ఇస్తే హిందూ సమాజం విచ్ఛిన్నమవుతుందని అందుకు గాంధి ఒప్పుకోలేదు. ఏకాభిప్రాయం కుదరక పోవడంతో రెండవ రౌండ్ టేబుల్ సమావేశం నుండి గాంధీ బయటకు వచ్చేసారు. 1932 లో రామ్సే మెక్ డోనాల్డ్ 'కమ్యూనల్ అవార్డు'ను ప్రకటించడం జరిగింది. దీని ప్రకారం దళితులకు ప్రత్యేక నియోజక వర్గాలు ప్రతిపాదించారు. ఈ ప్రకటన వెలువడే నాటికి గాంధి శాసనోల్లంఘన ఉద్యమంలో భాగంగా అరెస్ట్ అయి ఎరవాడ జైలులో ఉన్నారు. ఈ ప్రకటన గూర్చి తెలుసుకొని గాంధీ నిరాహారదీక్ష చేపట్టారు. అంబేద్కర్ పై నైతిక ఒత్తిడి పెరిగింది. చివరికి గాంధీకి అంబేద్కర్‌కు మధ్య పూనా ఒప్పందం కుదిరి కమ్యూనల్ అవార్డ్ కన్నా ఎక్కువ స్థానాలు ఉమ్మడి నియోజక వర్గాలలో ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది. దీని తర్వాత గాంధి 'హరిజన్ సేవక్ సమాజ్' ఏర్పరచి అస్పృస్యత నివారణకు కృషి చేసాడు. అంబేద్కర్ ను కూడా ఇందులో భాగస్వామిని చేసాడు.. కాని అంటరానితన నిర్మూలనలో గాంధీకున్న చిత్తశుద్ధి మిగిలిన కాంగ్రెస్ నాయకులకు లేదు. దీనితో అంబేద్కర్ గాంధి ఉద్యమం నుండి బయటకు వచ్చి ప్రత్యేకంగా దళిత సమస్య పరిష్కారానికి ఆలిండియా డిప్రేస్సెడ్ క్లాస్ కాంగ్రెస్, ఆలిండియా షెడ్యూల్ కాస్ట్ ఫెడరేషన్ వంటి అనేక రాజకీయ పార్టీలను ఏర్పాటు చేసి దేశవ్యాప్తంగా దళితులను సమీకరించే ప్రయత్నం చేసారు. ఈ సందర్భంలో క్విట్ ఇండియా ఉద్యమం, ఆ తరువాత దేశ విభజనతో కూడిన స్వాతంత్య్రం రావడం జరిగాయి.

## అంబేద్కర్‌పై రాజ్యాంగ రచన భారం

**ఆయన పుస్తకాలు నేటికీ ప్రామాణికం**

**న్యూఢిల్లీ:** రాజ్యంగ పరిషత్తు సభ్యుడిగా, మంత్రివర్గ సభ్యుడిగా అంబేద్కర్ చేసిన కృషి అనన్య సామాన్యమైనది. ఆయన రాజ్యంగ భారాన్నంతా ఒక్కడే తన భుజస్కంధాలపై మోసాడు. రాజ్యాంగ పరిషత్తు సభ్యుడుగా అంబేద్కర్ విశేషంగా శ్రమించి రాజ్యాంగం రచించటం ఆయన శేష జీవితంలో ప్రముఖమైన ఘట్టం. నాటి కేంద్రమంత్రి టి.టి కృష్ణమాచారి ఒకమారు రాజ్యాంగ పరిషత్తులో మాట్లాడుతూ 'రాజ్యాంగ రచనా సంఘంలో నియమితులైన ఏడుగురిలో ఒకరు రాజీనామా చేశారు. మరొకరు మరణించారు. వేరొకరు అమెరికాలో వుండి పోయారు. ఇంకొకరు రాష్ట్ర రాజకీయాలలో నిమగ్నులయ్యారు. ఉన్న ఒక్కరిద్దరు ఢిల్లీకి దూరంగా ఉన్నారు. అందువల్ల భారత రాజ్యాంగ రచనా భారమంతా డా.అంబేద్కర్ మోయవలసి వచ్చింది. రాజ్యాంగ రచన అత్యంత ప్రామాణికంగా వుంటుందనటంలో ఏలాంటి సందేహం లేదన్నాడు. కేంద్ర మంత్రిమండలిలో న్యాయశాఖ మంత్రిగా వుండి 1951 అక్టోబరులో మంత్రి పదవికి రాజీనామా చేశాడు. ముఖ్యంగా సాంఘిక సంస్కరణలకు శ్రీకారం చుడుతూ అంబేద్కర్ పెక్కు గ్రంథాలు వ్రాశాడు. 'ది ప్రాబ్లం ఆఫ్ ది రూపీ', 'ప్రొవిన్షియల్ డీ సెంట్రలైజేషన్ ఆఫ్ ఇంపీరియల్ ఫైనాన్స్ ఇన్ బ్రిటీష్ ఇండియా', 'ది బుద్ధా అండ్ కార్ల్ మార్క్స్', 'ది బుద్ధా అండ్ హిజ్ ధర్మ' ప్రధానమైనవి. ప్రసిద్ధ రచయిత బెవెర్లి నికొలస్ డాక్టర్ అంబేద్కర్ భారతదేశపు ఆరుగురు మేధావులలో ఒకరు అని ప్రశంసించాడు.

# ఓట్ల కోసం అంబేద్కర్ జపం !



దళిత జనోద్ధరణలో అన్ని పార్టీలది ఒకటే విధానంగా ఉంది. నేటికీ దళితుల అభివృద్ధికి పక్కా ప్రణాళికలు లేవు. వారిని ఓటుబ్యాంక్‌గా చూస్తున్నారు తప్ప తమలో ఒకరిగా చూడడం లేదు. దీనికితోడు దళితుల్లో ఉపకులాల ద్వారా వారి ఐక్యతను దెబ్బతీస్తున్నారు. అలాగే మాల, మాదిగ అంటూ దళితులే రోడ్డెక్కేలా చేస్తున్నారు. దీని ఆధారంగా ఓట్లు కొల్లగొట్టే ప్రయత్నాల్లో ఉన్న ఆయా పార్టీల పన్నాగాలను దళితులు గుర్తించడం లేదు. ఏటా అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి ఆయన విగ్రహాలకు దండలేయడం...కొత్తగా విగ్రహాలు పెట్టడం వరకే ప్రభుత్వాలు బాధ్యత వహిస్తున్నాయి. భారీ విగ్రహాలు పెట్టి దళితజనోద్ధరణ అంటూ కాలం గడిపేస్తున్నారు. నేతలు కూడా అంబేద్కర్ విగ్రహాలను పెట్టాలన్న డిమాండ్ తీసుకుని వచ్చి వారిని తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఈ రకంగా వారిని ఎప్పటికప్పుడు మోసం చేస్తున్నారు. స్వాతంత్ర్యానంతరం దళితులను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారే తప్ప వారిని తోటి మానవులుగా రాజకీయ నాయకులు భావించడం లేదు. వారికి సమాజంలో గౌరవం దక్కేలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం లేదు. గ్రామాల్లో ప్రజలమధ్య వైషమ్యాలు లేకున్నా నాయకుల ఆలోచనలో అవి ఉన్నాయనడానికి మన నాయకుల తీరే నిదర్శనం. అంబేద్కర్ ఆశయాలను పాటించడం.. ఆయన ప్రవచించిన సిద్ధాంతాలను అమలు చేయడం అన్నది పైకి కనిపిస్తున్న ముసుగు మాత్రమే. ఏడున్నర దశాబ్దాల స్వాతంత్ర్య కాలంలో మన నాయకులంతా సమాజాన్ని విచ్ఛిన్నం చేసే దిశగా కులాల కుంపట్లు రగిలిస్తున్నారు.ఇప్పుడు రాజకీయ పార్టీలకు, నాయకులకు ఆయన పేరును జపించడం నిత్యకృత్యం కావడం వెనక ఓటుబ్యాంక్ రాజకీయం తప్ప మరోటి లేదు. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకున్న చందాన అంబేద్కర్ పేరు చెప్పుకుని అణగారిన వర్గాలను బుట్టలో వేసుకోవడం అన్న కళలో మన నాయకులు ఆరితేరారు. ఆయనకు భారీ విగ్రహాలు పెట్టి దండలు వేసి చేతులు దులుపు కుంటున్నారు. ఆయన ఆశయాలను తుంగలో తొక్కుతున్న భావన రాకుండా నిత్యం అంబేద్కర్ జపం చేస్తున్నారు. ఎంతో జాగ్రత్తగా అన్ని రాజకీయ పార్టీలు అణగారిన వర్గాల ఓట్లకోసం అంబేద్కర్ పేరును వాడుకుంటున్నారు. ప్రతి ఎన్నికల్లో అది బాగా కనిపిస్తోంది. ప్రధాని మోడీ అయితే అంబేద్కర్ పేరు ఉచ్చరించకుండా ఉండలేకపోతున్నారు. ఆయనకు మేమిచ్చిన గౌరవం మరెవరూ ఇవ్వలేదంటున్నారు. కానీ ఈనాడు నిత్యం అంబేద్కర్ జపం చేస్తున్న వారంతా ఉన్నత కులాలు వారే. వారు ఏనాడు దళితులను ఉన్నతికి తీసకుని వచ్చేందుకు ప్రయత్నించడం లేదు. రాష్ట్రపతిని చేయడం దళిత ఉద్దరణ అనుకుంటారు. పాలనా పగ్గాలు వారి చేతుల్లో లేకుండా ఉత్సవ విగ్రహాలుగానే వారిని చూస్తున్నారు. దేశంలో పరిస్థితులు చూస్తుంటే అంబేద్కర్, పూలేలు ఎదుర్కొన్న వర్ణవివక్ష, కులవివక్ష జాడ్యాలు ఇంకా సమిసి పోయాయని చెప్పగలమా ? అంటే చెప్పలేం. ఇంతగా విద్య అందుబాటులోకి వచ్చినా ఇంకా వారు అణగారిన వర్గాలు గానే మిగిలిపోతున్నారు. ఒకటి రెండు పదవులు వారి మోహాన పడేసి దళితజన ఉద్దరణ జరిగిందన్న ప్రచారం చేసుకుంటే మనల్ని మనం మోసం చేసుకోవడమే అవుతుంది. దళితబందు, పెన్షన్లు వంటివి ఇచ్చి ఆహా..ఓహో అంటూ కాలం గడుపుతున్నారు. దళిత ఉద్దరణ గురించి గొప్పగా చెప్పుకునే కాంగ్రెస్ జగ్జీవన్ రామ్‌కు ప్రధాని అయ్యే ఛాన్స్ వచ్చినా అడ్డుకున్న చరిత్రను మరచిపోలేం.. అందుకే దళితనేతను పాలనకు దగ్గరగా చేసిన చరిత్రను చూడడం లేదు. దళితులను సిఎం చేస్తానన్న కెసిఆర్ సైతం వారిని ఓటుబ్యాంక్ కోసం మభ్యపెట్టారు. తొలి దళిత ముఖ్యమంత్రి అంటూ ఊదరగొట్టి తెలంగాణ సమాజాన్ని మోసం చేసి, పదేళ్ల పాటు ఆయనే సిఎంగా కొనసాగారు. దళితబంధు పేరుతో అక్రమాలకు తెరతీసారు. నిజంగానే మనం అంబేద్కర్ మహాను భావుడి ఆశయాలను అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నామా లేదా అన్నది నేతలతో పాటు దళితులు కూడా ఆలోచన చేయాలి. ఎన్ని దళిత వాడలను పురుద్ధరించారో.. ఎందరికి చదువు, ఉద్యోగాలు కల్పించారో ఆత్మవిమర్శ చేసుకోవాలి. అంబేద్కర్ ఆశించిన ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్లడంలో రాజకీయ పార్టీలు చేస్తున్న మోసాలు గుర్తించాలి. దళితులంతా ఒక్కటే అన్న పట్టుదలతో సాగితే రాజకీయాల్లో పట్టు సాధించగలమని దళితులు గుర్తించాలి. అంతరాలు లేని సమాజం నిర్మించేందుకు ప్రయత్నించిన దాఖలాలు లేవు. రాజకీయ నాయకులే కులాల కుంపట్లు సృష్టించి దేశంలో అసమానతలను పెంచి పోషిస్తున్నారు. దీంతో కులవ్యవస్థ మరింత బలంగా వేళ్లూనుకుని సమాజాన్ని అతలాకుతలం చేస్తోంది. రాజకీయ నాయకులు ఎలాగూ మంచి చేయరు. కనీసం ప్రజలుగా మనమంతా ఆ మహనీయుడికి నివాళి అర్పించేందుకు ఆయన చూపిన మార్గంలో నడిచే ప్రయత్నం చేయాలి.అంటరాని కులాలు ఆర్థికంగా బలపడనిదే, రాజకీయాధికారం పొందనిదే వారి సమస్యకు సమగ్రమైన పరిష్కారం దొరకదని అంబేద్కర్ ఆనాడే ప్రకటించారు. వారికి రాజ్యాధికారం వస్తే తప్ప ఈ అంటరానితనం, చిన్నచూపు చూడడం వేరుగా చూడడం వంటి సమస్యలు సమిసిపోతాయని భావించాడు. భారత జాతీయ కాంగ్రెస్ నడిపే జాతీయోద్యమంలో అంటరానితన నిర్మూలన కోసం గాంధీ కృషి చేస్తూ ఉంటే ఆ కృషికి కాంగ్రెస్ సభ్యులనుండి పూర్తిస్థాయిలో మద్దతు లభించనేలేదు. గాంధీజి వర్ణ వ్యవస్థను భారత సమాజం ప్రత్యేక లక్షణమని, ఎవరి కుల వృత్తిని వారు అనుసరించడం వల్ల ఎటువంటి పోటీలేని ఆర్థిక వ్యవస్థ భారత సమాజంలో ఉన్నదని సమర్థించాడు. ఆనాడే అంబేద్కర్‌ను ప్రధాని చేయాలన్న ఆలోచనకూడా గాంధీజీకి రాలేదు. ఇప్పటికైనా దళితులు ఐక్యత ప్రదర్శించాలి. అంబేద్కర్ పేరుతో చేసే రాజకీయాలను దునుమాడాలి. ఎన్నికల్లో ఐక్యత చాటాలి. తమను రాజకీయంగా వాడుకుంటున్న నేతల నిజస్వారూపాలను గుర్తించాలి. అప్పుడే అంబేద్కర్ మహాశయుడి ఆశయాలను సాధించగలం.

# రైతులను ఆదుకోలేని బీమా పథకాలు



ఎన్నికల్లో హామీలు ఇవ్వడం..గెలిచిన తరవాత నాలుక మడతేయడం నాయకులకు అలవాటుగా మారింది. రైతుల ఆదాయం రెండింతలు చేస్తామన్న మోడీ హామీ పదేళ్లయినా నెరవేరలేదు. నిజానికి దేశంలో పుష్కలంగా నీటివనరులు, సారవంతమైన భూములు ఉన్నా వాటిని సద్వినియోగం చేసుకునే ఇంజనీరింగ్ నైణ్యాలను పాలకులు ప్రదర్శించడం లేదు. నదీజలాలు సముద్రం పాలుకాకుండా...ఏటా వరదలతో అతలాకుతలం కాకుండా...ఆనకట్టలు కట్టాలన్న స్పృహలేకుండా పోతోంది. డబ్బుల కక్కుర్తితో కట్టిన కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులు పనికారాకుండా పోతున్నాయి. నదుల అనుసంధానం అన్న మాటే మోడీ ఎత్తడం లేదు. దేశంలో అన్నిరకాల పంటలకు అనువైన నేలలు ఉన్నా, సమగ్ర పంటల విధానం రావడం లేదు. దీంతో రైతులకు పంటలను పండించడం ఎంత కష్టంగా మారిందో..అమ్ముకోవడం అంతకుమించిన భారంగా మారుతోంది. పంటల కొనుగోళ్లు,బీమాల విషయంలో ప్రభుత్వాలు స్పష్టమైన జాతీయ విధానాల ను అవలంబించడం లేదు. దీంతో పంటలు చేతికి వచ్చినప్పుడు ధరలు లేక పోవడం..పంటలు నష్టపోయి నప్పుడు బీమా సొమ్ము అందక పోవడం షరామామూలుగా మారింది. ప్రధానంగా వాణిజ్యపంటల విషయంలో రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారు. దీనిని సవాల్‌గా తీసుకుని రైతులకు అండగా నిలవాల్సిన పాలకులు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నారు. ఇప్పటికీ దేశవ్యాప్తంగా సరైన బీమా విధానం లేదు. ఉన్నా రైతులకు అవగాహన లేదు. దీనిని జాతీయ విధానంగా తీసుకుని రవాల్సిన అవసరం ఉంది. ప్రధానంగా పంటలు నష్టపోతున్నరైతులకు సరైన బీమా సౌకర్యం అందడం లేదు. గ్రామాల వారీగా కాకుండా పంట వారీగా బీమా సౌకర్యం రావాల్సి ఉంది. వ్యవసాయం చుక్కాని లేని నావలా తయారవగా వాణిజ్య పంటల సాగు జూదాన్ని తలదన్నింది. మునుపటి ఏడాది మిర్చికి కాస్త రేటు పడటంతో ఖరీఫ్‌లో రైతులు అటు మళ్లారు. రికార్డు స్థాయిలో ఎపిలో లక్షల ఎకరాల్లో సాగు చేశారు. ఎకరానికి రూ.లక్ష పెట్టుబడి అయింది. కౌలు రైతులకైతే లక్షన్నర. పెట్టుబడులు పూర్తిగా నష్టపోయిన రైతులు న్యాయమైన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. గతంలో మిర్చికి తామర తెగులు పలు రాష్ట్రాల్లో వ్యాపించినందున జాతీయ విపత్తుగా ప్రకటించి సాయం చేయాల్సిన కేంద్రం చేతు లెత్తేసింది. రాష్ట్రం కేంద్రాన్ని నిలదీయకుండా లేఖలతో సరిపెట్టింది. వీరిద్దరి మధ్య రైతులు సమిధలవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వమైనా మిర్చి రైతులను ఆదుకుందా అంటే అదీ లేదు. అధ్యయన కమిటీల పేరుతో కాలక్షేపం చేసింది. అలాగే గతంలో వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు స్వల్ప విస్తీర్ణానికి పదో పరకో ఇచ్చి చేతులు దులిపేసుకుంది. ఎంత మందికి ఎంత మొత్తంలో ఎప్పటికి ఇన్సూరెన్స్ వస్తుందో పెద్ద పజిల్‌గామారింది. ఒక వైపు అంతుబట్టని తెగుళ్లు, వైరస్‌లు ఇంకో వైపు నకిలీ, కల్తీ విత్తనాల కారణంగా విపరీతంగా నష్ట పోతున్నారు. వీటిని తట్టుకోలేని రైతులు ఉసురు తీసుకుంటున్నారు. ఇలాంటి సందర్భాల్లో ఆదుకోవడానికి సమగ్ర పంటల బీమా ఉండాల్సిందే. రైతులు ఏ రకంగా పంటలు నష్టపోయినా అండగా ఉండేలా బీమా సౌకర్యం రావాల్సి ఉంది.పట్టెడన్నం పెట్టే రైతులు తమకు చిన్నబాధ వచ్చినా తట్టుకోలేని దైన్య స్థితిలో ఉన్నారు. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో పత్తి,మిర్చి పంటలతో పాటు,పసుసు రైతులు కూడా తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రధానంగా మిర్చి రైతులు తెగుళ్ల కారణంగా లక్షలాది రూపాయాల నష్టాన్ని మూటగట్టుకున్నారు. ఈ రెండు రాష్ట్రాల్లో సాగయ్యే రెండు ప్రధాన వాణిజ్య పంటలు మిరప, పత్తి రైతాంగం ఆసాంతం పెట్టిన పెట్టుబడులు కోల్పోయి ప్రభుత్వ పరిహారం కోసం ఎదురు చూస్తున్నారు. మిర్చికి ఇటీవల రికార్డు ధరలు పెరిగాయి. కానీ ధరలు పలికిన సమయానికి మిర్చి బాగా దెబ్బతింటోంది. ఎపిలో ఎప్పటి నష్టాలకు అప్పుడే పరిహారం అంటున్న సర్కారు మిర్చి, పత్తి విషయంలో నాన్చుడు దారి పట్టి రైతులను క్షోభకు గురి చేస్తోంది. తామర తెగులు సోకి మిర్చి, నకిలీ విత్తనాల వలన పత్తికి నష్టం వాటిల్లగా, ఈ నష్టాలకు ప్రభుత్వ పూచీ ఏమిటో ఇప్పటికైతే స్పష్టత లేదు. వివిధ కారణాలతో పంట నష్ట పోయిన రైతులకు తక్షణం పరిహారం అందించి ఆసరా కల్పించాల్సిన సర్కారే సాకులు చెప్పి పరిహాసం ఆడటం అమానవీయం. పరిహారంపై రైతులకు కనీసం భరోసా సైతం కల్పించకపోవడం అన్యాయం. ప్రభుత్వ తీరుపై ఆగ్రహించిన మిర్చి, పత్తి రైతులు రోడ్డెక్కుతున్నారు. పత్తి రైతుల గోడు చెప్పనలవి కాదు. నకిలీ, కల్తీ, నాసిరకం విత్తనాల వలన పంట నష్టపో యిన రైతులకు కంపెనీల నుండి పరిహారం ఇప్పించేందుకు 2011లో ప్రభుత్వం ఇచ్చిన జీవో పైనా ఇలాగే కంపెనీలు కోర్టుకెళ్లాయి. ఇక్కడా ప్రభుత్వ స్పందన లేదు. దాంతో ప్రభుత్వం కంపెనీలకు అనుకూలంగా ఉందనే భావన కలుగుతోంది. గతంలోనూ నకిలీ మిర్చి నారు, మిర్చి విత్తనాలతో రైతులు నష్టపోయారు. ఇంతా జరుగుతున్నా ఆర్‌బికెలు, గ్రామ సచివాలయాలు, ఇంటెలిజెన్స్, పోలీస్, వ్యవసాయ శాఖలు ఏం చేస్తున్నాయో తెలీదు. నాణ్యమైన వ్యవసాయ ఉత్పాదకాలు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. ఆ దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్యలు చేపట్టాలి. నష్టపోయిన మిర్చి, పత్తి రైతులను సత్వరం ఆదుకోవాలి. వారికి జాతీయస్థాయిలో పంటల బీమాను తీసుకుని రావాలి. అప్పుడే వారికి న్యాయం జరుగుతుంది. ఈ వైపుగా ఆలోచనలు చేసి సమగ్ర పంటల బీమా అమల్లోకి తీసుకుని రావాల్సి ఉంది. అలాగే నకిలీ విత్తనాలు అంటగట్టే వ్యాపారులపై కఠిన చర్యలకు అవకాశం ఉండాలి.

# ప్రజల ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం

### - ప్రధాన సమస్యలపై ఫోకస్ పెట్టని విపక్షం - మోడీ వికసిత భారత్ పేరుతో డంబాచారం

**న్యూఢిల్లీ:** వికసిత భారత్ పేరుతో ప్రకటనలు మార్మోగుతున్నాయి. ప్రజలకు ఎలా మేలు చేశారో మోడీ గ్యారెంటీలతో ప్రకటనలు గుప్పిస్తున్నారు. కానీ సామాన్యులకు మాత్రం ఏం మేలు జరిగిందో చెప్పడం లేదు. ఉచిత రేషన్ అంటున్నారు. కోట్లాది ఇళ్లు కట్టామని అంటున్నారు. ఇన్ని చేసినా ప్రజల జీవితాలు మాత్రం మారలేదు. కేంద్రప్రభుత్వం తీసుకుంటున్న ఆర్థిక విధానాలు సామాన్యులకు గుదిబండగా మారుతున్నాయి. వారి ఆర్థిక జీవనచిత్రం ఛిద్రం అవుతోంది. తాజాగా కేంద్ర ఆర్థికశాఖ తీసుకున్న నిర్ణయం సామాన్యులకు శరాఘాతంగా మారింది. ఈ విషయాలపై పార్లమెంటులో ఎక్కడా చర్చించడం లేదు. రాజకీయంగా తమకు లబ్ది చేకూర్చే విషయాలపై మాత్రమే విపక్షాలు గొంతెత్తుతున్నాయి. అందుకోసం పార్లమెంట్ సమావేశాలను స్తంభింప చేస్తున్నాయి. నిజానికి అంతకు మించిన సంక్షోభం ఇప్పుడు ప్రజలు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా పాన్ నంబర్‌తో ఆధార్ లింక్ చేయడం...వచ్చే ఆర్థిక సంవత్సరం జీవితబీమా మొత్తంపై టాక్స్ విధిస్తూ తీసుకున్న నిర్ణయాలు పేద,మధ్య తరగతి ప్రజలపై పెనుభారంగా మారబోతోంది. ఈ దొంగ దోపిడీ నిర్ణయాలను విపక్షాలు కనీసం గమనించినట్లుగా కూడా లేదు. ఇప్పటికే పాన్‌తో ఆధార్ లింక్ అయివుంటే ఫర్వాలేదు.. కానీ లింక్ చేయాల్సిందే. దీనికి కూడా ఐటి విభాగం ఒక్కో వ్యక్తికి వేయ రూపాయలు వసూలు చేస్తోంది. ఇక నెట్ సెంటర్లలోకి వెళ్లి లింక్ చేసుకోవాలంటే అదనంగా మరో 200 రూపాయలు కట్టాల్సి వస్తోంది. ఇది సామాన్యులపై ఎంతగా భారం పడుతుందో కేంద్ర పాలకులు గమనించడం లేదు. ప్రతి పనికీ ఆధార్, పాన్ అవసరం కావడంతో ప్రజలు తప్పనిసరిగా లింక్ చేసుకుం టున్నారు. ఇదికూడా కేంద్రానికి ఆదాయ వనరుగా మారింది. ఇలా లింక్ చేయడం వల్ల కేంద్రానికి కనీసంగా ఓ 40,50వేల కోట్ల ఆదాయం సమకూర బోతోంది. అలాగే లింక్ చేయకుంటే 50వేలకు పైగా లావాదేవీలపై పదివేల వరకు పెనాల్టీ కట్టాల్సి వస్తుంది. ఇది ప్రజల్లోకి పెద్దగా వెళ్లడంలేదు. దీనిని వెంటనే ప్రజలు గమనించి ముందుకు వెళితే మంచిది. ఇకపోతే ప్రజలు పైసాపైసా పొదుపు చేసుకుని కట్టే జీవితబీమా పాలసీపైనా ఇప్పటికే జీఎస్టీ వసూలు చేస్తున్నారు. హెల్త్ పాలసీలపైనా జీఎస్టీ పేరుతో దండుకుంటున్నారు. గత ఏప్రిల్ నుంచి ఇది అమల్లోకి వచ్చింది. ఎవరైనా కూడా కొత్తగా జీవితబీమా చేయదల్చుకుంటే... పాలసీ మెచ్యూరిటీ అయిన తరవాత వచ్చే రాబడిపైనా పన్ను విధించబోతున్నారు. ఇది కనీసం 6శాతంగా ఉండబోతోంది. మోడీ ప్రభుత్వం ఇలా ప్రజలను వేపుకుతింటున్న తీరును ప్రజలు గమనించాలి. ఇప్పటికే గ్యాస్ సిలిండర్ ధరలు మోత మోగిస్తున్నాయి. అయితే తెలివిగా ఎన్నికల ముందు వంద రూపాయలు తగ్గించారు. పెట్రోధరలు మంటపెడుతున్నాయి. పెద్దనోట్ల రద్దు మొదలు జీఎస్‌టీ వరకు ప్రజల జీవితాలను మోడీ ఆర్థిక విధానాలు అస్తవ్యస్తం చేస్తున్నాయి. ఢిల్లీలో కూర్చుని తీసుకుంటున్న నిర్ణయాల కారణంగా సామాన్యులు అతలాకుతలం అవుతు న్నారు. అచ్ఛేదిన్‌కు నిర్వచం లేకుండా పోయింది. కేవలం కొందరి స్వార్థం కోసం, కొందరి ప్రయోజనాల కోసం 90శాతం భారతీయులు ఇబ్బందులు పడాల్సిన దుర్భర పరిస్థితులు దేశంలో నెలకొన్నాయి. అయినా తమేదో ఘనకార్యం చేస్తున్న ట్లుగా బిజెపి పాలకులు బాకాలు ఊదుతు న్నారు. కాంగ్రెస్ కూడా ఇలాంటి సమస్యలపై ఫోకస్ చేయడం లేదు. వారు కూడా ఓట్ల కోసం నగదు బదిలీ పథకాలనే నమ్ముకున్నారు. మహిళలకు ఏటా లక్ష వరకు ఖాతాల్లో వేస్తామని ప్రకటించారు. ఇప్పటికే జీఎస్టీ భయాలు వెన్నాడు తున్నా వాటిని సవరించి ఆదుకుంటామన్న ఒక్కమాట కూడా ప్రభుత్వం నుంచి రావడం లేదు. దీంతో ప్రజలకు ఈ ప్రభుత్వం భరోసగా లేదన్న విషయం అర్థం అవుతోంది. విపక్షాలు కూడా సమస్యలను చర్చించడానికి పార్లమెంట్‌లో అవకాశాలు వచ్చినా వదులుకుని, గొడవలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. సమస్యను సమస్యగా చర్చించడంలో కాంగ్రెస్, కమ్యూనిస్టులు పూర్తిగా విఫలమయ్యారు. పార్లమెం టులో సమస్యలను ప్రస్తావించడం కన్నా గొడవ చేసి వాయిదా వేయించడంలోనే గత పదదేళ్ల కాలం గడిపారు.

# పౌల్ట్రీ పరిశ్రమలో నష్టాలే ఎక్కువ

**- ధరలు పెరుగుతున్నా నష్టాలే అధికం**
**- పరిశ్రమల యజమానుల ఆవేదన**



**విజయవాడ:**కరోనా దెబ్బతో తొలినాళ్లలో పౌల్ట్రీ పరిశ్రమ విలవిల్లాడుతోంది. చికెన్ అమ్మకాలు తగ్గాయి. పలు ప్రాంతాల్లో అయితే ఏకంగా కోళ్లను బొందపెట్టారు. అమ్ముకోలేక, కోళ్లను సాకలేక రైతులు నానాయాతన పడ్డారు. చికెన్ కిలో ధర 50కి పడిపోయింది. కానీ ఇప్పుడు మళ్లీ ధరలు పెరిగాయి. కిలో 300కుచేరువలోకి వచ్చింది. దీనికితోడు ఎండాకాలం కావడంతో మరింతగా ధరలుపెరిగే అవకాశం ఉంది. అయినా నష్టాలు తప్పడం లేదని పౌల్ట్రీరైతులు ఆందోళన చెందుతున్నారు. గత రెండేళ్లలో కరోనా దెబ్బకు అన్ని రంగాల్లో మాంద్యం నెలకొంది. మార్కెట్లు కుప్పకూలాయి. బంగారం ధరలు అందుకోలేనంతగా పెరుగుతున్నాయి. ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నవారికి ప్రభుత్వం పారిశ్రామిక రాయితీలు ఇస్తూ వస్తోంది. కానీ ధరలతో దెబ్బతింటున్న సామాన్యులకు మాత్రం ఊరట దక్కడం లేదు. రాష్ట్రంలో పౌల్ట్రీరంగం దాదాపు 25 లక్షల మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్నది. కోళ్లు, గుడ్లు మంచి ప్రొటీన్ అని, ఎలాంటి అనుమానాలు లేకుండా తినాలని.. వస్తున్నప్రచారం నేపథ్యంలో ఇప్పుడిప్పుడే పౌల్ట్రీ పరిశ్రమ మళ్లీ పుంఉకుంటోంది. కరోనా కారణంగా పౌల్ట్రీ రంగం కుదలేయ్యింది. మనిషి ప్రాణాలతో చెలగాటమాడుతున్న మాయదారి మహమ్మారి కరోనా.. అన్నిరంగాలను దెబ్బేసింది. దీనికి తోడు వేసవిలో సాధారణంగా వచ్చే వైరస్‌తో కోళ్లు చనిపోతుండడం కూడా పరిశ్రమకు శాపంగా మారింది. బర్డ్ ఫ్లూ వచ్చినపుడు ఎలాంటి పరిస్థితి ఉందో కరోనా కారణంగా పరిస్థితి ఘోరంగా ఉంది. కేవలం అపోహల వల్లే పరిశ్రమ దారుణంగా దెబ్బతింది. బర్డ్‌ఫ్లూ సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి పావలా వడ్డీకి రుణాలు ఇప్పించాయి. ఇప్పుడు కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఆదుకోకపోతే పౌల్ట్రీ రంగం నామరూపాల్లేకుండా పోతుంది. దీనిపై ఆధారపడ్డ అనేక అనుబంధ పరిశ్రమలూ దెబ్బతింటాయి. దీని నుంచి గట్టెక్కకపోతే ఈ రంగంపై ఆదారపడి జీవిస్తున్న లక్షలాదిమందికి ఉపాధి దెబ్బతినే ప్రమాదం ఉంది.

# దేశ సమస్యలపై స్పష్టమైన హామీ ఏదీ ?

దేశంలో మళ్లీ తమదే అధికారం అని బిజెపి ఘంటాపథంగా చెబుతోంది. ఎన్‌డిఎ 400 సీట్లు సాధిస్తుందన్న ధీమాలో ఉంది. కాంగ్రెస్ తమకు పోటీ కాదని, ఇండియా కూటమికి ప్రజల అండలేదని ప్రచారం చేసు కుంటోంది. ఈ క్రమంలో బిజెపి పదేళ్ల పాలనను గీటురాయిగా తీసుకుంటే..అనేక విషయాలు చర్చించాల్సి ఉంటుంది. ప్రధానంగా పెట్రో, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయి. జిఎస్టీ పేరుతో ప్రజల నడ్డి విరుస్తు న్నారు. నోట్ల రద్దు కారణంగా సామాన్యులు పడ్డ ఇక్కట్లు అన్నీఇన్నీ కావు. నిరుద్యోగం చెప్పడానికి లేదు. ఉద్యోగాల కల్పన, ఉద్యోగాల భర్తీ, ఉపాధి అవకాశాలు అసలు లేకుండా పోయాయి. యువత సర్టిఫికెట్లు పట్టుకుని విదేశాలకు చెక్కేస్తున్నారు. ఈ దేశంలో బతకలేమని కూలీలు గల్ఫ్ దేశాలకు వెళు తున్నారు. రైతులకు మద్దతు ధరలు దక్కడం లేదు. బియ్యం ధరలు అమాంతంగా పెరిగాయి. ఉప్పులు,పప్పులు మొదలు నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగాయి. గృహసంబంధ సిమెంట్, ఇసుక, ఇనుము తదితర వస్తువుల ధరలు విపరీతంగా పెంచేస్తున్నారు. సామాన్యులు ఇల్లు కొనుక్కుని బతికే అవకాశం లేకుండా చేశారు. కేవలం ప్రభుత్వం కట్టించే ఇళ్లపై ఆధారపడేలా చేస్తున్నారు. ఇదంతా కూడా అభివృద్దికి చిహ్నమా అన్నది చర్చించాలి. ప్రధాని మోడీ చెబుతున్న వికసిత్ భారత్‌కు ఇదంతా నిదర్శనంగా చూడాలి. బేటీపడావో..బేటీ బచావో నినాదంగా మారింది. అమ్మాయిలు చదువుకునే పరిస్థితి లేదు. కనీసం బాలికా విద్యకు అవసరమైన రుణాలకు కూడా వెసలుబాటు లేదు. ఈ క్రమంలో బిజెపి ప్రకటించిన మేనిఫెస్టోలో ఈ అంశాలేవీ చర్చించలేదు. సరికదా స్పృశించలేదు. దేశంలో రైతులు కీలకమైన ఓటు బ్యాంకుగా ఉన్నారు. దీంతో ఈ వర్గాన్ని ఆకట్టుకునేందుకు రెండు పార్టీలు ప్రయత్నించాయి. వ్యవసాయాన్ని సాంకేతికతను జోడించడంతో పాటు.. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనను బలోపేతం చేస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. కనీస మద్దతు ధరపెంచుతామని తెలిపింది. స్వామినాథన్ కమిషన్ సిఫార్సు చేసిన విధంగా చట్టబద్ధత కల్పిస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో తెలిపింది. వ్యవసాయ ఫైనాన్స్‌పై శాశ్వత కమిషన్ ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చింది. నిజానికి వ్యవసాయ రంగం అతిపెద్ద పరిశ్రమగా పాలకులు గుర్తించడం లేదు. దీనిని గుర్తించి అనుబంధ పరిశ్రమలు చేపడితే దేశంలో సగం నిరుద్యోగం పోతుంది. అలాగే దేశీయంగా పంటలకు ప్రాధాన్యం పెరుగుతుంది. కానీ రెండు పార్టీలు ఈ రంగంపై పెద్దగా విశ్లేషణ చేయడం లేదు. మహిళా సాధికారత సాధించే దిశగా గ్రామీణ మహిళలను లక్షాదికారులు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపింది. అలాగే మహిళల ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తామని బీజేపీ మేనిఫెస్టోలో తెలిపింది.మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి పేదింటి మహిళకు షరతులు లేకుండా ఏడాదికి లక్ష రూపాయిలు నేరుగా ఖాతాల్లో జమచేస్తామని తెలిపింది. 2025 నుంచి మహిళలకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 50శాతం రిజర్వేషన్లు. ప్రతి జిల్లాలో కనీసం ఒక సావిత్రీబాయి పూలే హాస్టల్‌తో వర్కింగ్ ఉమెన్ హాస్టళ్ల సంఖ్యను రెట్టింపు చేస్తామని తెలిపింది. సార్వత్రిక ఆరోగ్య సంరక్షణ కోసం రూ. 25 లక్షల వరకు నగదు రహిత ఆరోగ్య సేవలు పొందే విధంగా బీమా పథకం అమలు, పబ్లిక్ హెల్త్ సెంటర్లలో అన్ని పరీక్షలు, మందులు ఉచితంగా అందిస్తామిన కాంగ్రెస్ తెలిపింది. . ఇలాగే వెళితే దేశంలో సామాన్యులు, పేదలు, మధ్యతరగతి వాళ్లు బతకడం కష్టం కాగలదు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు కావడం లేదు. పేదలు మరింత పేదలుగా, ధనవంతులు మరింత ధనవంతులుగా మారేలా ప్రభుత్వ విధానాలు ఉంటున్నాయి. దేశంలో సార్వత్రిక ఎన్నికలకు రంగం సిద్ధమైంది. ఈనెల 19న తొలివిడత పోలింగ్ జరగనుంది. ఏడు విడతల్లో ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసింది. గెలుపు కోసం రాజకీయ పార్టీలు వ్యూహాలను సిద్ధం చేశాయి. ముందు ప్రజలను ఆకర్షించేందుకు మేనిఫెస్టోలతో అన్ని పార్టీలు సిద్ధం అయ్యాయి. ఇప్పటికే కాంగ్రెస్, బీజేపీలు తమ మేనిఫెస్టోలను విడుదల చేశాయి. వాటిని ప్రజల్లోకి తీసుకెళ్తున్నాయి. తమను గెలిపిస్తే ఏం చేస్తామో ప్రజలకు వివరిస్తున్నారు. కాంగ్రెస్ 'న్యాయ్ పత్ర్ ' పేరుతో బీజేపీ 'సంకల్ప్ పత్ర్' పేరుతో ఎన్నికల ప్రణాళికను విడుదల చేశాయి. లోక్‌సభ ఎన్నికలకు ముందు, కాంగ్రెస్, బీజేపీ తమ తమ మేనిఫెస్టోలను విడుదల చేశాయి. మోదీ గ్యారెంటీ క్యాప్షన్‌తో బీజేపీ సంకల్ప్ పత్ర్ విడుదల చేయగా.. మహిళలు, యువత, నిరుపేదలు, రైతులు సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ న్యాయ పత్ర్‌ను రూపొందించింది. ఓ రకంగా చెప్పాలంటే రెండు పార్టీలు యువతను ఆకర్షించే ప్రయత్నం చేశాయి. ఎందుకంటే యువ ఓటర్ల సంఖ్య దేశంలో గణనీయంగా పెరిగింది. బీజేపీ తన మేనిఫెస్టోలో పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా చట్టాలు చేస్తామని హామీ ఇచ్చింది. ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను సత్వరమే భర్తీ చేశామని, స్టార్టప్‌లను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపింది. కానీ పదేళ్ల పాలనా కాలంలో ఉద్యోగాల కల్పన అన్నది లేకుండా పోయింది. ప్రచారాడంబరం తప్ప ఉద్యోగాలు లేక యువత రోడ్డున పడుతోంది. ఉన్నత చదువులు చదివినా కొలువులు కానరావడం లేదు. దేశాన్ని గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా మార్చి ఉపాధి అవకాశాలు పెంచుతామని బిజెపి మరోమారు యువతను మోసం చేసే ప్రయత్నం చేసింది. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు మద్దతుగా ముద్ర రుణాల పరిమితిని పెంచుతామని కూడా పేర్కొంది. కానీ ప్రభుత్వ ఉద్యోగాల కల్పనపై స్పష్టమైన హామీని ప్రకటించలేదు. అయితే ఇందుకు భిన్నంగా నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి యువ న్యాయ్ కార్యక్రమం అమలు చేస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో తెలిపింది. డిప్లొమా, గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన 25 ఏళ్లలోపు యువకుల కోసం రైట్ టు అప్రెంటీస్‌షిప్ చట్టం తీసుకొస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ విభాగాల్లో 30 లక్షల ఖాళీలను భర్తీ చేస్తామిన తెలిపింది. అధికారంలో ఉన్న బిజెపి మాత్రం ప్రభుత్వ ఖాళీల భర్తీకి ముందుకు రాలేదు. ఇకపోతే సీనియర్ సిటిజన్ల కోసం రెండు పార్టీలు తమ మేనిఫెస్టోలో వివిధ హామీలు ఇచ్చాయి. 70 ఏళ్లు పైబడిన వారికి ఆయుష్మాన్ భారత్ పథకం కింద వైద్య సేవలు అందిస్తామని తెలిపింది. తీర్థయాత్రలు చేపట్టే సీనియర్ సిటిజన్లకు రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపింది. దివ్యాంగుల హక్కుల చట్టం 2016ను కఠినంగా అమలు చేస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో పేర్కొంది. సీనియర్ సిటిజన్లు, వితంతువులు, దివ్యాంగులకు జాతీయ సామాజిక సహాయ కార్యక్రమం కింద పెన్షన్‌ను వెయ్యి రూపాయిలకు పెంచుతామని చెప్పింది. సీనియర్ సిటిజన్లకు ప్రజా రవాణాలో ప్రయాణ రాయితీలను పునరుద్దరిస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో పేర్కొంది. రెండు పార్టీలు అన్నివర్గాలను ఆకట్టుకునే విధంగా తమ మేనిఫెస్టోలో పథకాలను పొందుపర్చాయి. కానీ సమస్యలను పరిష్కరించే చిత్తశుద్ధి ఈ రెండు పార్టీలకు లేదని గతంలో వీరి పాలనా కాలం తీరు చూస్తే అర్థం చేసుకోవచ్చు

# అవినీతిపై చర్యలకు ఉపక్రమించాలి

విపక్ష బిఆర్ఎస్ తాను చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు నానా తంటాలు పడుతోంది. గతంలో చేసిన తప్పులు ఒక్కొక్కటిగా బయటపడడంతో ఎదురుదాడి మంత్రం ప్రయోగిస్తోంది. తామంతా సుద్దపూసలం అన్నట్లుగా కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావులు పాడిందే పాటగా పాడుతున్నారు. ఓ వైపు దర్యాప్తు సంస్థలు ఒక్కో అవినీతి పుట్టను తవ్వి పెడుతున్నారు. ఫోన్ ట్యాపింగ్, ప్రాజెక్ట్ల కుంభకోణాలు,అవినీతి, ధరణి ఇలా ఒక్కటేమిటి అనేక రకాలుగా అవినీతి చెదను గుర్తించారు. పదేళ్లలో వందేళ్ల విధ్వంసం జరిగిందని సిఎం రేవంత్ కూడా పత్రికా ముఖంగా ప్రకటిస్తున్నారు. అయినా సిగ్గూఎగ్గూ లేకుండా ఎదురుదాడే మంత్రం అన్నట్లుగా బిఆర్ఎస్ నేతల వ్యవహారం ఉంది. నిజానికి ఇంతటి విధ్వంసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కూడా జరగలేదు. గతంలో కరెంట్, మంచినీళ్లు, సాగునీటి ఆందోళనలను పత్రికల్లో రాకుండా, సోషల్ మీడియాలో రాకుండా మేనేజ్ చేసిన ఘనులు వీరు. ఏదైనా వార్త వస్తే విలేకర్లపై కేసులు పెట్టారు. తెలంగాణ రెండో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు నిర్వహిస్తున్న వేళ సిఎం పదవి కత్తిమీద సాము లాంటిదే. ఈ క్రమంలో అందరినీ కలుపుకుని అవినీతికి పాల్పడ్డ చెదపురుగులను ఏరిపారేయాల్సిందే. అలాగే రాజకీయంగా వారిని ఎండగట్టాల్సిందే. ప్రజలు నేరుగా బాధితులు కనుక ..ఈ విషయంలో ప్రజా మద్దతు రేవంత్కు దక్కుతుంది. ఇప్పటికీ విపక్ష బిఆర్ఎస్ చేస్తున్న గోలను ప్రజలు పెద్దగా పట్టించుకోవడం లేదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో సమతుల్యతను పాటిస్తూ..కెసిఆర్ అవినీతి పాలనను ఎండగడుతూనే ముందుకు సాగాలి. ప్రజాప్రభుత్వమన్న పేరు వచ్చేందుకు కృషి చేయాలి. అలాగే రేవంత్ కూడా త్రివిక్రముడిగా ముందుకు సాగాలి. ఇటు అంతర్గత శతృవులను, అటు బాహ్య శతృవులను ఎదుర్కోవాలి. ప్రధానంగా బిఆర్ఎస్, బిజెపిలను కూడా ఎదుర్కొనేలా శక్తి సమకూర్చుకోవాల్సి ఉంటుంది. ఈ ఎన్ఇనకలు ఇందుకు అతిపెద్ద పరీక్ష పెట్టబోతు న్నాయి. ఎందుకంటే బిఆర్ఎస్, బిజెపి లోపాయకారి ఒప్పందం చేసుకున్నాయని స్వయంగా సిఎం ఆరోపిస్తున్న నేపథ్యంలో అందుకు అనుగుణం గా ముందుకు సాగాల్సి ఉంటుంది. ఇంటాబయట విమర్శలను ఎదుర్కొంటూ ముందుకు సాగాలి. కఠినంగా వ్యవహరించడం కూడా అలవర్చు కోవాలి. నిర్ణయాలు తీసుకోవడంలో నిక్కచ్చిగా వ్యవహరించాలి. ఎన్నికల హామీలను అమలు చేసేలా వ్యూహాలను అమలు చేసుకోవాలి. అటు బిజెపిని, ఇటు బిఆర్ఎస్ను ఢీకొనే ధైర్యసాహసాలు ప్రదర్శించారు. ప్రధానంగా కెసిఆర్ను ధైర్యంగా విమర్శిస్తూ.. అవినీతి కేసులను బట్టబయలు చేస్తూ ముందుకు సాగడం ఆషామాషీ వ్యవహారం కాదు. ఈ క్రమంలో కాంగ్రెస్ నేతలు ఈ విషయం గుర్తించి మసలుకోవాలి. ఎందుకంటే కాంగ్రెస్ ఓ జాతీయ పార్టీ. జాతీయ పార్టీలో పెత్తనం రకరకాలుగా ఉంటుంది. కాంగ్రెస్లో స్వేచ్ఛగా బాధ్యతలు నిర్వహించే అవకాశం రానీయరు. అయినా కెసిఆర్ను, బిఆర్ఎస్ను ఢీకొని గట్టిగా ఎదురొడ్డి నిలిచేలా పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో సత్తా చాటితే రేవంత్ మరింత బలోపేతం అవుతారు. సీనియర్లు కావచ్చు..జూనియర్లు కావచ్చు...పార్టీ, ప్రభుత్వ ప్రతిష్ట పెరేందుకు అవసరమైన మేరకు మాత్రమే నడుచుకుంటే తప్ప ముమ్ముందు కాంగ్రెస్ మరిన్ని విజయాలు సాధించలేదు. సహజంగానే బీఆర్ఎస్ పాలనకు.. కాంగ్రెస్ పార్టీ పాలనకు తేడా ఉంటుంది. బీఆర్ఎస్ ప్రాంతీయ పార్టీ కావడం వల్ల అక్కడ పార్టీ చీఫ్ కేసీఆర్ చెప్పిందే వేదం.. చేసిందే చట్టం. ఆయన ఎవరి మాటా వినాల్సిన పని లేకుండా నిరంకుశంగా పదేళ్లు పాలించారు. పదేళ్లలో ఏం చేశారో ఇప్పుడు చూస్తున్నాం. కరువు వచ్చిందంటే కాంగ్రెస్ తెచ్చిందని బుర్రలేని మాటలు మాట్లాడుతున్నారు. ఇది రైతులు కూడా అర్థం చేసుకోగలరు. కేసీఆర్కు హైకమాండ్ అంటూ ఎవరూ లేరు. ఆయనే హైకమాండ్. అందుకే తన మాటే శాసనం అన్న రీతిలో సాగారు. అనేక అవకతవకలను వెలికితీస్తున్న క్రమంలో ఇక్కడే సిఎంగా రేవంత్ కొంత కఠినంగానే ఉండాలి. ప్రజలకు ఇచ్చిన హామీలు, చేయాల్సిన పనులు లక్ష్యంగానే ముందుకు సాగాలి. వ్యక్తిగత వ్యవహారాలకు ప్రాధాన్యం ఇవ్వరాదు. పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించాలంటే వేగంగా దూసుకు పోవాలి. ప్రజల్లో పాలనపట్ల నమ్మకం కలిగించాలి. మంత్రులు కావచ్చు.. లేదా ఎమ్మెల్యేలు కావచ్చు ప్రజాభీష్టం మేరకు నడుచుకోవాలి. ఈ క్రమంలో బిఆర్ఎస్ అవినీతిని ఎండగడుతూనే ప్రజల సంక్షేమం కోరి ముందుకు సాగాలి. పనుల్లో వేగం పెంచాలి. ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేస్తూనే ఇవ్వని అనేకానేక పనులకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిష్కరించే ప్రయత్నాలు చేయాలి. సాగు,తాగునీటి రంగాలను చక్కదిద్దే ప్రయత్నాలను ముమ్మరం చేయాలి. ఎన్నికలయ్యాక వేగంగా ప్రజల్లో సమస్యలపై పరిష్కారానికి చర్యలకు పూనుకోవాలి. వచ్చే వర్షాకాలం నాటికి నీటి నిల్వలు పెంచడం, సాగునీటి రంగాన్ని ఆధునీక రించడం వంటి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. కెసిఆర్ అండ్ కో చేస్తున్న ఆరోపణలను గట్టిగా తిప్పి కొడుతూనే..వారి అవినీతిపై వేగంగా చర్యలకు ఉపక్రమించాలి. కేవలం ఆరోపణలతో కాలక్షేపం చేస్తే ప్రజలు కూడా నమ్మరు. చేసిన ఆరోపనలను నిరూపించగలగాలి. అప్పుడే ప్రజల్లో బలమైన నమ్మకం ఏర్పడుతుంది.

# వేసవిలో మళ్లీ మొదలైన ప్రైవేట్ టీచర్ల వెట్టి



**హైదరాబాద్:** రాష్ట్రంలో ప్రైవేట్ రంగంలో విద్యారంగ పటిష్టతకు పాటుపడుతూ సామాజిక సేవ చేస్తున్న ప్రైవేట్ టీచర్లను కార్మికులుగా గుర్తించి వారికి పెన్షన్,పిఎఫ్ తదితర సౌకర్యాలు కల్పించాలని, వారిని కార్మికులగా గుర్తించాలని ప్రైవేట్ పాఠశాలల టీచర్ల యూనియన్ అధ్యక్షుడు షేక్ షబ్బీర్ అలీ అన్నారు. ఇప్పుటు ప్రైవేట్ టీచర్లు అనేక వృత్తిగతమైన ఇబ్బందులు ఎదుర్కొటున్నారని అన్నారు. ఈ క్రమంలో మళ్లీ విద్యావ్యాపారం మొదలయ్యిందన్నారు. పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దే పెద్ద బాధ్యతను మోస్తున్న ప్రైవేట్ టీచర్లు అంతకుమించిన సమస్యలనూ భరిస్తున్నారు. పనిగంటలు పెంచి, ఇతర పనులను కూడా విధుల్లో చేర్చి ప్రైవేట్ టీచర్లను తీవ్ర ఇబ్బందు లకు గురిచేస్తున్నారు. ముఖ్యంగా వేసవిసెలవుల్లోనూ విధులు నిర్వహించాలని యాజమాన్యాలు హుకూం జారీ చేస్తున్న తీరు తమను వెట్టి కార్మికులుగా చేస్తోందని అన్నారు. టీచర్లనే సేల్స్ మ్యాన్లను చేస్తూ ఇంటింటికి తిరిగి విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. ప్రైవేట్ టీచర్లకు నిబంధనల ప్రకారం ఇవ్వాల్సిన సెలవుల్లోనూ వివక్ష చూపుతున్నాయి వేసవి సెలవులను సైతం యాజమాన్యాలు సరిగా ఇవ్వకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. వేసవి సెలవుల్లో విద్యార్థుల అడ్మిషన్లు పెంచే పనిని కూడా టీచర్లకే అప్పజెప్పడం దారుణం అన్నారు. వేసవిలో జీతాలుకూడా ఇవ్వడం లేదన్నారు. ధైర్యం చేసి ఏ టీచరైనా ప్రశ్నిస్తే ప్రైవేట్ అంటే ఇలానే ఉంటుందని, ఉంటే ఉండండి లేకుంటే వెళ్లిపోండని హుకూం జారీ చేస్తున్నాయని అన్నారు. ప్రైవేట్ టీచర్లు తెలంగాణ రాష్ట్రంలో 3 లక్షల మందికి పైగా ఉన్నారని దాదాపు తెలంగాణలోని 90 శాతం మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత వీరిపై ఉందన్నారు. ఉద్యోగం ఉండాలంటే ఇవన్నీ చేయాలని యాజమాన్యాలు ఆదేశాలు జారీ చేస్తున్నాయి. దీంతో తప్పని పరిస్థితిలో ప్రైవేట్ టీచర్లు అన్ని పనులు చేయాల్సి వస్తుందన్నారు. ప్రైవేట్ టీచర్ల ఉద్యోగ భద్రత గాలిలో దీపం లాంటిదని, ఎప్పుడు ఉంటుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఉందన్నారు. ఊడిగం చేస్తున్న ఉద్యోగభద్రత లేదన్నారు. దీంతో అభద్రతా భావంతో ప్రైవేట్ టీచర్ కొట్టుమిట్టాడుతున్నాడు. అసలే అర కొర జీతాలు ఇస్తూ, మరోవైపు అన్ని పనులు నెత్తిన వేస్తూ ఎదురు చెప్పితే ఉద్యోగాలు ఉండవని యాజమాన్యాలు బ్లాక్మేల్ చేస్తున్నాయని పలువురు ప్రైవేట్ టీచర్లు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠాలు చెబుతూ, ఇతర రాత పనులు చేస్తూ క్లర్క్గా, విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు క్యాన్వాసింగ్ కూడా చేస్తూ ప్రచారకర్తలుగా పనులు నిర్వహిస్తున్నారు. దీంతో పనుల ఒత్తిడిలో అసలు పని బోధన చేయలేక పోతున్నామని ప్రైవేట్ టీచర్లు వాపోతున్నారు. వేల రూపాయలను విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వివిధ ఫీజుల పేరుతో యాజమాన్యాలు వసూళ్లు చేస్తూ ఖజానా నింపుకుంటున్నాయి. పాఠశాల ఆస్తులను పెంచుకుంటున్నాయి. కాని అటు విద్యార్థులకు, ఇటు ఉపాధ్యాయులకు సరైన సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. తమ సమస్యలను గతంలో అనేకసందర్భాల్లో అధికారులకు, మంత్రులకు వివరించినా పట్టించుకోవడం లేదన్నారు. ముఖ్యంగా మహిళా టీచర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాల సాధారణ సమయాలతో పాటు ప్రత్యేక తరగతుల పేరుతో గంటల కొద్దీ క్లాసులు ఏర్పాటు చేయడంతో మహిళా ఉపాధ్యాయులు శారీరక సమస్యలకు గురవుతున్నారు. పి.ఎఫ్, వైద్య, ఇతర సదుపాయాల నిమిత్తం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. తమ సమస్యలపై ఆయన సానుకూలంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చిన అమలు కావడం లేదని అన్నారు.

# విమర్శలకూ ఓ హద్దుండాలి !





దొంగే దొంగా..దొంగా అన్నట్లుగా ఇప్పుడు బిఆర్ఎస్ తెలంగాణలో విమర్శలు చేయడంలో ముందు వరసలో నిలిచింది. పథకం ఏదైనా దానిపై విమర్శలు చేయడం మొదలు పెట్టింది. తెలంగాణను దోచుకున్న ఓ కుటుంబ సభ్యులు ఇప్పుడు అధికారం దక్కక పోవడంతో వచ్చిన ఉక్కపోతను భరించలేకపోతున్నారు. ఈ ప్రభుత్వంపై అప్పుడే వ్యతిరేకత వచ్చిందని నంగనాచి కబుర్లు చెబుతున్నారు. పదేళ్లపాటు ప్రజలపై స్వారీ చేసి, వారిని అణచివేసి, తెలంగాణ ఆకాంక్షలను తుంగలో తొక్కి, పెద్దమనుషులుగా చెలామణి అయిన వారే ఇప్పుడు...అధికారలేమితో ఆయాసపడుతున్నారు. కాళేశ్వరంపై కేంద్రం ఓ కమిటీని అధ్యయనం కోసం ఏర్పాటు చేసింది. ప్రాజెక్ట్ సమర్థతపై అధ్యయనం చేయనుంది. ఇదంతా కూడా రాష్ట్ర అభ్యర్థన మేరకు నిర్ణయం తీసుకున్నారు. అలాగే కాళేశ్వరంపై హైకోర్టులో జ్యుడిషియల్ విచారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం పిటిషన్ వేసింది. ఇవన్నీ తెలిసి కూడా బిఆర్ఎస్ యాగీ చేస్తోంది. కానీ ప్రధాని మోడీ కూడా పరిస్థితి, నిజాలు తెలిసికూడా విమర్శలు చేయడం ఆయన పదవికి హుందాగా లేదనే చెప్పాలి. 'కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందన్న కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఏం చేస్తోందని అంటూ ఆదిలాబాద్ వేదికగా చేసిన విమర్శలు ప్రధాని మోడీ అవగాహనా రాహిత్యాన్ని బయటపెట్టాయి. కాళేశ్వరం అవినీతిపై విచారణ చేయాల్సి ఉండగా.. తొక్కిపెట్టేందుకు చూస్తోందని చెప్పడం ద్వారా పచ్చి అబద్దాలు వల్లించారు. బీఆర్ఎస్తో కుమ్మక్కు అవుతోందని,కాళేశ్వరంలో జరిగిన అవినీతిపై మీరు తిన్నారంటే మీరు తిన్నారంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు ఒకరిపై మరొకరు ఆరోపణలు గుప్పించుకుంటున్నారని చేసిన వ్యాఖ్యలు సత్యదూరం కాక మరోటి కాదు. ఎందుకంటే కాళేశ్వరంలో జరిగిన అవినీతే కాదు...అక్రమ, నాసిరకం కట్టడం పై కాంగ్రెస్ అధికారం చేపట్టిన వెంటనే చర్యలకు పూనుకుంది.కానీ కేంద్రం ఈ విషయంలో కెసిఆర్ను వెనకేసుకుంటూ వచ్చింది. అవినీతీ కేసుల్లో రక్షణ ఇచ్చింది. ఇక్కడ కెసిఆర్, అక్కడ జగన్లను అవినీతి కేసుల్లో రక్షిస్తూ మోడీ మాట్లాడడం గురివింద సామెతను గుర్తు చేస్తోంది. నిజానికి బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదు. ఇది పదేపదే మోడీ ప్రస్తావించారు. మరి తీసుకున్న చర్యలు ఏమైనా ఉన్నాయంటే శూన్యం. ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో కూడా ఏమీ జరగదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించడం ద్వారా తన హోదాను తక్కువ చేసుకున్నారు. బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేసిన ప్రధాని తెలంగాణకు చేసిన మేలేంటో చెప్పివుంటే బాగుండేది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండూ ఒకటేనని ఆరోపించే ముందు నిజాలు తెలుసుకుంటే మంచిది. రాజకీయ విమర్శలు చేసేముందు తమ హోదాను గుర్తు పెట్టుకుంటే మంచిది. నిజానికి నీళ్లు నిధులు, నియామకాల నినాదంతో ఎన్నో ఉద్యమాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం 2014లో ఏర్పాటయింది. దాదాపు దశాబ్దంపాటు ఏలిన కల్వకుంట్ల కుటుంబం తెలంగాణను నిలువునా మోసం చేసింది. ప్రాజెక్టుల పేరుతో అప్పనంగా దోచేసుకున్నారు. ఉమ్మడి ఎపిలో అదే నినాదాన్ని ఎన్నికల ఆయుధంగా మలుచుకొని మరికొన్ని ఆకర్షణీయమైన హామీలతో నాటి తెలంగాణ రాష్ట్ర సమితి అధికారంలోకి వచ్చింది. తెలంగాణ సమాజం నూతనంగా ఏర్పడ్డ రాష్ట్రం నుండి, మరీ ముఖ్యంగా ఉద్యమాల నుంచి ఉద్భవించిన కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణను అద్భుతంగా పునర్నిర్మిస్తుందని అందరూ ఆశించారు. కానీ అప్పులు చేసి ప్రజలను వంచించారని తేలింది. అభివృద్ధి కోసమే అప్పులు చేశామని నమ్మబలికారు. కేవలం ఓ కుటుంబం కోసం తెలంగాణను తెచ్చుకున్నట్లు అయ్యింది. పది సంవత్సరాల కేసీఆర్ ప్రభుత్వ పాలన తర్వాత నేడు వెనక్కి చూస్తే ఎంతగా మోసపో యామో తెలుసుకుని ఆశ్చర్యపడాల్సి వస్తోంది. కాళేశ్వరం పేరుతో ఎంత దగా చేశారో కళ్లకు కడుతోంది. ఈ అవినీతిని గత పదేళ్లలో పదేపదే వల్లించిన మోడీ ఏనాడూ కెసిఆర్పై లేశమాత్రం చర్యకు కూడా దిగలేదు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేసి అన్ని వ్యవస్థలను విధ్వంసంచేసి తెలంగాణను తిరోగమనం లోకి తీసుకెళ్ళిందని విమర్శలు చేసిన బిజెపి పెద్దలు తీసుకున్న చర్యలేమిటో చెప్పాలి. ఇవేవీ చేయకుండా ఇప్పుడే అధికారం చేపట్టి, అవినీతి బూజు దులుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బిఆర్ఎస్తో పోల్చడం దిగజారుడు రాజకీయాలకు పరాకాష్టగా చూడాలి. ఉమ్మడి రాష్ట్రంలో మొదలైన పలు సాగునీటి ప్రాజెక్టులు వివిధ దశలలో ఉన్నా...వాటిని పూర్తిచేసే బాధ్యతను పక్కనపెట్టి, రీడిజైనింగ్ పేరుతో నిర్మాణ వ్యయాన్ని పెంచి, కాళేశ్వరం లాంటి తెలల్ల ఏనుగులను సృష్టించిన అపర విశ్వామిత్రుడు మన కెసిఆర్. ప్రాణహిత- చేవెళ్ల ఎత్తిపోతల ప్రాజెక్టును పక్కన పెట్టి కాళేశ్వరంతో దాదాపు లక్ష కోట్లు బూడిదలో పోశారు. అందిన కాడికి దోచుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు కావలసిన అన్ని అనుమతులను కేంద్ర ప్రభుత్వం నుంచి పొంది సుమారు రూ.38 వేల కోట్ల వ్యయంతో పూర్తి చేసేందుకు పూనుకున్నది. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ ప్రాజెక్టు పేరును కాళేశ్వరం ఎత్తిపోతల పథకంగా మార్చి, పూర్తిస్థాయిలో రీడిజైనింగ్ కార్యక్రమం మొదలు పెట్టింది. కేసీఆర్ ప్రభుత్వం తానే నియమించిన నిపుణుల కమిటీ సిఫార్సులను పూర్తిగా నిర్లక్ష్యం చేసి, మేడిగడ్డ ప్రాంతంలో బ్యారేజ్ కట్టాలని నిర్ణయించి ముందుకు వెళ్ళడం, ఇప్పుడది ఏ రూపంలో ఉందో ప్రపంచానికి తెలిసి వచ్చింది. దీనిపై కేంద్రం ఏనాడైనా చర్య తీసుకుందా అంటే లేదు. ఎందుకంటే లోపాయకారి అవగాహన అని చెప్పక తప్పదు. మరి అలాంటి వారు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం ద్వారా ప్రజలకు ఏం సందేశం ఇవ్వబోతున్నారు. బిఆర్ఎస్తో లోపాయకారి ఒప్పందం కారణంగానే లిక్కర్ కేసులో కవితను దాచిపెట్టారని ప్రజలు గుర్తించలేదని అనుకుంటున్నారా..?కాగ్ నివేదిక ప్రకారం కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టును పూర్తి చేయాలంటే మరొక 50,000 కోట్లు అవసరం ఉంటుందని స్పష్టమవుతుంది. అంతేకాకుండా ఇప్పటికే ఖర్చు చేసిన లక్ష కోట్ల పెట్టుబడికి ఎలాంటి ఫలితం రాలేదని అర్థమవుతుంది. వీటితో పాటు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం అశాస్త్రీయమైనదని ఆర్థికంగా లాభసాటి కాదని స్పష్టంగా కాగ్ నివేదికలో పేర్కొనబడింది. కాగ్ నివేదిక అంతా కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోనిదే కదా..దీనిపై ప్రధాని మోడీ ఎందుకు అధ్యయనం చేయలేదో చెప్పాలి. కాళేశ్వరం లాంటి ప్రాజెక్టుల్లో అవినీతి జరిగిందని తెలిసినా మిన్నకున్న కేంద్రం ఇప్పుడు కొత్తగా వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించడం ద్వారా అభాసుపాలయ్యిందే తప్ప మరోటి లేదు. రాజకీయాల్లో హుందాతనం అలవర్చుకుంటే మంచిదని మోడీ లాంటి వారు గుర్తించాలి.

## పర్యావరణ విధ్వంసంతో ఉష్ణోగ్రతల్లో మార్పు

### ఎప్పుడూ లేనంతగా రికార్డుస్థాయి ఎండలు



**న్యూఢిల్లీ:** పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం,ప్యారిస్ ఒప్పందానికి అనుగుణంగా నడచుకోక పోవడం వంటి కారణాలతో దేశంలో ఏటేలా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. హిమానీ నదాలు కరగి పోతున్నాయి. దీంతో ప్రతికూల వాతావరణ పరిస్థితులు సాధారణం అయ్యాయి. దేశంలో గత 122 ఏండ్లలో ఎన్నడూ లేనంతగా మార్చి నెలలో రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని భారత వాతావరణ విభాగం వెల్లడించింది. పశ్చిమ అలజడులు లేకపోవడం వల్ల వర్షపాతంలో లోటు ఏర్పడిందని, అందుకే ఉత్తర, దక్షిణ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నాయని వివరించింది. గతేడాది తక్కువ వర్షపాతం నమోదైందని, అది సాధారణం కన్నా 71 శాతం తక్కువని తెలిపింది. 1901 మార్చి నుంచి ఇంత తక్కువ నమోదు కావడం ఇది మూడోసారని చెప్పింది. రాష్ట్రంలో భానుడు భగ్గు మంటున్నాడు. గరిష్ట ఉష్ణోగ్రతలు 43.2 డిగ్రీలు దాటుతుండటంతో ఇండ్ల నుంచి బయటికొచ్చేందుకు జనం జంకుతున్నారు. వేడిగాలుల తీవ్రత అధికంగా ఉంటోంది. అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 4 గంటల లోపు బయటకు రావొద్దని అధికారులు సూచిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అత్యధికంగా ఆదిలాబాద్ జిల్లాలో గరిష్ట ఉష్ణోగ్రత నమోదైనట్లు వెల్లడించింది. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతున్న నేపథ్యంలో మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 వరకు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని వైద్యారోగ్యశాఖ సూచించింది. ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు మరింత జాగ్రత్తగా ఉండాలని కోరింది. ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ ఆర్వీ కర్ణన్ మంగళవారం సలహాలు, సూచనలు జారీ చేశారు. ఎండలో పనిచేయడం, ఆటలాడటం చెప్పులు లేకుండా బయట తిరగడం వంటివి చేయవద్దని చెప్పారు. పార్క్ చేసిన వాహనాల్లోకి పిల్లలు, పెంపుడు జంతువులు వెళ్లకుండా చూడాలని సూచించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్యలో వంటగదికి దూరంగా ఉండటం మంచిదని సూచించారు. మద్యం, చాయ్, కాఫీ, స్వీట్స్, కూల్డ్రింక్స్కు దూరంగా ఉండాలని చెప్పారు. శరీర ఉష్ణోగ్రతలు 40.5 సెంటిగ్రేడ్ కంటే ఎకువగా నమోదవడం, విపరీతమైన చెమట, దాహం వేయడం, మగత, బలహీనత, తలతిప్పడం, కండరాలు పట్టేయం వంటి లక్షణాలు కనిపిస్తే అప్రమత్తం కావాలని సూచించారు. జంటనగరాల్లోనూ ఎండలు మండుతున్నాయి. గ్రేటర్ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో 41-42 డిగ్రీల పగటి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. సాధారణంగా 2-3 డిగ్రీల ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతుండడంతో వడగాల్పుల ప్రభావం అధికంగా కనిపిస్తోంది. జనసంచారం తగ్గి రోడ్లు నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. అత్యధికంగా మూసాపేట- 41.9, ఖైరతాబాద్, చందానగర్- 41.7 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## తెలంగాణలో బయట పడుతున్న నీటికష్టాలు

**సిద్దిపేట:** వేసవి కాలం మొదలు అయ్యిందో లేదో.. అప్పుడే నీటికటకటలు మొదలయ్యాయి. ఇంతకాలం సమస్యలను బయటకు రాకుండా దాచారు. మిషన్ కాకతీయతో చెరువులు ఉబికి వస్తున్నాయని బుకాయించారు. ఎండాకాలంలోనూ మత్తళ్లు దుముకుతున్నాయని ప్రచారం చేసుకున్నారు. మరి ఈ మూడు నెల్లలోనే పాతాల గంగ అదృశ్యమయ్యిందా అన్న రీతిలో నీటి సమస్యలు తన్నుకు వస్తున్నాయి. ఈ క్రమంలో అన్నదాతలకు అవస్థలు మొదలయ్యాయి. వ్యవసాయానికి అవసరమయ్యే సాగు నీటికి ఇప్పటినుండే ఇబ్బందులకు గురవుతున్నారు. ఏ ప్రభుత్వాలు వచ్చినా తమను మాత్రం గుర్తించడం లేదని తమ సమస్యలను తీర్చడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో పంటలు పంచడించలేమని అన్నదాత ఆందోళన చెందుతున్నరు. ఉమ్మడి మెదక్ జిల్లా అంటేనే వ్యవసాయ అధారిత జిల్లా ఎక్కడ పండించే పంటలు దేశం మొత్తం ఎగుమతి చేస్తారు. దేశానికే ధాన్య బండగరంలా ఉన్న జిల్లా ప్రస్తుతం నీటి వనరులు లేక వ్యవసాయ సాగుకు అంతరాయం ఏర్పడింది. గత ప్రభుత్వం లక్ష ఎకరాలకు నీటిని అందించే ఉద్దేశ్యంతో ప్రాజెక్టు నిర్మించినా అవి చివరి దశకు చేరకపోవడంతో తిరిగి సాగునీటిని ఆటంకం ఏర్పడే పరిస్థితి నెలకొంది. కనీసం ఈ ప్రభుత్వం అయినా ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరుతున్నారు. గగతంలో తాము ఆందోళన చేసినా పట్టించు కోలేదని, సరికాదా అణచివేసారని ఆందోళన చెందుతున్నారు. సిద్దిపేట జిల్లాలో సాగునీటి కోసం రైతన్నలు రోడ్డు ఎక్కారు. దుబ్బాక మండలం మల్లాయి పల్లి రైతులు పొలాల వద్ద రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. మల్లన్నసాగర్ నుండి వచ్చే కెనాల్ 50 మీటర్లు పూర్తి చేసి ఉంటే వందల ఎకరాల వరి పంట సాగు అయ్యేదని పూర్తిగా పంటలు ఎండిపోయాయని నిరసన చేస్తూన్నారు. ప్రభుత్వానికి, అధికారులకు వ్యతిరేకంగా పంట పొలాల వద్ద రైతుల ఆందోళన బాటపట్టారు. సిద్దిపేట నియోజకవర్గం చిన్నకోడూరు మండలం ఎల్లాయిపల్లి రైతులు వ్యవసాయానికి సాగునీరు ఇవ్వాలంటూ ధర్నా చేస్తున్నారు. రాజీవ్ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్లను అసంపూర్తిగా చేపట్టడం, వాటిలో నీటిని నింపకపోవడంతో రైతులకు నష్టం చేకూరుతోంది.

## ఆర్థిక మంద్యానికి అడ్డుకట్ట వేయాలి

### - ధరల పెరుగుదలను అరికట్టాలి

### - ప్రజలకు అందుబాటులోకి రావాలి

**న్యూఢిల్లీ:** ధర పెరిగినంత మాత్రాన పెట్రోలు, డీజెల్, గ్యాస్ వినియోగాన్ని తగ్గించ లేము. కనుక వాటికోసం మనం వెచ్చించే మొత్తం పెరిగింది. ఐతే కార్మికుల, ఉద్యోగుల వేతనాలు మొత్తం మీద పెరగలేదు. దీంతో మనం ఇతర వస్తువుల వినియోగాన్ని తగ్గించివేస్తున్నాం. ఇతర సరుకుల వినియోగం ఎప్పుడైతే తగ్గిందో, ఆ మేరకు ఆయా రంగాలలో మాంద్యం ఏర్పడుతుంది. దీనిని నివారించడానికి ప్రభుత్వం పూనుకోవాలి. కాని అలా జరగడం లేదు.పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగి నప్పుడల్లా వాటిమీద వసూలు చేసే పన్నుల మొత్తం కూడా పెరుగుతోంది. ప్రస్తుత సంక్షోభాన్ని నివారించాలంటే ప్రజల కొనుగోలుశక్తిని పెంచే మార్గాలు అన్వేషించాలి. ఉపాధికల్పన మార్గాలను అన్వేషించాలి. కనీసం పెట్రో ఉత్పత్తుల మీద పన్నులను పెంచడం తగ్గిస్తే ప్రజల కొనుగోలుశక్తి పెరుగుతుంది. అప్పుడే ఆర్థికంగా నిలదొక్కుకోగలం. అంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పెట్రో ధరల పెరుగుదల వలన అదనపు ఆదాయం సమకూరుతోంది. ఆవిధంగా వచ్చిన అదనపు ఆదాయాన్ని ఉపాధి కల్పన వంటి రంగాలకు ఖర్చు చేయడం బదులు, కార్పొరేట్లకు మరిన్ని రాయితీల్విడానికో, వారి బకాయిలను మాఫీ చేయడానికో వినియోగిస్తోంది. వాస్తవానికి మన దేశంలో పెట్రోలు ధరలో 45.5 శాతం, డీజిల్ ధరలో 39.8 శాతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పన్నులకే పోతుంది. పన్ను రూపంలో వసూలు చేసేదానిలో కేంద్రం రాష్ట్రాలతో భాగం పంచుకోవాలి. అందుచేత మోడీ ప్రభుత్వం నేరుగా పన్ను రూపంలో కాకుండా స్పెషల్ డ్యూటీ, రోడ్ సెస్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ సెస్ వంటి పేర్లతో వసూలు చేస్తోంది. తరచూ ఆర్థిక మాంద్యం ఏర్పడడం వల్ల సరుకుల వినిమయం తగ్గిపోతుంది. అదే విధంగా ద్రవ్యోల్బణం పెరుగుతూ వుంటుంది. మన రూపాయి విలువ పడిపోయినా, సరుకుల ధరలు పెరిగినా అది ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది. దేశంలో ప్రస్తుతం నిరుద్యోగం 8 శాతం దాటింది. టోకు ధరల సూచి జనవరి 2021తో పోల్చితే జనవరి 2022 నాటికి 13 శాతాన్ని దాటింది. వీటికి తోడు మన దేశ వార్షిక జిడిపి వృద్ధి రేటు ముందు అంచనా వేసినట్టు 9.2 శాతం కాకుండా 8.9 శాతమే ఉండబోతుందని తాజా అంచనాలు వెల్లడిస్తున్నాయి. ఒమిక్రాన్, ఉక్రెయిన్ యుద్ధం ఆర్థిక వ్యవస్థమీద ప్రభావం చూపనున్నాయని అంటున్నారు. వృద్ధిరేటు తక్కువగా ఉండడం, ద్రవ్యోల్బణం అధికంగా ఉండడం, నిరుద్యోగం తీవ్రంగా ఉండడం నేటి ఆర్థి దుస్థితికి తాజా ఉదాహరణాలు. ద్రవ్యోల్బణం కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు బాగా పెరిగాయి. ఐతే మార్కెట్లమీద గుత్తాధిపత్యం కలిగివున్న బడా కార్పొరేట్లు ఆ పెరిగిన ధరలను వినియోగదారులమీదకు నెట్టివేస్తున్నారు. ఇకపోతే పెట్రో ఉత్పత్తుల ధరలు పెరగడం వలన దాని ప్రభావం రవాణా రంగం మీద పడుతుంది. దాని కారణంగా ఇతర సరుకుల ధరలు కూడా పెరుగుతాయి. ఇవన్నీ కలిసి ద్రవ్యోల్బణం పెరుగుతుంది. దీని పర్యవసానంగా శ్రామిక ప్రజల కొనుగోలుశక్తి తగ్గిపోతుంది. దానివలన సరుకుల వినియోగం తగ్గిపోతుంది. మార్కెట్ లోని సరుకులు చెల్లుబాటు కావు. అందువలన ఆర్థిక మాంద్యం ఏర్పడుతుంది.



## పెళ్లి కాకుంటే ఆ హీరోతో డేటింగ్..

అందాల ముద్దుగుమ్మ అనసూయ న్యూస్ రీడర్‌గా కెరియర్ మొదలు పెట్టి, ఆ తర్వాత యాంకర్ గా మారింది. జబర్దస్త్‌తో ఫుల్ క్రేజ్ తెచ్చుకున్న తర్వాత సినిమాలలోకి అడుగుపెట్టింది. 2013లో మొదటి సారి తెరపై కనిపించిన అనసూయ దాదాపు 13 సంవత్సరాల తర్వాత 'సోగ్గాడే చిన్ని నాయనా' చిత్రంలో నాగార్జునతో కలిసి నటించి తెలుగు ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. అందులో అనసూయ నటనకి మంచి మార్కులే పడ్డాయి. ఇక అదే సంవత్సరం అనసూయ చేసిన 'క్షణం' చిత్రం కూడా మంచి ఆదరణ పొందింది. ఇక నటిగా అనసూయ స్థాయిని పెంచిన చిత్రం రంగస్థలం కాగా, ఇందులో రంగమ్మత్త పాత్ర ఆమె కెరీర్‌లో మైల్ స్టోన్‌గా నిలిచింది. ప్రస్తుతం టీవీ షోలతోపాటు కొన్ని సినిమాల్లో కీలక పాత్రల్లో నటిస్తున్నారు అనసూయ భరద్వాజ్.అయితే అనసూయ తాజాగా ఓ బుల్లితెర కార్యక్రమంలో తన కెరీర్ గురించి మాట్లాడుతూ టాలీవుడ్ హీరోలపై సరదాగా కామెంట్స్ చేసింది. యాంకర్ రవి, శ్రీముఖి హోస్ట్ చేసిన టీవీ షోలో టాస్క్ ప్రకారం అడిగిన ప్రశ్నలన్నింటికి నిజాయితీగా సమాధానం చెప్పాలి. లేదంటే పచ్చి మిరపకాయ తినాల్సి వస్తుంది అని యాంకర్ రవి, శ్రీముఖి తెలిపారు. దీంతో అనసూయ ఛాలెంజ్ ని యాక్సెప్ట్ చేసింది. ఇక రవి ప్రశ్నిస్తూ మీకు ఒకవేళ పెళ్లి కాకుంటే టాలీవుడ్‌లో ఏ హీరోతో డేటింగ్ చేసేవారు అని అడగ్గా, దానికి ఏ మాత్రం ఆలోచించకుండా రామ్ చరణ్ అని సమాధానం చెప్పింది. అలానే అడవి శేష్ గురించి కూడా కామెంట్స్ చేస్తూ.. శేష్ షూటింగ్ లొకేషన్ లో మిలిటరీ ఆఫీసర్ లాగా స్ట్రిక్ట్ గా ఉంటారు. అడవి శేషు అలా ఉండడం వల్లే క్షణం కానీ, అతని ఇతర చిత్రాలు కానీ విజయం సాధిస్తున్నాయంటూ ప్రశంసలు కురిపించింది. ఇక ఇదే షోలో తన భర్త శశాంక్ భరద్వాజ్ గురించి మాట్లాడుతూ.. ఆయనలో ఉన్న ఒకే ఒక్క నెగిటివ్ క్వాలిటీ షార్ట్ టెంపర్ అని పేర్కొంది. మిగిలిన అన్ని విషయాల్లో తన భర్త మిస్టర్ పర్ఫెక్ట్ అంటూ ప్రశంసలు కురిపించింది. తన పేరు గురించి కూడా ప్రస్తావిస్తూ.. మొదట తన తల్లి తనకి పవిత్ర అనే పేరు పెట్టాలనుకుంది. అందుకే పవిత్ర అనే పేరు కూడా తనకిష్టమని అనసూయ తెలిపింది.

## ఊహించలేని కొత్త పాయింట్‌తో..



అశ్విన్‌బాబు హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'వచ్చినవాడు గౌతమ్'. మామిడాల ఎం.ఆర్.కృష్ణ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని టి.గణపతి రెడ్డి నిర్మిస్తున్నారు. మెడికో థ్రిల్లర్ కథాంశమిది. గురువారం ఈ సినిమా టీజర్‌ను మ్యూజిక్ డైరెక్టర్ తమన్, దర్శకుడు శైలేష్ కొలను విడుదల చేశారు. 'ధర్మం దారి తప్పినప్పుడు, ఏ అవతారం రానప్పుడు, వచ్చినవాడు గౌతమ్..' అంటూ హీరో మనోజ్ మంచు వాయిస్ ఓవర్‌తో మొదలైన టీజర్ ఆసక్తికరంగా సాగింది. హీరో అశ్విన్‌బాబు పవర్‌ఫుల్ రోల్‌లో కనిపించారు. ఈ సందర్భంగా అశ్విన్‌బాబు మాట్లాడుతూ.. ఎవరూ ఊహించలేని కొత్త పాయింట్‌తో ఈ చిత్రాన్ని తీశామని, ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేసే అంశాలుంటాయని అన్నారు. రొటీన్ యాక్షన్ ఎంటర్‌టైనర్స్‌కు భిన్నంగా ఉండే చిత్రమిదని దర్శకుడు పేర్కొన్నారు. ఈ సినిమాకు మంచి టీమ్ కుదిరిందని, సాంకేతికంగా ఉన్నతంగా ఉంటుందని నిర్మాత తెలిపారు. రియా సుమన్, అయేషాఖాన్, మురళీశర్మ, సచిన్‌ఖేడేకర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: ఎం.ఎన్.బాల్‌రెడ్డి, సంగీతం: గౌర హరి, నిర్మాణ సంస్థ: అరుణశ్రీ ఎంటర్‌టైన్‌మెంట్స్, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: మామిడాల ఎం.ఆర్.కృష్ణ.



## మనసు చెప్పిందే వింటాను : దీపికా పదుకొణె

అగ్ర కథానాయిక దీపికా పదుకొణె దర్శకుడు సందీప్ రెడ్డి వంగా మధ్య కోల్డ్‌వార్ జరుగుతున్న విషయం తెలిసిందే. ప్రభాస్‌తో సందీప్‌రెడ్డి వంగా తీయబోతున్న 'స్పిరిట్' చిత్రంలో కథానాయిగా దీపికను ముందుగా అనుకున్నారు. అయితే, అనూహ్యంగా ఆమెను తొలగించారు. ఆ తర్వాత తన సినిమాను లీక్ చేసే ప్రయత్నం చేస్తున్నారంటూ సందీప్ రెడ్డి వంగా పెట్టిన ఓ పోస్ట్ చర్చకు దారి తీస్తోంది. ఈ పోస్ట్ దీపికను ఉద్దేశించే అంటూ నెటిజన్లు మాట్లాడుకుంటున్నారు. ఈ వివాదం వేళ దీపికా పదుకొణె తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఓ ఫ్యాషన్ షోలో పాల్గొన్న దీపిక.. జీవితంలో ఎదురయ్యే కష్టాలను అధిగమిస్తూ తన నిర్ణయాలకు కట్టుబడి ఉండటం, దృఢంగా ముందుకు సాగడం గురించి మాట్లాడారు. 'జీవితంలో బ్యాలెన్స్‌డ్‌గా ఉండాలంటే నిజాయితీ ముఖ్యం అని భావిస్తా. నేను దానికే ప్రాధాన్యం ఇస్తాను. కష్టమైన పరిస్థితులు ఎదురైనప్పుడు నా మనసు చెప్పిందే వింటాను. తర్వాతే నిర్ణయాలు తీసుకుంటాను. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొంటాను' అని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం దీపిక కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. 'స్పిరిట్'లో తొలుత దీపికా పదుకొణెను కథానాయికగా అనుకున్నారు. దర్శకుడు సందీప్‌రెడ్డి ఆమెకు సినిమా కథ మొత్తం చెప్పారట.

## అంతా విచిత్రంగా చూస్తే, ఆమె మాత్రం..

సినిమారంగంలో రాణించాలనే కోరిక బలంగా ఉన్నా.. ఆ విషయంలో తల్లిదండ్రులు ప్రోత్సహం మాత్రం తెలుగమ్మాయిలకు అరుదే. కాస్టింగ్ కౌచ్ అనేది అన్ని రంగాల్లోనూ ఉంది. అయితే సినిమా రంగం అనేసరికి భూతద్దంలో చూడటం సమాజానికి పరిపాటైపోయింది. యాక్ట్రస్‌గా రాణించే విషయంలో తెలుగమ్మాయిలకు తల్లిదండ్రుల ప్రోత్సాహం కరువవ్వడానికి అదికూడా ఓ కారణం. ఈ విషయంలో తనది మాత్రం భిన్నమైన అనుభవమని అంటున్నది అచ్చతెలుగు అందం రీతూవర్మ. 'మా ఇంట్లో అందరూ ఇంజనీర్లూ, డాక్టర్లే. మా అమ్మ అయితే.. సొంతంగా స్కూల్ రన్ చేస్తున్నారు. నాకేమో చిన్నప్పట్నుంచీ యాక్టింగ్ అంటే ఇంట్రస్ట్. ఈ విషయం ఇంట్లో చెప్పినప్పుడు అంతా నన్ను విచిత్రంగా చూశారు. కానీ అమ్మ మాత్రం 'వెళ్లు.. ఓ ప్రయత్నం చేయ్' అంటూ ప్రోత్సహించారు. అమ్మకు నాపై ఉన్న నమ్మకం అలాంటిది. కెరీర్ తొలినాళ్లలో చిన్నచిన్న పాత్రలు చేస్తున్నప్పుడు కూడా అమ్మ నన్ను తప్పు పట్టలేదు. నిజంగా ఆమె సహకారం వల్లే ఈ రోజు హీరోయిన్ స్థాయికి చేరుకోగలిగా. అమ్మ నాపై పెట్టుకున్న నమ్మకాన్ని కాపాడుకుంటూ వస్తున్నా. ఇండస్ట్రీలో జరిగే ప్రతి విషయాన్నీ అమ్మతో పంచుకుంటా. సమస్యలెదురైతే వాటిని కూడా అమ్మతోనే షేర్ చేసుకుంటా. వాటికి వెంటనే అమ్మ పరిష్కారం చెప్పేస్తుంది. అమ్మ వృత్తి రీత్యా ఎంత బిజీగా ఉన్నా.. నాకు మాత్రం ఏ లోటూ రానివ్వదు.' అని చెప్పుకొచ్చింది అందాలభామ రీతూవర్మ.

